మధుశాల

ఉమర్ ఖయ్యాం

Edward FitzGerald



RUBÁIYÁT OF
OMAR KHAYYÁM
OF NAISHAPUR

ఇంగ్లీషు → తెలుగు
రుబాయత్

దువ్వూరి రామిరెడ్డి



పానశాల

తెలుగు → ఇంగ్లీషు
THE TAVERN

హరివంశ రాయ బచ్చన



मधुशाला

హిందీ → తెలుగు
మధుశాల



స్వేచ్ఛానువాదం

డాక్టర్ లంకా శివరామప్రసాద్

ప్రపంచ సాహిత్యం - 30

మధుశాల

ఉమర్ ఖయ్యాం

Edward FitzGerald



RUBÁIYÁT OF
OMAR KHAYYÁM
OF NAISHAPUR

ఇంగ్లీషు → తెలుగు
రుబాయత్

దువ్వూరి రామిరెడ్డి



పానశాల

తెలుగు → ఇంగ్లీషు
THE TAVERN

हरिवंश राय बच्चन

मधुशाला

హిందీ → తెలుగు
'మధుశాల'

స్వేచ్ఛానువాదం

డాక్టర్ లంకా శివరామప్రసాద్

మధుశాల

(ఉమర్ ఖయ్యాం రుబాయిలు)

Translated by

Dr. Lanka Siva Rama Prasad

June 2016

All rights reserved

Artist : **Satya Sufi, Dr. Jayadev.**

Copyright @ 2016
by **Dr. Lanka Siva Rama Prasad**
Head of the Department
Cardiothoracic & Vascular Surgery
Prathima Institute of Medical Sciences
Nagunur Road, Karimnagar - 505 417, Telangana.

Published by:

Dr. Lanka Siva Rama Prasad
Srijana Lokam / Writer's Corner
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com
www.anuvaadham.com

Distributed by-
All leading book centers
Visalandhra Publishing House
Navodaya Publishing House

E-book: www.kinige.com

Price : ₹ **200** **$ 4**

Cover Design & Post Script : **Prakash Pula**

Printed at :

Vasavi Printers
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

This book is presented to...

ఈ రచనకు ముఖ్య ఆధార గ్రంథాలు

'Rubaiyat of Omar Khayyam of Naishapur'
- Edward FitzGerald
'పానశాల' – దువ్వూరి రామిరెడ్డి
'మధుశాల' – హరివంశరాయ్ బచ్చన్

ప్రస్తావన

వేయికి పైగా (1200-2000) రుబాయీలు రచించినాడు ఉమర్ ఖయ్యాం (1048-1131). రుబాయీలు (Quartains) నాలుగు పంక్తులున్న కవితలు. వివిధ సందర్భాల్లో చెప్పినవి. రుబాయీ అంటే రెండు పంక్తుల పద్యం నాలుగు ముక్కలుగా చేయబడినదని అర్థం.

ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్ (1809-1883) అనువాదం fatalistic ధోరణిలో సాగుతుంది. తన జీవిత కాలంలో నాలుగు ఎడిషన్లు తెచ్చినాడతడు. మొదటి ఎడిషన్ (1859)లో 75 రుబాయిలు; రెండవ ఎడిషన్ (1868)లో 110; మూడవ ఎడిషన్ (1872)లో 101; నాల్గవ (1879), అయిదవ (1889) ఎడిషన్లలోనూ 101 రుబాయిలున్నాయి. Rhyme AABA వాడినా, మూలానికి కాస్త దూరంగా పోవడంతో విమర్శకులు ఫిట్జ్‌గెరాల్డ్ అనువాదాన్ని 'The Rubaiyat of Fitzomar గా వ్యాఖ్యానించినారు. నా తెలుగు అనువాదం కూడా స్వేచ్ఛానువాదమే. యతిప్రాసారహితమైనది.

కవికోకిల దువ్వూరి రామిరెడ్డి గారు (1895-1947) హేతువాద దృష్టిలో 'పానశాల' రచించి ధన్యులైనారు. వారి కావ్యంలో 125 పద్యాలున్నాయి. ఎంతో మధురంగా ఉండే ఆ పద్యాలను నేను ఇంగ్లీషులోకి అనువాదం చేసాను.

పద్మభూషణ్ హరివంశరాయ్ బచ్చన్ (1907-2003) తనదైన శైలిలో "మధుశాల" 135 పద్యాలతో మధుపాయి దృక్కోణంలో- హిందీలో రచించి ప్రసిద్ధికెక్కినారు. ఆ వినూత్న కావ్యాన్ని నేను తెలుగులోకి అనువదించాను.

ఈ మూడు మూలకావ్యాల్ని నా అనువాదాల్ని కలిపి ఒకే పుస్తకంగా తీసుకువస్తున్నాను. నా ఇతర రచనల్ని విశేషంగా ఆదరిస్తున్న తెలుగు సాహిత్యలోకం ఈ ప్రయత్నాన్ని సమాదరించి అక్కున చేర్చుకుంటుందని సృజనలోకం మనసారా ఆశిస్తున్నది.

- డాక్టర్ లంకా శివరామప్రసాద్

Prologue

- Dr. G.R. Krishna

'Madhusala' is the translation of three classics of Omar Khayyam's original Rubaiyat by Dr. Siva Rama Prasad Lanka.

Dr. Siva Rama Prasad is a well established writer in Telugu and English. Being a poet and novelist by himself, both in Telugu & English, he has translated scores of universal classics into both languages of Telugu & English.

Keeping apart his original poetry- Volumes and Novels, he translated quite a many outstanding classics in European literature to Telugu: from Greek Three Tragedies to Milton to contemporary English poetry in to Telugu.

Same way he has done marvelous translation of Goethe's 'Faust' and 'Divine Comedy' of Dante. In addition to European literature, he has translated Tamil Classics like 'Silappadikaram' and ' Manimekhala' into Telugu.

Keeping these apart, he has done a marvelous translation of Jalaluddin Rummy's 'Masnavi' and Fariduddin's 'Conference of Birds' leading sufi poets along with Omar Khayyam.

Now, the poet Prasad treads in the literary land, where no devil can dare! Dr. Prasad has attempted for the first time in Telugu literature may in the whole world literature, to translate the one classic of Omar Khayyam's Rubaiyat from three different languages – translations into Telugu and English.

1st Book is Edward FitzGerald's English translation of Rubayiat into Telugu language. Some of the poems in this Telugu translation are as sweet and as marvelous as that of Duvvuri's Telugu 'Panasala' which is a lasting literary classic.

On the other, strangely, daringly and bewilderingly poet Prasad has translated the 'Panasala' an all time Telugu classic by Duvvuri Rami Reddy into English, under the title 'The Tavern'. So gifted the poet Prasad is that some of his English renderings of 'The Panasala" are as great and sweet as that of FitzGerald English translation of the Rubaiyat.

Oddly if not unbelievably, Dr. Prasad selected Harivamsh Roy Bacchan's 'Madhushala' in Hindi (again Omar Khayyam's Rubaiyat) into Telugu, it is needless to say prasad's inimitably gift and effort in translation has resulted in creating some of the outstanding poems in Telugu literature from Madhushala.

Dr. Siva Rama Prasad is gifted in many things with multi faculties and varied interest. Some times his span of interests is so vast that it is bewildering and un-believable. Could one believe that same poet Prasad had Transcreated 'Soundarya Lahari' (Shankara), Bhagavatham (Pothana) and Bhagavad Geetha (Vyasa) all classics into lasting English renderings!

This is poet Prasad and his work! By this time, his writings number more than 80 literary works. The present book 'Madhushala' consisting (1) FitzGeralds 'Rubaiyat', 2) Duvvuri's 'Panasala' (Telugu) and 3) Bacchan's 'Madhushala' (Hindi) in one volume is another literary feet and adventure of variety.

This book is something precious and sacred effort. Is he, the poet Prasad, not an enigma? Yes he is! I commend this feast of poetry for all readers who have not last love for the life creation, wine, women, music and fine literature.

Inspiring Shravan
3rd August 2016

- Dr. G.R. Krishna
Shanthi Siddartha
Mangalore – 575 006
Email: directoradvinst-mgt@gmail.com



ఉమర్ ఖయ్యాం
(Omar Khayyam)

ఉమర్ ఖయ్యాం (ఒమర్ ఖయ్యాం–Omar Khayyam - Ghiyath ad din Abdul Fat, Umar ibn Ibrahim al Khayyam Nishapuri) (18-5-1048 to 4-12-1131) పర్షియన్ గణిత శాస్త్రవేత్త, ఖగోళ శాస్త్రజ్ఞుడు, వేదాంతి, కవి.

మధ్యయుగంలో (5th to 15th Century) [రోమన్ సామ్రాజ్య పతనానంతరం (Antiquity, Medieval, Modern) నుంచి పునరుజ్జీవన (Renaissance) యుగం, Age of Discovery వరకు అయిదు, పదిహేను శతాబ్దాల మధ్య కాలం] శాస్త్ర వికాసానికి పాటుపడిన వారిలో ముఖ్యుడిగా, ఇస్లామిక్ స్వర్ణయుగంలో ముఖ్యుడిగా పరిగణించబడినాడు. Mechanics, Geography, Mineralogy, Astronomy లలో అనేక సిద్ధాంత గ్రంథాలు వ్రాసి ప్రసిద్ధికెక్కినాడు.

ఒకప్పటి పర్షియా, నేటి ఈశాన్య ఇరాన్‌లోని నిషాపూర్‌లో జన్మించినాడు. సమర్‌ఖండ్‌లో (బాల్క్–ఆఫ్ఘనిస్తాన్) విద్యాభ్యాసానంతరం, 'బుఖారా'లో స్థిరపడినాడు.

ఆల్జీబ్రాలో, ఇరానియన్ వాస్తుశాస్త్రంలో, ఇరాన్ క్యాలెండర్ మార్పులను స్థిరీకరించడంలో, ఖగోళశాస్త్రంలో అతడు ప్రతిపాదనలు ఇప్పటికీ అంగీకరించ బడినాయి. పేరు– ఘియాత్ అద్‌దిన్–విశ్వాసపు భుజం–ఖురాన్ జ్ఞానాన్ని కలిగినవాడు, అబు=తండ్రి; ఫత్–విజేత (Conqueror), ఉమర్=జీవితం (Life); ఇబ్రహీం–తండ్రి పేరు; ఖయ్యామ్=Tent Maker. గుడారాలు తయారు చేసేవాడు – ఇంటి పేరు.

మొదటి మాలిక్‌షా ప్రభువు ఆస్థానంలో పనిచేస్తూ జలాలి (Jalali Calender)లో మార్పులు తెచ్చినాడు. సుల్తాన్ మరణానంతరం, రాణి వ్యతిరేకించడం వలన ఇస్ఫహాన్ (Isfahan) వదిలి ప్రవాసంలో మక్కా, మదీనాలకు హజ్ యాత్ర చేసినాడు.

2820 సూర్య సంవత్సరాలలో 1029983 రోజులు 683 లీపు సంవత్సరాలు వస్తాయని, సంవత్సరాన్ని 365.24219858156 రోజులుగా లెక్కకట్టినాడు. అంతేకాక 33 ఏళ్లకు 8 లీపు సంవత్సరాలు వస్తాయని ఆ రకంగా సంవత్సరంలో 365.2424 రోజులుంటాయని గణించినాడు. ఈ లెక్క అయిదు వందల సంవత్సరాల తరువాత ప్రాచుర్యంలోకి వచ్చిన Gregorian Calender కన్నా ఖచ్చితమైనది.

ఆ విధంగా జలాలి కాలెండర్ (Jalali Calender) 1079 నుంచి 20వ శతాబ్దం వరకు గుణించబడేది. ఇరానియన్ క్యాలెండర్‌కు ఆధారమైనది.

రుబాయత్– (రుబాయె–దో బాతె, రెండు మాటలు, నాలుగు ముక్కలు). దాదాపు వేయి రుబాయతులను ఉమర్ ఖయ్యాం వ్రాసాడంటారు. రుబా అంటే నాల్గవవంతు. రుబాయత్– నాలుగు ముక్కలు. Four Lines (Quartains).

Thomas Hyde తొలుదొల్త వెలుగులోకి తెచ్చినా, Edward FitzGerald (1809–1883) అనువాదం ప్రపంచ ప్రసిద్ధికెక్కింది.

వివాదాలు: ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్ అనువాదం గొప్పగా ఉన్నప్పటికీ, అనువాదకుడు మితిమీరిన స్వేచ్ఛ తీసుకున్నాడని విమర్శకులు అభిప్రాయపడినారు.

ఉమర్ ఖయ్యాంను కొందరు సూఫీ వేదాంతిగా, మహమ్మదు ప్రవక్త అనుయాయుడిగా భావిస్తే మరికొందరు అతడిని హేతువాదిగా తలపోసినారు. సూఫీ సంప్రదాయాన్ని అనుసరించి కవిత్వాన్ని వ్రాసిన వారిలో ఉమర్ ఖయ్యాం (1048–1131); ఫరీదుద్దీన్ అత్తర్ (1110–1221) (పక్షులసభ); జలాలుద్దీన్ రూమి (1207–1273) (మస్నవి) ముఖ్యులు.



ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్

విరచిత

రుబాయత్ ఆఫ్
ఉమర్ ఖయ్యాం ఆఫ్ నైషాపూర్



స్వేచ్ఛానువాదం

డాక్టర్ లంకా శివరామప్రసాద్



ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్
(Edward FitzGerald)

ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్ (31-3-1809 - 14-6-1883) ఆంగ్ల కవి, రచయిత. The Rubaiyat of Omar Khayyam అనువాదకుడిగా అత్యంత ప్రసిద్ధికెక్కినవాడు.

1809లో జన్మించిన ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్ తల్లి వేపు నుంచి, ఇంగ్లండ్‌లో అత్యంత భాగ్యవంతుల కుటుంబంలో జన్మించినాడు.

గ్రీకు, స్పానిష్, పర్షియన్ భాషలతో పరిచయం, స్నేహితుడైన Edward Byles Cowell సాన్నిహిత్యం, తాను గొప్ప కవిని కాలేనన్న వాస్తవం ఇవన్నీ అతడిని అనువాద రచనలవేపు నడిపించాయి.

1857లో Cowell కలకత్తాలోని Asiatic Society Library లో ఉమర్ ఖయ్యామ్ వ్రాసిన Persian Quatrains ప్రతులను చూసి వాటిని కాపీ చేసి ఫిట్జ్‌గెరాల్డ్‌కు పంపినాడు. 15 జనవరి 1859 నాడు The Rubaiyat of Omar Khayyam (250 ప్రతులు) ప్రచురింపబడింది. ఎవరూ పట్టించుకోక పోవడంతో రెండేళ్ళు దుమ్ముకొట్టుకుని 'పెన్నీ' ఖరీదుకు దిగజారింది.

1861లో Rosetti వాటిని చదివాడు 'పెన్నీ'కి కొని; ఆ తరువాత Swineburne, Lord Houghton, Morris, Jones, Ruskin ఇలా ఈనోటా, ఆనోటా పడి పుస్తకం గిరాకీ పెరిగి వెల 3 షిల్లింగులు దాటి అరుదైన పుస్తకమైనది. 1868, 1872, 1879లో Revised Editions ప్రచురించాడు ఫిట్జ్‌గెరాల్డ్.

నెమ్మదిగా ఆ పుస్తకం ఖ్యాతి అమెరికాకు చేరింది. ఆ పుస్తకం చదవడమే Fashion కాగా వందలాది Parodies వెలువడినాయి.

రుబాయత్ (Rubaiyat) ద్విపదలాంటిది. రెండు పంక్తులు, ఒక్కో పంక్తిలో రెండు భాగాలు, మొత్తం నాలుగు (Quatrains) (Rubaiyat=four) (Rhyme AABA) మొదటి రెండు పంక్తులను సెహర్ Sehr-Stanza అంటారు. మూడవ పంక్తికి ప్రాసలేదు. నాల్గవ పంక్తి (మిస్రా–Misra) నిగూఢార్థాన్ని కలిగి ఉంటుంది.

Omar Khayyam – ఉమర్ ఖయ్యాం (1048–1131) పర్షియన్ కవి, గణిత శాస్త్రవేత్త, ఖగోళ శాస్త్రజ్ఞుడు, సూఫీ వేదాంతి. ఉమర్ ఖయ్యాం వ్రాసిన రుబాయీలు ప్రపంచంలోని అనేక భాషలలోకి అనువాదమైనాయి.

సంస్కృతం, తెలుగు భాషలలోకి ఆదిభట్ల నారాయణదాసు (1932) అనువదించగా దువ్వూరి రామిరెడ్డి (తెలుగు) 1935, మైథిలిశరణ్ గుప్తా హరివంశరాయ్ బచ్చన్ (హిందీ) 1959, శంకర కురుప్, కరుణాకరన్ (మళయాళం), గుండప్ప (కన్నడం) ఇలా అనేక భారతీయ భాషల్లోకి అనువాదమైనవీ రుబాయీలు.

పరమహంస యోగానంద - Wine of the mystic; (1995 Benzamin Franklin Award); Who is the Potter - అబ్దుల్లా డౌగాన్ సూఫీలు రుబాయత్‌లపై వ్యాఖ్యానాలు వ్రాసినారు.

అనేక కథలకు, నవలలకు, చిత్రాలకు, నాటకాలకు ప్రేరణగా నిల్చిన The Rubaiyat of Omar Khayyam లోని కొన్ని పద్యాలు సినిమాలలో, సంగీత రూపకాలలో చోటు చేసుకున్నాయి.

ఎడ్వర్డ్ ఫిట్జ్‌గెరాల్డ్ అనువాదం చేసిన 101 పద్యాలలో 49 శుద్ధమైనవి. 44 – రెండు లేదా ఎక్కువ 'రుబాయీ'లను కలిపి అనువదించినవి. రెండు ఫ్రెంచి వెర్షన్ లోనివి. రెండు స్వంతం, నాలుగు అత్తర్ హఫీజ్ కవితల నుంచి తీసుకున్నవని విమర్శకుల అభిప్రాయం. ఏది ఏమైనా ఫిట్జ్‌గెరాల్డ్ అనువాదం ప్రపంచ ప్రసిద్ధమై, ఉమర్‌ఖయ్యాం రుబాయత్‌కు మరల ప్రాణం పోసి వెలుగులోకి తెచ్చింది.

Edward FitzGerald
RUBAIYAT

1

WAKE! For the Sun, who scatter'd into flight
The Stars before him from the Field of Night,
Drives Night along with them from Heav'n, and strikes
The Sultan's Turret with a Shaft of Light.

2

Before the phantom of False morning died,
Methought a Voice within the Tavern cried,
"When all the Temple is prepared within,
"Why nods the drowsy Worshiper outside?"

3

And, as the Cock crew, those who stood before
The Tavern shouted—"Open then the Door!
"You know how little while we have to stay,
And, once departed, may return no more."

4

Now the New Year reviving old Desires,
The thoughtful Soul to Solitude retires,
Where the WHITE HAND OF MOSES on the Bough
Puts out, and Jesus from the Ground suspires.

5

Iram indeed is gone with all his Rose,
And Jamshyd's Sev'n-ring'd Cup where no one knows;
But still a Ruby kindles in the Vine,
And many a Garden by the Water blows.

డాక్టర్ లంకా శివరామప్రసాద్
'రుబాయిత్'

1

మేలుకో! రాత్రి పొలంలో తనకన్నా ముందు వచ్చిన
తారల్ని చెదరగొడ్తూ సూర్యుడడుగో, తరుముతున్నాడు
రాత్రిని ఆకాశం నుండి నక్షత్ర సహితంగా, ఇప్పుడు
సుల్తాన్ బురుజుపై దాడి చేస్తున్నాడు కాంతి కిరణాలతో.

2

వేకువజాము భ్రాంతిరూపం అదృశ్యం కాగానే
నేననుకున్నాను మధుశాలలో ఏదో స్వరం అరచిందని–
'అన్ని దేవాలయాలు సిద్ధమవుతాయి లోలోన
ఎందుకు భక్తుడు మగతగా తలాడిస్తాడు బయటన?'

3

కోడి కూసింది, మధుశాల బయట నిలబడ్డవాళ్లు
అరిచారు బిగ్గరగా– 'తలుపు తెరువు.
నీకు తెలుసా మేముండేదే కొద్ది సమయం.
ఒకసారి వెళ్లిపోయామా, మరల తిరిగి రాము!'

4

ఇప్పుడు కొత్త సంవత్సరం రేకెత్తిస్తోంది పాత కోరికలను
ఆలోచనలో పడిన ఆత్మ నిష్క్రమించింది ఒంటరితనంలోకి
'మోసెస్' శ్వేత హస్తం ఎక్కడైతే మంటలనార్పివేసిందో
ఆ పొదల దగ్గర నేలలోనే 'జీసస్' నిట్టూర్పు విడిచాడు.

5

ఇరామ్ నిష్క్రమించాడు వాస్తవంగా తన గులాబీలతో
జంషెడ్ సప్తవలయ కలశం ఎవరికీ తెలీదు ఎక్కడున్నదో
కాని, కెంపు జ్వలిస్తున్నదీ మధుర ద్రాక్షాసవంలో
ఈ నీరు పొంగే చోటులలో వెలసినాయి వనాలెన్నో!

6

And David's lips are lockt; but in divine
High-piping Pehlevi, with "Wine! Wine! Wine!
"Red Wine!"—the Nightingale cries to the Rose
That sallow cheek of hers to' incarnadine.

7

Come, fill the Cup, and in the fire of Spring
Your Winter garment of Repentance fling:
The Bird of Time has but a little way To
flutter—and the Bird is on the Wing.

8

Whether at Naishapur or Babylon,
Whether the Cup with sweet or bitter run,
The Wine of Life keeps oozing drop by drop,
The Leaves of Life keep falling one by one.

9

Each Morn a thousand Roses brings, you say:
Yes, but where leaves the Rose of Yesterday?
And this first Summer month that brings the Rose
Shall take Jamshyd and Kaikobad away.

10

Well, let it take them! What have we to do
With Kaikobad the Great, or Kaikhosru?
Let Zal and Rustum bluster as they will,
Or Hatim call to Supper—heed not you.

6

డేవిడ్ పెదాలు మూసివేయబడినాయి, 'పెహ్లవి'
దివ్య వేణుస్వరాన – మధువు! మధువు! మధువు!
ఎర్రని తియ్యని మధువు! నైటింగేల్ అడుగుతోంది గులాబీని
ఆమె పాలిపోయిన బుగ్గలు మెరిసినాయి ఎర్రబడి.

7

రా, నింపు మధుపాత్రను, వసంతపు అగ్నిలో
నీ శీతల వస్త్రమనే పశ్చాత్తాపం కాలిపోనీ
కాలపు పక్షికి రెక్కలు రెపరెపలాడించే దారేది,
ఆ పక్షి వేగంగా ఎగుర్తూ పోతున్న వేళలో!

8

అది నైషాపూరైనా, బాబిలోనైనా
మధుపాత్ర తియ్యగా ఉన్నా, చేదుగా ఉన్నా
జీవిత మధువు ఒక్కొక్క చుక్కే స్రవిస్తుంది
జీవితపు ఆకులు ఒక్కొక్కటే రాలిపోతాయి.

9

నీవంటావు, ప్రతి ఉదయం వేయి గులాబీలు వికసిస్తాయని.
అవును, నిన్నటి గులాబీలేమైనాయి?
గులాబీలను ఆహ్వానించే తొలి వేసవి మాసం
జంషెడ్‌ను, కైకొబాద్‌లను తీసుకుపోతున్నదే!

10

సరే, వాటిని తీసుకుపోనీ! మనకేం పని,
ఆ మహా గొప్ప కైకోబాద్‌తో కానీ, కైఖుస్రూతో గాని?
జూల్, రుస్తుమ్‌లు వాళ్లిష్టం వచ్చినట్లు చెలరేగనీ,
నిన్ను లెక్క చేయకుండా, హతీమ్ సాయంకాలపు విందుకు పిలవనీ?

11

With me along the strip of Herbage strown
That just divides the desert from the sown,
Where name of Slave and Sultan is forgot—
And Peace to Mahmud on his golden Throne!

12

A Book of Verses underneath the Bough,
A Jug of Wine, a Loaf of Bread—and Thou
Beside me singing in the Wilderness—
Oh, Wilderness were Paradise enow!

13

Some for the Glories of This World; and some
Sigh for the Prophet's Paradise to come;
Ah, take the Cash, and let the Credit go,
Nor heed the rumble of a distant Drum!

14

Look to the blowing Rose about us—"Lo,
Laughing," she says, "into the world I blow,
At once the silken tassel of my Purse
Tear, and its Treasure on the Garden throw."

15

And those who husbanded the Golden grain,
And those who flung it to the winds like Rain,
Alike to no such aureate Earth are turn'd
As, buried once, Men want dug up again.

11

చక్కని మొక్కలు పాతి ఉన్న అంచు దగ్గర,
ఎడారి, పచ్చిక మైదానం వేరు చేయబడే చోటున,
ఎక్కడైతే బానిసకు, సుల్తానుకు తేడా మరచిపోబడ్తుందో,
అక్కడ స్వర్ణ సింహాసనాన ఉన్న మహమ్మదుకు కలగనీ శాంతి.

12

చల్లని చెట్టు నీడన చక్కని గీతాల పుస్తకం,
ఇంత రొట్టె, మధుపాత్ర నిండుగా ద్రాక్షారసం,
నీవు నా పక్కనే ఉండి చేస్తుంటే మధురంగా గానం,
ఈ ఎడారి అవుతుంది కాదా స్వర్గ సమానం!

13

కొందరు ఆరాటపడతారు కీర్తి ప్రతిష్ఠలకు
కొందరు నిట్టూర్పులు విడుస్తారు స్వర్గం కొరకు
తీసుకో చెల్లే ధనం, మరచిపో ఋణం అన్న పదం,
పట్టించుకోకు దూరంగా వినబడే మృదంగ ధ్వానం!

14

వికసిస్తున్న గులాబీలను వీక్షించు–
'చూడు నా నవ్వులు' అంటున్నదామె– 'విరుస్తున్నానీ ప్రపంచంలో!'–
అన్న వెంటనే నా డబ్బు సంచికున్న పట్టుతాడు తెగింది
దానిలో ఉన్న నిధులన్నీ విసిరివేయబడినాయి తోటలోకి!

15

ఎవరైతే బంగరు ధాన్యాన్ని కలిగి ఉన్నారో,
ఎవరైతే వానజల్లులా వాటిని విసుర్తారో,
వారికై బంగరు నేల మరల తిరగబడదు,
భూస్థాపితమైనా, మనుషులు తవ్వాలనుకుంటారు మరల, మరల!

16

The Worldly Hope men set their Hearts upon
Turns Ashes—or it prospers; and anon,
Like Snow upon the Desert's dusty Face,
Lighting a little hour or two—is gone.

17

Think, in this batter'd Caravanserai
Whose Portals are alternate Night and Day,
How Sultan after Sultan with his Pomp
Abode his destined Hour, and went his way.

18

They say the Lion and the Lizard keep
The courts where Jamshyd gloried and drank deep:
And Bahram, that great Hunter—the Wild Ass
Stamps o'er his Head, but cannot break his Sleep.

19

I sometimes think that never blows so red
The Rose as where some buried Caesar bled;
That every Hyacinth the Garden wears
Dropt in her Lap from some once lovely Head.

20

And this reviving Herb whose tender Green
Fledges the River-Lip on which we lean—
Ah, lean upon it lightly! for who knows
From what once lovely Lip it springs unseen!

16

తమ హృదయాలను ప్రాపంచిక విషయాలపై లగ్నం చేసే
మనుషులకు లభించవచ్చు బూడిదకుప్పలు లేదా సంపదలు;
ఎడారి దుమ్ము మొహంపై పేరుకున్న మంచులా
ఒకటో రెండో గంటలు వెలుగు వస్తుంది – మాయమౌతుంది.

17

ఆలోచించు, ఈ దెబ్బతిన్న సార్ధవాహమీ, బిడారులో
రాత్రి తరువాత పగలు, పగలు తర్వాత రాత్రి వాకిళ్లలో,
తమతమ సమయాన్ని గడిపినారు, నిష్క్రమించినారు,
సుల్తాను తరువాత సుల్తాను అతిశయపు ఆడంబరాలతో!

18

వాళ్లంటారు, సింహం, తొండలు రాజ్యమేల్తున్న చోట, ఒకప్పుడు
జంషెడ్ కీర్తితో వెలిగాడు, మధువులో మునిగాడు,
గొప్ప వేటగాడు బ్రహ్మ్ – అతడి తలపై అడివి గాడిద
అడుగు పెట్టింది కాని, అతడికి కాలేదు నిద్రాభంగం.

19

నేననుకుంటాను ఇంత ఎర్రగా ఉన్నదంటే ఈ గులాబీ
ఎవరో రక్తమోడ్చిన ప్రభువును ఇక్కడ పాతిపెట్టి ఉంటారని,
ఈ తోటలోని ప్రతి హ్యాసింథ్–ధూమ్ర నీలిరంగు పూలమొక్క
తన ఒడిలో ఎవరో ఒక ప్రియతముడిని కోల్పోయిందని.

20

తన ఆకుపచ్చని ఆకులతో సేదదీర్చే ఈ గుబురు
అలంకరించినది మనం ఆనుకున్న నది అంచును
దానిపై బరువు మోపకు! ఎవరికి తెలుసు, ఆ పొదకు
ఎటువంటి ప్రేమపూరిత అధరాలు వికసిస్తాయో, కనిపించనివి!

21

Ah, my Beloved, fill the Cup that clears
TO-DAY of past Regrets and future Fears:
To-morrow—Why, To-morrow I may be
Myself with Yesterday's Sev'n thousand Years,

22

For some we loved, the loveliest and the best
That from his Vintage rolling Time hath prest,
Have drunk their Cup a Round or two before,
And one by one crept silently to rest.

23

And we, that now make merry in the Room
They left, and Summer dresses in new bloom,
Ourselves must we beneath the Couch of Earth
Descend—ourselves to make a Couch—for whom?

24

Ah, make the most of what we yet may spend,
Before we too into the Dust descend;
Dust into Dust, and under Dust to lie,
Sans Wine, sans Song, sans Singer, and—sans End!

25

Alike for those who for TO-DAY prepare,
And those that after some TO-MORROW stare,
A Muezzin from the Tower of Darkness cries,
"Fools! your Reward is neither Here nor There."

21

హే! నా ప్రియతమా! నా పాత్రను నింపుము ఈరోజు
అది నా నిన్నటి దుఃఖాలను, రేపటి భయాలను తొలగించనీ
రేపు! ఏమో! రేపు నేను జీవిస్తానేమో
నిన్నటి ఏడు వేల సంవత్సరాల జీవితాన్ని!

22

మనం ప్రేమించిన వాళ్లకు, అత్యంత ప్రియమైనది, గొప్పది
అనాది కాలపు ప్రవాహముచే శుద్ధి చేయబడినది, దాని నుంచి,
వాళ్లింతకు ముందే ఒకటో రెండో గుక్కలు తాగినారు
ఒకరి తరువాత ఒకరు నిశ్శబ్దంగా విశ్రాంతికై పోయినారు.

23

మనం ఇప్పుడు వేడుక చేసుకుందామీ గదిలో,
వాళ్లు వెళ్లిపోయారు, వేసవి వచ్చింది కొత్త దుస్తులలో,
మనం సైతం భూమి లోపలి శయ్యలలోకి దిగి వెళ్లక తప్పనపుడు
మనమెందుకు సిద్ధపరుస్తున్నామీ శయ్యలను, ఎవరికోసం?

24

హే! మిగిలి ఉన్న కాలాన్నైనా వేడుక చేసుకుందాం,
ఆ ధూళిలోకి మనమూ నిష్క్రమించే ముందు;
దుమ్ములోకి దుమ్ము, ఆ దుమ్ము కింద, పరుండి అరుస్తాం,
–'మధువు లేదు, పాట లేదు, గాయకుడూ లేడు, అంతమూ లేదు'–

25

ఈ రోజు కొరకు సంసిద్ధులై ఉన్నవారికి,
రేపటి గురించి నిశితంగా ఎదురు చూస్తున్నవారికి,
చీకటి బురుజు నుంచి 'ముయిజ్జిన్' కేక పెడ్తుంటాడు,
'మూర్ఖులారా! మీకు బహుమతి లభించదు– ఇక్కడైనా, అక్కడైనా!'

26

Why, all the Saints and Sages who discuss'd
Of the Two Worlds so wisely—they are thrust
Like foolish Prophets forth; their Words to Scorn
Are scatter'd, and their Mouths are stopt with Dust,

27

Myself when young did eagerly frequent
Doctor and Saint, and heard great argument
About it and about: but evermore Came
out by the same door where in I went.

28

With them the seed of Wisdom did I sow,
And with mine own hand wrought to make it grow;
And this was all the Harvest that I reap'd—
"I came like Water, and like Wind I go."

29

Into this Universe, and Why not knowing
Nor Whence, like Water willy-nilly flowing;
And out of it, as Wind along the Waste,
I know not Whither, willy-nilly blowing.

30

What, without asking, hither hurried Whence?
And, without asking, Whither hurried hence!
Oh, many a Cup of this forbidden Wine Must
drown the memory of that insolence!

26

ఎందుకు, సాధువులు, మునులు ఎంతో జ్ఞానంతో
తర్కిస్తారు రెండు ప్రపంచాల గురించి? వాళ్లూ అంతే!
మూర్ఖ ప్రవక్తలు – వాళ్ల మాటలు తిరస్కరణలతో
వెదజల్లబడతాయి, వాళ్లనోళ్లు మూతబడతాయి దుమ్ముతో.

27

నేనూ యువకుడిగా ఉన్నపుడు తిరిగేవాడిని
వైద్యుడూ, సాధువు మధ్యన, విన్నాను తర్క సంభాషణలను
గొప్పవాటి గురించి, అతిలోక విషయాలను. కాని
ఏ తలుపు గుండా వెళ్లానో దానినుంచే తిరిగి వచ్చేవాడిని, ఏ మార్పూ లేదు.

28

వారితో కలిసి నేను నాటాను ఓ జ్ఞాన విత్తనాన్ని
నా చేతుల్తో దానిని పెంచి పోషించాను
ఇదుగో, ఇదే నేను పోగు చేసిన పంట, ఫలితం;
నీరులా వచ్చాను, గాలిలా ఎగిరిపోతాను.

29

ఈ విశ్వంలోకి వచ్చాను, 'ఎందుకో' తెలియదు
ఎప్పుడో తెలియదు, ఇష్టపడినా పడకపోయినా నీరు ప్రవహించినట్లు,
దాని నుంచి బయటకు, చెత్తమీద ఎగిరే గాలిలా
ఎక్కడకో నాకు తెలియదు, వీస్తాను ఇష్టమున్నా లేకున్నా!

30

ఏమిటి, ఏమీ అడగకుండా, ఇక్కడకు వేగంగా ఎప్పుడు రావడం!
ఏమీ అడగకుండా, ఎక్కడికి? ఇక్కడ నుంచి పోవడం!
నిషేధించబడిన మధువు నిండిన ఎన్నో పాత్రలు
ముంచివేస్తాయి అహంకారపు జ్ఞాపకాలను!

31

Up from Earth's Center through the Seventh Gate
I rose, and on the Throne of Saturn sate,
And many a Knot unravel'd by the Road;
But not the Master-knot of Human Fate.

32

There was the Door to which I found no Key;
There was the Veil through which I might not see;
Some little talk awhile of ME and THEE There
was—and then no more of THEE and ME.

33

Earth could not answer; nor the Seas that mourn
In flowing Purple, of their Lord Forlorn;
Nor rolling Heaven, with all his Signs reveal'd
And hidden by the sleeve of Night and Morn.

34

Then of the THEE IN ME who works behind
The Veil, I lifted up my hands to find
A lamp amid the Darkness; and I heard,
As from Without—"THE ME WITHIN THEE BLIND!"

35

Then to the Lip of this poor earthen Urn
I lean'd, the Secret of my Life to learn:
And Lip to Lip it murmur'd—"While you live,
"Drink!—for, once dead, you never shall return."

31

భూకేంద్రకంపై నుంచి ఏడవ ద్వారం ద్వారా లేచాను నేను.
శాటరన్ సింహాసనం మీద కూర్చున్నాను
దారిలో అనేక ముడులను విప్పదీసాను, కాని,
విప్పదీయలేకపోయాను మానవ విధికున్న అసలైన ముడిని!

32

అక్కడున్న తలుపుకు నాకు దొరకలేదు తాళం చెవి
అక్కడున్న తెరగుండా నేను చూడలేకపోవచ్చు
ఏదో చిన్ని సంభాషణ నీ గురించీ, నా గురించీ
అది పూర్తికాగానే, నీవూ ఉండవు, నేనూ ఉండను.

33

నేల జవాబివ్వదు, సముద్రాలు సంతాపం తెలుపవు
ప్రవహించే ఊదారంగులో, వాటి నిరాధారమైన ప్రభువులా
స్వర్గం కదిలి రాదు, అతడు వస్తున్న సూచనలు
దాక్కుని ఉంటాయి రాత్రి, ఉదయపు చీకటి నీడల అంచులలో!

34

అప్పుడు నాలో ఉన్న నీవు తెరవెనుక ఉంటావు,
నేను చేతులు పైకెత్తి ప్రార్థిస్తూ చూస్తాను,
చీకటి మధ్యలో ఓ చిరుద్వీపాన్ని; నేను వింటాను,
ఏదో బయట స్వరాన్ని– 'నీలో ఉన్న నేను అంధుడిని'–అని.

35

మట్టితో చేయబడిన ఈ అస్థికల పాత్ర పెదాల నుంచి
నా జీవిత రహస్యాన్ని నేర్చుకున్నాను; పెదాల్తో అది
పెదాలతో గుసగుసలాడింది– 'నీవు జీవిస్తున్నపుడే
సేవించుము మధువు, మరల తిరిగి రాలేవు, ఒకసారి మరణిస్తే!

36

I think the Vessel, that with fugitive
Articulation answer'd, once did live,
And drink; and Ah! the passive Lip I kiss'd,
How many Kisses might it take—and give!

37

For I remember stopping by the way To
watch a Potter thumping his wet Clay:
And with its all-obliterated Tongue It
murmur'd—"Gently, Brother, gently, pray!"

38

And has not such a Story from of Old
Down Man's successive generations roll'd
Of such a clod of saturated Earth
Cast by the Maker into Human mold?

39

And not a drop that from our Cups we throw
For Earth to drink of, but may steal below
To quench the fire of Anguish in some Eye
There hidden—far beneath, and long ago.

40

As then the Tulip for her morning sup
Of Heav'nly Vintage from the soil looks up,
Do you devoutly do the like, till Heav'n
To Earth invert you—like an empty Cup.

36

నేననుకుంటాను ఆ పాత్ర పలాయనపు సంభాషణలో
మాట్లాడినది, ఒకప్పుడు జీవంతో ఉన్నదే కాబోలు
మధువు సేవించి; హే! నేను ముద్దాడిన ఆ స్తబ్దపెదాలు
ఎన్నెన్ని చుంబనాలను స్వీకరించాయో, తిరిగి ఇచ్చాయో!

37

నాకు గుర్తుంది దారిలో ప్రయాణిస్తూ ఆగడం,
కులాలుడు తడిమట్టిని విశేషంగా మర్దించడం,
అది తన కనబడని నాలుకతో మాట్లాడింది,
గుసగుసగా– 'సున్నితంగా, సోదరా, సున్నితంగా మర్దించు!'–

38

అటువంటి కథ ఏదో అనాది కాలం నుంచి
తరతరాల మానవ జీవితంలోకి ప్రవహించకపోతే ఎలా తెలుస్తుంది?
పక్వం చెందిన భూమియొక్క మట్టిపెళ్లను
సృష్టికర్త మానవ నమూనాలో చేసిన సంగతి?

39

మన మధుపాత్రల నుంచి ఒక్క బొట్టుకూడా తాగడానికి,
భూమిపైకి విదల్చడానికి లేకపోతే ఎలా! లేదా, దొంగిలించైనా
ఏదో ఒక కంటిలోని వేదనాగ్నిని చల్లార్చాలి కదా,
ఎక్కడో అడుగున, చానాళ్లక్రితం, దాగిఉన్న దానిని!

40

అప్పుడు తులిప్ పుష్పం తన ఉదయ ఫలహారానికి,
దివ్య మధువు కోసం నేలపై నుంచి ఎదురు చూస్తుంటుంది.
నీవు భక్తిశ్రద్ధలతో అలా చేస్తుంటే, స్వర్గం నుంచి
భూమి వరకు, నిన్ను తలకిందులు చేస్తుంది– ఖాళీ కప్పులా!

41

Perplext no more with Human or Divine,
To-morrow's tangle to the winds resign,
And lose your fingers in the tresses of
The Cypress-slender Minister of Wine.

42

And if the Wine you drink, the Lip you press,
End in what All begins and ends in—Yes;
Think then you are TO-DAY what YESTERDAY
You were—TO-MORROW you shall not be less.

43

So when that Angel of the darker Drink
At last shall find you by the river-brink,
And, offering his Cup, invite your Soul
Forth to your Lips to quaff—you shall not shrink.

44

Why, if the Soul can fling the Dust aside,
And naked on the Air of Heaven ride,
Were't not a Shame—were't not a Shame for him
In this clay carcass crippled to abide?

45

'Tis but a Tent where takes his one day's rest
A Sultan to the realm of Death addrest;
The Sultan rises, and the dark Ferrash
Strikes, and prepares it for another Guest.

41

మానవ లేక దివ్య విశేషాలతో కలవరచెందకు
రేపటి చిక్కుముళ్లు గాలులకు తలవంచుతాయి,
మధుపాయి సన్నని సున్నితమైన శిరోజాలలో
నీ వేళ్లను సుతారంగా ప్రవహించనిమ్ము!

42

నీవు సేవించే మధువు, నీవు నొక్కిపెట్టే పెదవి
అన్నీ మొదలై అన్నీ అంతమయ్యే చోటున అంతమవుతాయి.
అవును, ఆలోచించు, ఈనాడు నీవెవరివి? నిన్న
ఎవరిలా ఉన్నావు? రేపు ఇంతకన్నా ఏమీ తక్కువ కాబోవు.

43

ఎప్పుడైతే నల్లటి మధువు యొక్క దేవదూత
నిన్ను కనుగొంటాడో నదీ ప్రవాహపు ఒడ్డున, అక్కడ
నీకు తన మధుపాత్రనిస్తాడు, నీ ఆత్మను
ఆహ్వానిస్తాడు నీ పెదాలతో తాగమని – వెనుకాడకు!

44

ఆత్మ గనుక ఆ ధూళిని పక్కకునెట్టి,
గాలిలో స్వర్గానికి నగ్నంగా పోగలిగితే,
అది అతడికి లజ్జాకరం కాదా, సిగ్గు పడడా,
ఈ మట్టి శవంలో అంగవైకల్యంతో ఉండడానికి?

45

అది ఒకరోజు విశ్రాంతి తీసుకునే గుడారం
మృత్యు సామ్రాజ్యానికి సుల్తాను ఉండే ప్రదేశం
సుల్తాను లేస్తాడు, నల్లటి ఫెర్రాష్
దెబ్బతీస్తుంది, మరొక అతిథికి ఆహ్వానమందుతుంది.

46

And fear not lest Existence closing your
Account, and mine, should know the like no more;
The Eternal Saki from that Bowl has pour'd
Millions of Bubbles like us, and will pour.

47

When You and I behind the Veil are past,
Oh, but the long, long while the World shall last,
Which of our Coming and Departure heeds
As the Sea's self should heed a pebble-cast.

48

A Moment's Halt—a momentary taste
Of BEING from the Well amid the Waste—
And Lo!—the phantom Caravan has reach'd
The NOTHING it set out from—0h, make haste!

49

Would you that spangle of Existence spend
About THE SECRET—quick about it, Friend!
A Hair perhaps divides the False from True—
And upon what, prithee, may life depend?

50

A Hair perhaps divides the False and True;
Yes; and a single Alif were the clue--
Could you but find it—to the Treasure-house,
And peradventure to THE MASTER too;

46

ఉనికి, నీ అస్తిత్వపు ఖాతాను మూసివేసిందని
భయపడకు, నాది కూడా ఇంకా ఉండడానికిష్టపడదు
ఆ మధుపాత్ర నుంచి శాశ్వత 'సాకి' పోస్తూనే ఉన్నది
మనలాంటి మిలియన్లు, కోట్లాది బుడగలను.

47

తెరవెనుక ఉన్న నీవు, నేను గతించిపోయినా
ఈ ప్రపంచం, చాలా, చాలా కాలం నిలిచే ఉంటుంది.
వస్తూ పోతూ ఉండే మన రాకపోకలు లక్ష్యపెడ్తాయి
సముద్రం గులకరాళ్ల సమూహాన్ని, లక్ష్య పెట్టినట్లు–

48

ఒక క్షణపు మజిలీ – ఓ క్షణపు మాధుర్యం
ఈ వృధా బతుకులో హాయిగా జీవనం
అదుగో చూడు, భ్రాంతి బిడారు చేరుకున్నది,
అది మొదలైన శూన్యంలోకే– ఓహ్, త్వరపడు, త్వరపడు!

49

ఉనికి మెరుపుల రహస్యం తెలుసుకున్నావా,
స్నేహితుడా, వేగిరపడు, వేగిరపడు,
సత్యాసత్యాలను వేరు చేసేది ఒక వెండ్రుకే కాబోలు
దానిమీద, అయ్యో, ఆధారపడి ఉందా ఈ బతుకు!

50

ఒక్క వెండ్రుక వేరు చేస్తుందా నిజాన్ని, అబద్ధాన్ని!
అవును. ఒక అలిఫ్ అక్షరం చాలు జాడ తెలపడానికి!
దానిని నీవు కోశాగారంలో కనుగొనగలవా!
అది యజమానికి ఓ విధమైన సాహసకృత్యపు ప్రారంభ దశ!

51

Whose secret Presence through Creation's veins
Running Quicksilver-like eludes your pains;
Taking all shapes from Man to Mahi and
They change and perish all—but He remains;

52

A moment guessed—then back behind the Fold
Immerst of Darkness round the Drama roll'd
Which, for the Pastime of Eternity,
He doth Himself contrive, enact, behold.

53

But if in vain, down on the stubborn floor
Of Earth, and up to Heav'n's unopening Door,
You gaze TO-DAY, while You are You—how then
TO-MORROW, when You shall be You no more?

54

Waste not your Hour, nor in the vain pursuit
Of This and That endeavor and dispute;
Better be jocund with the fruitful Grape
Than sadden after none, or bitter, Fruit.

55

You know, my Friends, with what a brave Carouse
I made a Second Marriage in my house;
Divorced old barren Reason from my Bed,
And took the Daughter of the Vine to Spouse.

51

ఎవరి రహస్యపు ఉనికి, సృష్టి నాడులలో
బాధలను తప్పించుకుని పాదరసంలా పరిగెడ్తుందో
'మనిషి' నుంచి 'మాహి' వరకు అన్ని రూపాలను ధరిస్తుందో
అవి మారుతాయి, అన్నిటినీ కప్పిపెడ్తాయి– మిగిలేది అతడొక్కడే!

52

ఒక్కక్షణం ఊహించబడ్తుంది, మరల నెలవులోకి వెళ్లిపోతుంది,
చీకటిలో లీనమై చుట్టూరా నాటకం నడుస్తుంది,
అది, శాశ్వతత్వపు వ్యాపకంలా,
అతడు తనకు తానే వ్యూహం పన్నుతాడు, నటిస్తాడు, చూస్తాడు!

53

దిగువనున్న భూమి ఉపరితలం నుంచీ,
పైనున్న తెరవబడని స్వర్గపు తలుపు వరకూ,
నీవు చూస్తావు ఈరోజును, నీవు నీవుగా ఉన్నపుడు,
రేపెలా కనిపిస్తుంది, రేపు నీవు నీవుగా ఉండనపుడు?

54

నీ సమయాన్ని వృధా చేయకు, వృధా శోధనలతో,
ఈ, ఆ ప్రయత్నాలు, పనికిరాని వివాదాలతో;
హాయిగా ఆనందించు మధుర ద్రాక్ష ఫలాలతో
అప్పుడు దేని గురించీ చింతించవు, చేదు, ఫలం గురించి.

55

మీకు తెలుసు, మిత్రులారా, ఎటువంటి ధైర్యపు వేడుకతో
నేను ఇంటిలో ద్వితీయ వివాహం చేసుకున్నానో
నా శయ్య నుంచి పాత వంధ్య కారణానికి ఇచ్చాను విడాకులు.
ద్రాక్షారసపు పుత్రికను చేబట్టాను, ఆమె నా సహచరురాలు!

56

For “Is” and “Is-not” though with Rule and Line
And “UP-AND-DOWN” by Logic I define,
Of all that one should care to fathom, I
was never deep in anything but—Wine.

57

Ah, by my Computations, People say,
Reduce the Year to better reckoning?—Nay,
’Twas only striking from the Calendar
Unborn To-morrow and dead Yesterday.

58

And lately, by the Tavern Door agape, Came
shining through the Dusk an Angel Shape
Bearing a Vessel on his Shoulder; and He
bid me taste of it; and ’twas—the Grape!

59

The Grape that can with Logic absolute
The Two-and-Seventy jarring Sects confute:
The sovereign Alchemist that in a trice
Life’s leaden metal into Gold transmute;

60

The mighty Mahmud, Allah-breathing Lord,
That all the misbelieving and black Horde
Of Fears and Sorrows that infest the Soul
Scatters before him with his whirlwind Sword.

56

ఉన్నది, లేదు అనేది రేఖా సూత్రంగా,
కిందా పైనా అనే ఒడిదుడుకులు తర్కంగా,
ప్రతి ఒక్కరూ లోతును కొలిచి చూడాలి స్వయంగా,
నేను దేనిలోనూ అంత లోతుగా వెళ్లలేదు, మధువులో తప్ప.

57

జనులంటారు, నా లెక్కలూ, గణితమూ
ఒక సంవత్సరాన్ని తగ్గించాయని మంచిగా' –లేదు–
అది క్యాలండర్‌లో కొట్టివేయడం, అంతే!
రేపు పుట్టని దానిని, నిన్న చనిపోయిన దానిని.

58

ఈమధ్య మధుశాల తలుపు తెరిచే ఉంటున్నది
సంధ్యాసమాయన ఓ దేవతారూపం మెరుస్తూ వచ్చినది
తన భుజంపై ఒక పాత్రను మోసుకుని వచ్చి అతడు
నన్ను రుచి చూడమనినాడు, ద్రాక్షారసాన్ని, మధువును

59

ఆ మధువులో ఉన్న సంపూర్ణ తర్కాన్ని
డెబ్భైరెండు తెగలు తడబడుతూ కాదని నిరూపిస్తారు.
ఆ మహా సామ్రాజ్యపు రసవాది ఒక్కక్షణంలో మారుస్తాడు
స్వర్ణంగా, జీవితపు మందకొడి సీసపు లోహాన్ని!

60

మహాశక్తివంతుడవైన మహమ్మదు, అల్లాహ్ నీ ఊపిరి ప్రభూ!
అవిశ్వాసులు, నల్లటి గుంపు భయాలు, దుఃఖాలు,
అవి ఆత్మను లోబర్చుకుని బాధపెట్టేవి
చెల్లాచెదురవుతాయి, నీ సుడిగాలి ఖడ్గపు తాకిడికి!

61

Why, be this Juice the growth of God, who dare
Blaspheme the twisted tendril as a Snare?
A Blessing, we should use it, should we not?
And if a Curse—why, then, Who set it there?

62

I must abjure the Balm of Life, I must,
Scared by some After-reckoning ta'en on trust,
Or lured with Hope of some Diviner Drink,
To fill the Cup—when crumbled into Dust!

63

Of threats of Hell and Hopes of Paradise!
One thing at least is certain—This Life flies;
One thing is certain and the rest is Lies;
The Flower that once has blown for ever dies.

64

Strange, is it not? that of the myriads who
Before us pass'd the door of Darkness through,
Not one returns to tell us of the Road,
Which to discover we must travel too.

65

The Revelations of Devout and Learn'd
Who rose before us, and as Prophets burn'd,
Are all but Stories, which, awoke from Sleep
They told their comrades, and to Sleep return'd.

61

దేవుని ఉపకరణమైన న్యాయాన్ని ఎందుకు కొందరు
మెలితిప్పిన తాళ్ల ఉచ్చుగా, దైవనింద చేస్తారెందుకు?
దానిని మనం ఆశీస్సుగా స్వీకరించాలా, లేదా?
అది శాపమా – అయితే, ఎందుకు ఎవరు దానినక్కడ ఉంచినారు?

62

నేను జీవితపు నెప్పిని తగ్గించే మందును వదిలివేస్తాను
నమ్మకంగా కొన్నాళ్లు వాడినా, కొందరు భయపెట్టారు నన్ను.
లేదా, ఏదో దివ్య మధువుపై ఆశతో ఆకర్షింపబడినాక,
నా మధుపాత్ర నింపబడుతుందని– నేను ధూళిలో కలిసాక!

63

నరకపు హెచ్చరికలో లేక స్వర్గపు ఆశలో
ఒకటి మాత్రం వాస్తవం– ఎగిరిపోతుంది ఈ జీవితం
ఆ ఒకటి మాత్రం వాస్తవం – మిగతాదంతా అబద్దం.
ఒకసారి ఎగిరిపోయిన పుష్పానికి మరణం తథ్యం.

64

వింతగా ఉంది కదా, అసంఖ్యాక జనం
మనకన్నా ముందు ఆ చీకటి తలుపు గుండా నడిచారు.
ఆ దారి గురించి చెప్పేందుకు ఒక్కరూ తిరిగి రాలేదు
ఆ దారి గురించి తెలుసుకోవాలంటే మనమే ప్రయాణించాలి స్వయంగా!

65

భక్తులకు, జ్ఞానులకు లభించాయి దివ్య దర్శనాలు
వాళ్లు మనకన్నా ముందు జన్మించారు, ప్రవక్తలుగా జ్వలించారు;
అవన్నీ కథలుగా, నిద్ర నుంచి మేల్కొన్నట్లు,
వాళ్ల సహచరులకు చెప్పినారు, మరల నిద్రలోకి నిష్క్రమించినారు.

66

I sent my Soul through the Invisible,
Some letter of that After-life to spell:
And by and by my Soul return'd to me,
And answer'd "I Myself am Heav'n and Hell:

67

Heav'n but the Vision of fulfill'd Desire,
And Hell the Shadow from a Soul on fire,
Cast on the Darkness into which Ourselves,
So late emerged from, shall so soon expire.

68

We are no other than a moving row
Of Magic Shadow-shapes that come and go
Round with the Sun-illumined Lantern held
In Midnight by the Master of the Show;

69

But helpless Pieces of the Game He plays
Upon this Chequer-board of Nights and Days;
Hither and thither moves, and checks, and slays,
And one by one back in the Closet lays.

70

The Ball no question makes of Ayes and Noes,
But Here or There as strikes the Player goes;
And He that toss'd you down into the Field,
He knows about it all—HE knows—HE knows!

66

నేను నా ఆత్మను అగోచర స్థితి ద్వారా పంపాను
మరణానంతర జీవితపు అక్షరాల్ని ఉచ్ఛరించాను
కొద్దికొద్దిగా మరల నా ఆత్మ తిరిగి వచ్చింది
వచ్చి జవాబిచ్చింది– 'నేనే స్వర్గాన్ని, నేనే నరకాన్ని'–

67

స్వర్గమనేది తీరిన కోరిక దర్శనాభాగ్యం
నరకమనేది జ్వలిస్తున్న ఆత్మ ఛాయారూపం
అంధకారంలో తయారు చేయబడింది, మనం
ఆలస్యంగా వచ్చాం, త్వరలోనే అంతమవుతాం

68

మనమెవరమో కాదు, కదిలే వరుసలం
వచ్చీపోయే మాయానీడల ఆకారాలం
సూర్యకాంతి దీపాన్ని చుట్టూ చూపిస్తున్నది
ఆ ప్రదర్శన యజమాని, పట్టుకున్నాడు అర్ధరాత్రి ఆ దీపాన్ని.

69

పగలూ, రాత్రీ అతడు ఆడే చదరంగపు బల్లపై,
అసహాయులైన పావులం మనం!
అటూ, ఇటూ కదుపుతూ, ఆపుతూ, చంపుతూ
ఒక్కొక్క దానినీ పడవేస్తాడు చీకటి గదిలో–

70

మనం చెప్పే ఆ కందుకం అవునూ, కాదు అనలేదు
ఆటగాడు కదిపినప్పుడు కదుల్తుంది అటూ, యిటూ
నిన్ను నేలమీద పడగొట్టిన అతడికి
అన్నీ తెలుసు, అతడికి అన్నీ తెలుసు, అన్నీనూ,

71

The Moving Finger writes; and, having writ,
Moves on: nor all your Piety nor Wit
Shall lure it back to cancel half a Line,
Nor all your Tears wash out a Word of it.

72

And that inverted Bowl they call the Sky,
Whereunder crawling coop'd we live and die,
Lift not your hands to It for help—for It
As impotently moves as you or I.

73

With Earth's first Clay They did the Last Man knead,
And there of the Last Harvest sow'd the Seed:
And the first Morning of Creation wrote
What the Last Dawn of Reckoning shall read.

74

YESTERDAY This Day's Madness did prepare;
TO-MORROW's Silence, Triumph, or Despair:
Drink! for you not know whence you came, nor why:
Drink! for you know not why you go, nor where.

75

I tell you this—When, started from the Goal,
Over the flaming shoulders of the Foal
Of Heav'n Parwin and Mushtari they flung,
In my predestined Plot of Dust and Soul.

71

కదిలే అంగుళి వ్రాస్తుంది, వ్రాసాక
మరల కదుల్తుంది, నీ దైవనిష్ఠ, నీ చతురత
నిన్ను పిలుస్తాయి సగం వాక్యాన్ని తుడిచేయమని
కాని, నీ కన్నీళ్లన్నీ కలిసినా ఒక్క అక్షరాన్ని కూడా చెరపలేవు.

72

బోర్లించిన గిన్నెను ఆకాశమంటున్నారు వాళ్లు
దానికింద పాక్కుంటూ మనం పుడ్తాం, చస్తాం
సహాయం కోసం నీ చేతులను పైకెత్తకు.
ఎందుకంటే అది నీలా, నాలా శక్తిహీనమైనదే!

73

వాళ్లు భూమి తొలిమట్టితో ఆఖరి మనిషిని చేసారు,
ఆ ఆఖరి పంటకై విత్తనాలు నాటినారు,
సృష్టి తొలి ఉదయం లిఖించింది,
ఆఖరి సంధ్యాసమయం ఏమి చదువుతుందో!

74

నిన్న, ఈనాటి ఉన్మత్తత తయారు చేసింది,
రేపటి నిశ్శబ్దం, విజయం, నిరాశలను!
మధువు సేవించుమోయీ! ఎక్కడి నుంచి వచ్చావో ఎందుకో నీకు తెలియదు
సేవించు మధువును, ఎందుకో, ఎక్కడకు వెళ్తావో తెలియదు!

75

నేను చెబుతానిది, ఎప్పుడు, లక్ష్యం నుంచి మొదలై
జ్వలించే పక్షుల భుజాలమీద ఎగుర్తూ
స్వర్గపు పర్వీన్, ముష్తారిలు వెళ్లారో ఆ దారిలోకి
ముందే నిర్ణయించబడిన ధూళి, ఆత్మల స్థలంలోకి.

76

The Vine had struck a fiber: which about
It clings my Being—let the Dervish flout;
Of my Base metal may be filed a Key
That shall unlock the Door he howls without.

77

And this I know: whether the one True Light
Kindle to Love, or Wrath consume me quite,
One Flash of It within the Tavern caught
Better than in the Temple lost outright.

78

What! out of senseless Nothing to provoke
A conscious Something to resent the yoke
Of unpermitted Pleasure, under pain
Of Everlasting Penalties, if broke!

79

What! from his helpless Creature be repaid
Pure Gold for what he lent him dross-allay'd—
Sue for a Debt he never did contract,
And cannot answer—Oh the sorry trade!

80

Oh Thou, who didst with pitfall and with gin
Beset the Road I was to wander in,
Thou wilt not with Predestined Evil round
Enmesh, and then impute my Fall to Sin!

76

ద్రాక్షతీగె ఏదో నరాన్ని తాకినది. అది నా ఉనికికి
వేలాడుతున్నది ఆ దరవేషు సాధువు దారితప్పనీ!
నా ప్రాథమిక మూలకం ఒక తాళం చెవిగా
ఈ తలుపు తెరవబడగా అతడు ఊళవేయనీ తాళంచెవి లేక!

77

ఇది నాకు తెలుసు, ఏది నిజమైన వెలుగో, అది
ప్రేమను జ్వలింపచేస్తుంది, లేదా, నిశ్శబ్దంగా దహించి వేస్తుంది
ఈ మధుశాలలో ఆ వెలుగు ఒక్క రవ్వ చాలు
దేవాలయంలో శాశ్వతంగా తప్పిపోయిన దానికన్నా!

78

ఏమిటి? ఇంద్రియరహితమైనదేదీ కదిలించకనే
చేతనతో ఉన్నదేదో కాడిని తిరస్కరిస్తున్నది.
అది అనుమతించబడని ఆనందం, అది విరిగిందా,
శాశ్వతమైన జరిమానాలు తప్పవు, బాధతో కూడినవి!

79

ఏమిటి! అసహాయుడైన జీవికి స్వర్ణం లభిస్తుందా
తాను అద్దెకిచ్చిన లోహాల మడ్డి నుంచి!
ఒప్పందంలో లేని ఋణం గురించి వ్యాజ్యమా?
నేను జవాబివ్వలేను– ఇది విచారకరమైన వ్యాపారం!

80

ఓహ్ నీవు, లోపాలతో, ఉత్సాహంతో నీవు
నేను సంచరించాల్సిన దారిలో కష్టాలు పడుతున్నావు!
విధి నిర్ణయించిన ఉచ్చులో పడి, వాడిపోకు
నేను పాపంలో పడడాన్ని నీవు అనుకరించకు.

81

Oh Thou, who Man of baser Earth didst make,
And ev'n with Paradise devise the Snake:
For all the Sin wherewith the Face of Man
Is blacken'd—Man's forgiveness give—and take

82

As under cover of departing Day
Slunk hunger-stricken Ramazan away,
Once more within the Potter's house alone
I stood, surrounded by the Shapes of Clay.

83

Shapes of all Sorts and Sizes, great and small,
That stood along the floor and by the wall;
And some loquacious Vessels were; and some
Listen'd perhaps, but never talk'd at all.

84

Said one among them—"Surely not in vain
My substance of the common Earth was ta'en
And to this Figure molded, to be broke,
Or trampled back to shapeless Earth again."

85

Then said a Second—"Ne'er a peevish Boy
Would break the Bowl from which he drank in joy;
And He that with his hand the Vessel made
Will surely not in after Wrath destroy."

81

ఓహ్ నీవు, పాతమట్టితో నిర్మితమైన మనిషీ,
స్వర్గం తయారుచేసిందే ఆ సర్పాన్ని కూడా;
మనిషి, ముఖం చేసిన పాపంతో
నల్లబడింది. క్షమను ఇచ్చి పుచ్చుకోవాలి మనిషి.

82

నిష్క్రమిస్తున్న పగటి తెర కింద నడుస్తున్నది
ఆకలితో కూడిన రమజాన్, భయభయంగా,
మరొక్కసారి నేను ఆ కుమ్మరి ఇంటిలో నిలబడ్డాను
ఒంటరిగా, చుట్టూరా ఉన్నాయి రకరకాల మట్టిరూపాలు!

83

అనేక రకాల రూపాలు, పరిమాణాలు, పెద్దా, చిన్నా
నేలమీద, గోడ పక్కన నిలబెట్టబడి అనేకం;
కొన్ని సందడి చేస్తున్నవి, మాట్లాడుతున్నవి, కొన్ని
వింటున్నవి, బహుశా, ఎప్పుడూ మాట్లాడలేదేమో అవి.

84

వాటిలో ఒకటి అన్నది– మామూలు మట్టి నుంచి
వచ్చినది నాకీ రూపు, ఇది పగలగొట్టబడి
ముక్కలై, కాళ్లతో తొక్కబడి మరల చేరుతుంది కదా
రూపంలేని మట్టిగా చివరకు, ఖచ్చితంగా!

85

రెండవది అన్నది– ఎంత అల్లరి పిల్లాడైనా
ఆనందంతో తాను తాగిన పాత్రను పగులగొట్టడు,
ఎవరైతే ఈ ఘటాల్ని చేసాడో అతడు ఖచ్చితంగా
ఆగ్రహంతో తాను చేసిన రూపుల్ని ధ్వంసం చేయడు.

86

After a momentary silence spake
Some Vessel of a more ungainly Make;
“They sneer at me for leaning all awry:
What! did the Hand then of the Potter shake?”

87

Whereat some one of the loquacious Lot—
I think a Sufi pipkin—waxing hot—
”All this of Pot and Potter—Tell me then,
Who is the Potter, pray, and who the Pot?”

88

“Why,” said another, “Some there are who tell
Of one who threatens he will toss to Hell
The luckless Pots he marr’d in making—Pish!
He’s a Good Fellow, and ‘twill all be well.”

89

“Well,” murmured one, “Let whoso make or buy,
My Clay with long Oblivion is gone dry:
But fill me with the old familiar Juice,
Methinks I might recover by and by.”

90

So while the Vessels one by one were speaking,
The little Moon look’d in that all were seeking:
And then they jogg’d each other, “Brother! Brother!
Now for the Porter’s shoulders’ knot a-creaking!”

86

ఒక క్షణం నిశ్శబ్దం తరువాత ఇంకో పాత్ర
విరూపంగా ఉండి నిలకడగా లేనిది, అన్నది–
నేను ఇలా వాలి పడేట్లు ఉండడం చూసి వెక్కిరిస్తున్నారందరూ,
నన్ను చేసేప్పుడు కుమ్మరి చేయి వణికిందా, ఏమిటి?

87

ఇంకొకటి గలగలా మాట్లాడుతూ ఉన్నవాటిల్లోది–
ఎవడో సూఫీ సన్యాసిలా వేడెక్కి ఉన్నది అన్నది–
'ఈ కుండ, కులాలుడు– నీవే చెప్పు– ఇదంతా ఏమిటి?
ప్రార్థిస్తున్నా చెప్పు – ఎవరు కులాలుడు? ఎవరు కుండ?

88

ఇంకొకటి అన్నది– ఎందుకు కొందరంటారు
భయపెట్టేవాడు నరకానికి పోతాడని!
అదృష్టం లేని ఘటాల్ని తప్పుగా చేసింది అతడే కాదా!
అతడు మంచివాడే కనుక అంతా సవ్యంగానే జరుగుతుంది.

89

ఇంకొకటి గుసగుసలాడింది– ఎవరు చేసినా, ఎవరు కొన్నా,
నా మట్టి చాలాకాలం కితమే, మరచిపోగా, ఎండిపోయింది,
నన్ను నింపండి నాకలవాటైన పండ్ల రసంతో,
నేను మళ్లీ స్వస్థత చెందుతాను కొద్దికొద్దిగా!

90

అలా ఆ ఘటాలు ఒక్కొక్కటే మాట్లాడినాయి
వారు కోరుకున్న వాటివేపు బాలచంద్రుడు చూసినాడు
అవి ఒకదానివెనుక ఒకటి పరిగెత్తుతున్నాయి– సోదరా, సోదరా!–
ఇప్పుడు కుమ్మరి భుజం కీలు కీచుమంటున్నది.

91

Ah, with the Grape my fading life provide,
And wash the Body whence the Life has died,
And lay me, shrouded in the living Leaf,
By some not unfrequented Garden-side.

92

That ev'n buried Ashes such a snare
Of Vintage shall fling up into the Air
As not a True-believer passing by
But shall be overtaken unaware.

93

Indeed the Idols I have loved so long
Have done my credit in this World much wrong:
Have drown'd my Glory in a shallow Cup,
And sold my reputation for a Song.

94

Indeed, indeed, Repentance oft before
I swore—but was I sober when I swore?
And then and then came Spring, and Rose-in-hand
My thread-bare Penitence apieces tore.

95

And much as Wine has play'd the Infidel,
And robb'd me of my Robe of Honor—Well,
I wonder often what the Vintners buy
One half so precious as the stuff they sell.

91

ఆహ్! నా ముగుస్తున్న జీవితానికివ్వు కాసింత మధువు,
జీవం చచ్చిన దేహాన్ని పరిశ్రుభంగా కడుగు,
బతికున్న ఆకులను నాపై వస్త్రంలా కప్పు,
కాస్త జనసంచారమున్న తోట పక్కనే నన్ను పాతిపెట్టు!

92

పాతిపెట్టబడిన నా బూడిద కూడా
గాలిలోకి విరజిమ్మనీ పాత మధు పరిమళాలను!
ఎవరైనా అవిశ్వాసి అటుగా నడుస్తున్నా
అతడు అతడికి తెలియకుండానే ఆశ్చర్యపోనీ!

93

ఇన్నాళ్లూ నేనెంతగానో ప్రేమించిన ప్రతిమలు,
ప్రపంచంలో నా ప్రతిభకు తెచ్చాయి మరకలు,
నా కీర్తిని ముంచివేసాయి లోతులేని పాత్రలో,
నా పేరు ప్రఖ్యాతులను అమ్మివేసాయి చిన్ని పాటకు.

94

యదార్ధం, యదార్ధంగా, ఇంతకు ముందు పశ్చాత్తాపపడినాను
నేను ప్రమాణాలు చేసాను – ఇంతకీ నేను స్పృహలో ఉన్నానా అప్పుడు?
అప్పుడు, అప్పుడు వచ్చింది వసంతకాలం, చేతిలో గులాబీతో
నా సన్నని దారం లాంటి పశ్చాత్తాపం తెగిపోయింది ముక్కలుగా!

95

అవిశ్వాసి మీద మధువు పని చేసినట్లు
నేను కప్పుకున్న గౌరవప్రదమైన అంగీ ఒకటి దోచబడింది.
నేను ఆశ్చర్యపడినాను ఈ మధువిక్రేతలు ఏమి కొంటారోనని
వాళ్లు అమ్మేదాంట్లో సగమే స్వచ్ఛమైనది, విలువైనది.

96

Yet Ah, that Spring should vanish with the Rose!
That Youth's sweet-scented manuscript should close!
The Nightingale that in the branches sang,
Ah whence, and whither flown again, who knows!

97

Would but the Desert of the Fountain yield
One glimpse—if dimly, yet indeed, reveal'd,
To which the fainting Traveler might spring,
As springs the trampled herbage of the field!

98

Would but some winged Angel ere too late
Arrest the yet unfolded Roll of Fate,
And make the stern Recorder otherwise
Enregister, or quite obliterate!

99

Ah Love! could you and I with Him conspire
To grasp this sorry Scheme of Things entire,
Would not we shatter it to bits—and then
Re-mold it nearer to the Heart's Desire!

100

Yon rising Moon that looks for us again——
How oft hereafter will she wax and wane;
How oft hereafter rising look for us
Through this same Garden—and for one in vain!

96

అయినా, ఆహ్, గులాబీతో పాటు అదృశ్యమౌతుంది వసంతం!
యవ్వనపు మధుర పరిమళాల వ్రాతప్రతి వస్తున్నది ముగింపుకు
కొమ్మలపై నైటింగేల్ కోయిల చేస్తున్నది మధుర గానం.
ఎప్పుడు, ఎక్కడకు ఎగిరిపోతుందో ఎవరికి తెలుసు!

97

ఎడారిలోని నీటి ఊట దృష్టిని ఆకర్షిస్తుంది
ఓ క్షణమైనా, మసక మసకగా, అది కనిపిస్తుంది.
అలిసి మూర్ఛపోబోతున్న బాటసారి కూడగట్టుకుంటాడు శక్తి
పొలాల్లో మొక్కల్ని తొక్కుకుంటూ పోయినట్లు దూసుకుపోతాడా వ్యక్తి.

98

ఎవరో ఒక రెక్కల దేవదూత ఆలస్యంగానైనా రాదా
విధి నిర్ణయాన్ని వెనక్కి మరలించేందుకు!
విధి వ్రాత వ్రాసే వ్రాయసకాడిని అడగదా
పేరు నమోదు చేయవద్దనో, లేక పూర్తిగా చెరిపేయమనో!

99

హే! ప్రేమా! నీవూ నేనూ అతడితో కుట్రపన్ని
ఈ విచారకరమైన అన్ని విషయాలనూ పట్టుకుని
వీటిని ముక్కలు ముక్కలుగా చెల్లాచెదురు చేయలేమా–
అప్పుడు మరల మన హృదయపు కోరికకు అనుగుణంగా రూపు మార్చలేమా!

100

ఆ వృద్ధి చెందుతున్న చంద్రిక, మాకోసం మరల చూస్తున్నది
ఎంతో తరచుగా ఆమె వృద్ధి క్షయాలను పొందుతున్నది.
ఎంత తరచుగా, ఈ తరువాత, మమ్మల్ని చూస్తూ వృద్ధి చెందుతుందో
ఇదే తోటలో, ఇలాగే – ఆమె కోసం వృధాగానే నేను!

101

And when like her, oh Saki, you shall pass
Among the Guests Star-scatter'd on the Grass,
And in your joyous errand reach the spot
Where I made One—turn down an empty Glass!

★★★★★



101

ఓ సాకీ! ఆమెలా నీవూ వెళ్లిపోతావు,
నీలి పచ్చికపై నక్షత్రాల్లా మెరుస్తున్న అతిధుల మధ్యకు
నీ ఆనందపు తిరుగుళ్లలో ఆ ప్రదేశాన్ని చేరతావు
నేనున్న చోటుకు – బోర్లించిన ఖాళీ మధుపాత్ర ఉన్న చోటుకు!

★★★★★

Satya Sufi.

World Literature Series - 31

దువ్వూరి రామిరెడ్డి

విరచిత

పానశాల



THE TAVERN

Dr. Lanka Siva Rama Prasad


Satya Sufi

ఉమర్ ఖయ్యాం
(Omar Khayyam)

Omar Khayyám ; born **Ghiyath ad-Din Abu'l-Fath Umar ibn Ibrahim al-Khayyam Nishapuri** (18 May 1048–4 December 1131), was a Persian mathematician, astronomer, philosopher and poet, who is widely considered to be one of the most influential scientists of the middle ages. He wrote numerous treatises on mechanics, geography, mineralogy and astronomy.

The Rubáiyát of Omar Khayyám (Persian) is the title that Edward FitzGerald gave to his translation of a selection of poems, originally written in Persian and numbering about a thousand, attributed to Omar Khayyam (1048–1131), a mathematician, A ruba'i is a two-line stanza with two parts (or) per line, hence the word *rubáiyát* (derived from the Arabic language root for "four"), meaning "quatrains".

Rubai (Persian) is a poem, or verse of a poem, consisting of four lines. It refers specifically to a Persian quatrain, or its derivative form in English and other languages. The plural form of the word, *rubaiyat*, often anglicised as *rubaiyat*, is used for a collection of such quatrains. There are a number of possible rhyme schemes to the rubaiyat form, e.g. AABA, AAAA. In Persian verse, the ruba'i is usually written as a four-line (or two-couplet) poem, with rhymes at the middle and end of each line.

ఉమర్ ఖయ్యాం (ఒమర్ ఖయ్యాం–Omar Khayyam - Ghiyath ad din Abul Fat, Umar ibn Ibrahim al Khayyam Nishapuri) (18-5-1048 to 4-12-1131) పర్షియన్ గణిత శాస్త్రవేత్త, ఖగోళ శాస్త్రజ్ఞుడు, వేదాంతి, కవి.

మధ్యయుగంలో (5th to 15th Century) [రోమన్ సామ్రాజ్య పతనానంతరం (Antiquity, Medieval, Modern) నుంచి పునరుజ్జీవన (Renaissance) యుగం, Age of Discovery వరకు అయిదు, పదిహేను శతాబ్దాల మధ్య కాలం] శాస్త్ర

వికాసానికి పాటుపడినవాడిగా, ఇస్లామిక్ స్వర్ణయుగంలో ముఖ్యుడిగా పరిగణించబడినాడు. Mechanics, Geography, Mineralogy, Astronomy లలో అనేక సిద్ధాంత గ్రంథాలు వ్రాసి ప్రసిద్ధికెక్కినాడు.

ఒకప్పటి పర్షియా, నేటి ఈశాన్య ఇరాన్‌లోని నిషాపూర్‌లో జన్మించినాడు. సమర్‌ఖండ్‌లో (బాల్క్–ఆఫ్ఘనిస్తాన్) విద్యాభ్యాసానంతరం, 'బుఖారా'లో స్థిరపడినాడు.

రుబాయత్– (రుబాయె–దో బాతె, రెండు మాటలు, నాలుగు ముక్కలు). దాదాపు వేయి రుబాయతులను ఉమర్ ఖయ్యాం వ్రాసాడంటారు. రుబా అంటే నాల్గవవంతు. రుబాయి– నాలుగు ముక్కలు. Four Lines (Quartains). రుబాయిల సంకలనం రుబాయత్.

Thomas Hyde తొలుదొల్త వెలుగులోకి తెచ్చినా, Edward FitzGerald (1809–1883) అనువాదం ప్రపంచ ప్రసిద్ధికెక్కింది.

ఉమర్ ఖయ్యాంను కొందరు సూఫీ వేదాంతిగా, మహమ్మదు ప్రవక్త అనుయాయుడిగా భావిస్తే మరికొందరు అతడిని హేతువాదిగా తలపోసినారు. సూఫీ సంప్రదాయాన్ని అనుసరించి కవిత్వాన్ని వ్రాసిన వారిలో ఉమర్ ఖయ్యాం (1048–1131); ఫరీదుద్దీన్ అత్తర్ (1110–1221) (పక్షులసభ); జలాలుద్దీన్ రూమి (1207–1273) (మస్నవి) ముఖ్యులు.

Rubai

ఉమర్ ఖయ్యాం

దువ్వూరి రామిరెడ్డి



దువ్వూరి రామిరెడ్డి
(1895 - 1947)

'కవికోకిల' దువ్వూరి రామిరెడ్డి వ్యవసాయదారుల కుటుంబంలో నెల్లూరు పట్టణంలో జన్మించినాడు.

1918లో వనకుమారి, 1919లో కృషీవలుడుతో ప్రారంభమయిన రామిరెడ్డి కవితావైదుష్యం– 'పానశాల' – ఉమర్ ఖయ్యాం రుబాయత్‌లతో శిఖరాన్నంటింది. పానశాల (1935), పలితకేశము (1944), నలజారమ్మ, స్వతంత్ర రథం, అగ్ని ప్రవేశము అతడి ముఖ్య రచనలు. తన భార్య మరణానంతరం వ్రాసిన స్మృతిగీతం ఎంతో భావుకత కలిగినది.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అడుగుబెట్టి పాటలు, సంభాషణలు– (బాలాజి (1939)–సంభాషణలు, నలదౌత్యం (1939)–పాటలు) వ్రాసినాడు.

సంస్కృతం, అరబిక్ భాషల నుండి అనువాద రచనలు, ఖండ కావ్యాలు, 'హైదరాబాద్ పర్యటన' అనే యాత్రా గ్రంథాన్ని రచించినాడు.

ఆంధ్ర మహా పరిషత్, విజయవాడ వారు 1929లో దువ్వూరి రామిరెడ్డి గారికి 'కవికోకిల' అనే బిరుదునిచ్చి సత్కరించినారు. రామిరెడ్డి గారి రచనలలో 'పానశాల' ఎంతో ప్రసిద్ధికెక్కినది.

'అంతము లేని భువనమంత పురాతన పాంధశాల'– లాంటి పద్యాలు ఆనాడు ఆబాలగోపాలం నోటిలో ఆడుతుండేవి, నా చిన్ననాటి రోజుల్లో.

1927 సెప్టెంబరు నెలలో ప్రారంభించిన పానశాలలోని కొన్ని పద్యాలు 'భారతి' పత్రికలో ప్రచురింపబడినవి.

తాను చదివిన పుస్తకంలో 692 రుబాయీలున్నవని, ఎక్కువ పద్యాలలో ఒకేరకమైన భావముండుట చేత వాటిని తగ్గించి 125 పద్యాల సంపుటిగా, కొంత స్వతంత్ర భావవ్యక్తీకరణంతో ఆంధ్రీకరించానని దువ్వూరి రామిరెడ్డి గారు వ్రాసినారు.

తెలుగుందోటల పచ్చనీళ్ల నమురక్తిం బానశాల ప్రతి
ష్ఠలు గావించి ఖయాము కావ్యరస భాండంబుల్, గులాబీలు, బు
ల్బులి పిట్టల్, మధుపాన పాత్రికలు సొంపుల్ గొల్పు సాఖియు, భూ
తల నాకం బొనరింప నిల్పి రసికాంధ్ర ప్రీతి గావించితిన్

అని కవి దువ్వూరి రామిరెడ్డి గారు 10-8-1934 న పెమ్మారెడ్డిపాళెము నుండి ప్రకటించినారు.

Duvvuri Ramireddy (1895–1947) was an eminent Telugu poet. He was born in a farmers family in Nellore district of Andhra Pradesh. He won many laurels including the title *Kavikokila* in 1929 by the Andhra Maha Parishad, Vijayawada. RamiReddy wrote , Kandakavyas and also translated romantic poetry from Sanskrit and Arabic. Besides he provided Lyrics and Dialogues to Telugu films. He also wrote "Hyderabad Paryatana" in Telugu language.

Literary works

Duvvuri Ramireddy started his literary career with his 1918 poetry *Vanakumari*. *Krishivaludu* (*The Tiller of the Land*) followed it in 1919. His well known work *Paanasala* the translation of *The Rubáiyát of Omar Khayyám*, was published in 1935. His other works include *Palitakesamu* (1944), *Nalajaramma*, *Swatantra Radham* and *Agnipravesamu*. He also wrote and elegy on the death of his wife expressing his inconsolable grief.

Duvvuri has also worked in Telugu film industry as lyricist and dialogue writer. He provided dialogues to movies like *Balaji* (1939, remade 1960 as with dialogue by Aathreya). He also provided lyrics to 1939 movie *Nala Doutyamu*.

(Wiki Notes)

పానశాల

1

లెమ్మోయీ మదిరాతపస్వి, దిశలాలేఖ్యంబుగా మాఱెఁ; బా
త్రమ్ము\న్ నింపుము గోస్తనీరసమున\న్ రాగోదయశ్రీలు పైఁ
గ్రమ్మ\న్ జీవితభాజనంబు పరిపూర్ణంబౌటకు\న్ మున్నె; కా
లమ్మొనన్న రవంబు వింటి మధుశాల\న్ మొన్న లేఁబ్రొద్దున\న్.

2

అరుణుఁడు యామినీవిభవమంతయు గెల్చి జయాంకమట్లు క
ర్బుర రమణీయ కేతనముఁ బూర్వదిశం బయికెత్తె లెమ్ము; ని
ద్దురవిడి తమ్మిపూవులటు తొంగలిఱెప్పల నెత్తిచూడు; నీ
వెఱుఁగవొతొయ్యలీ చిరము నియ్యలఁగన్నులుమూయు కట్టడ\న్.

3

పారదమట్లు జీవితము పట్టిన నిల్వదు; శీఘ్రగామి; ద్రా
క్షారస మిమ్ము, తాపమునఁ గందెను చిత్తము; జాగరూక సం
చారము నిద్రదొలతు వశంబయి రూపఱు; యౌవనంపుటం
గారము నీటఁ జల్లవడు; గన్నుల నెత్తుము, లెమ్ము నెచ్చెలీ.

4

పొలములపూలగాలి వలపుల్ కలఁబోయుచువీచె; గాజు గి
న్నెలఁ జిఱుచేదుపానకమునింపుము; నశ్వరమైన ఈస్థితిం,
దెలియుమ యీక్షణం బెరవుదెచ్చిన నొమ్మని; జాఱఁబుచ్చినం
గలికి, మఱెప్పడిట్టితఱి క్రమ్మఱరాదు; నిజమ్ము; నమ్ము మా!

5

కనుగొమ్మా నినుబోలె రాగవతియై కాంతిల్లెఁ పూర్వాశ, మో
మున నీలాలక రేఖలొత్తుచు, నిశాభుక్తావశేషాసవం
బును సీసాలకు నింపి యొక్కసరకంబు\న్ ముంచియందిమ్ము; ద
క్కని యారేపటి మాటలేటి కనుభోగ్యంబైన నేఁడుండఁగ\న్.

THE TAVERN
(PANA SALA)

1

Surge, o vinum amans! Wake up, o wine lover! Come and fill the jar,
With grape wine; See! So Picturesque all directions near and far,
-" Time overtakes, before you fill the life-pot with desires of Amor "-
Said a voice, yesterday morning, in a wine-house, with door ajar.

2

As though Aurora won the fight over the star studded night
And hoisted her victory crimson flag in the direction East white,
Awake; lift your eyelids like the tender lovely lotuses bright
And you know, how a girl in love half-closes her eyes but slight.

3

Life is a quick stream of Mercury; you cannot hold it long in your hand,
Pour me a glass of your best wine; in turmoil is my mind; understand
Wakefulness dies conquered by rich sleep; the embers of youth demand
The waters of life; my dear, open your eyes and raise, in grace grand

4

Blown are the flower scented winds all over the fields, dear,
This state is transient; Fill the glasses with drink, sweet and bitter,
This moment is a rented tent, flees with the wind severe
Never comes back again; believe me this is the truth, wherever!

5

See! The bright East is gleaming white, on its face spread locks black,
Dear! Fill the bottles with the leftover drinks of yester night, quick
Draw me a glass of wine, why bother about tomorrow and its talk
When you have a rich today at hand, enjoy it in full tide and break.

6

తరుణార్కుండు సువర్ణవాగురులచేతం బాదుషాహా దివం
భర హర్మ్యోపరి గర్భగోళ శిఖరవ్రాతంబు బంధించె; వా
సర కైఖుస్రువు రక్తిమాసవము నాశాపాత్రఁ బూరించె; ని
త్తఱి ఘోషించె మునాదియెల్లరకుఁ బ్రాత:పానగూఢార్థముల్. 6

7

విరియు గులాబిపూలు తన ప్రేయసులొట మొగంబు లన్యలె
వ్వరుఁ గనరంచుఁ జిన్కు వలీపంపు ముసుంగుల దాచె మేఘుఁ; డా
విరిగొను కెంపుపానకము వేగమ గిన్నెలనింపు; జీవితాం
బరమున నొక్కతార గనుమూసెను లెమ్మనికూయుఁ బల్గులున్. 7

8

చేవల్ చచ్చిన కోరికల్ మరల నుజ్జీవింప నవ్యాబ్దశో
భావాల్లభ్యము వచ్చె; భోగులకు సేవ్యంబయ్యెఁ గుల్యాజల
స్రావంబుల్ వను; లొత్తెఁ గొమ్మలను మూసాశ్వేతహస్తప్రభల్;
ఈ విశ్వంభర క్రీస్తుమార్పులఁ బునర్భవించె నాఁ గాంతిలున్. 8

9

చెలియ, గులాబిమోముపయిఁ జిందె నుగాదిహిమాంబుశీకరం
బులు; ప్రమదాంబ్రి చిహ్నములు పొల్చె హృదంతర శాద్వలంబునం;
దలఁచెదవేల నిన్నటివెతల్; మఱి నేఁడు ముదంబుగూర్చ, ర
మ్మెలమిని బచ్చబైల సెలయేటితటాలఁ బచారు సేయగన్. 9

10

ఎఱుఁగవె కాలవల్లి మనయిద్దఱి మృత్యువు లల్లుఁగొయ్యగాఁ
బెరుగు; గుడారమౌను మనవేడ్కకు నీభువనంబు; జంటగాఁ
గరముల వారుణీభరిత కాంచనపాత్రిక లందికొన్న న
ద్దిర! మనచేతఁ జిక్కువడదే చిరకాలపుసత్య మంగనా! 10

6

Young sun with his golden threaded net captured tight
The mighty king's palace high towers and to have day light
Khusro filled the glass with red wine dazzling bright,
Thought everybody, in the light of morning bout delight.

7

All the blooming roses are my beloved ones, saying that, once
The jealous cloud poured screens of rain to hide their countenance
O dear! Fill the glass with bubbling ruby wine; one star since
Then closed its eyes in demise or surprise, in the sky of life, perchance

8

Long died desires born again, and the New Year bloom
Arrived in pomp; people revelled in rosewater drinks boom.
Like Moses white-hands the woods groomed their branches abloom,
In the direction of Christ, this earth got revived with light loom .

9

My beloved one! The new-year mist did settle over the rose face.
In the heart's sod, one can see the footsteps of an young lady grace
Why bother about the yesterday's pains, ride well today's joy race,
Come! Let us walk along the river banks and green fields at brace.

10

Know that this Time becomes our grave
This Universe is our tent to enjoy and rave
So let's hold the golden wine jars together, crave
To capture the ancient truth, my dear, and save!

11

చెలులను బంధుల\న్ మధుర శీధువు నామనితోఁట వీడి యూ
హలు నెగఁబ్రాకఁజాలని రహస్యపుఁ జోటికిఁ బోదువీవు; నేఁ
బలికెదఁ దెల్పరాని యొకభావము; సంధ్యలఁ దూలి రాలు పూ
వులు కృశియించుఁగాని విరఁబూయవుక్రమ్మఱి; నమ్ముమో సఖీ!

12

కాల మహర్నిశంబనెడు కత్తెరతో భవ దాయురంబర
శ్రీల హరించు; మోముపయిఁజిల్కును దుమ్ముదుమార; మేలోకో
జాలిపడంగ? నీక్షణము సంతసమందుము; నీవువోదు; వీ
రేలుఁ బవళ్లు మున్నటు చరించు నిరంతర మండలాకృతి\న్.

13

ఆమని లేఁతమబ్బులు ప్రియంబుగ రాగవతీకపోలముల్
తేమగిలంగఁ దుంపురిలు తియ్యనివేళల లేచిరమ్ము చా
నా, మధురాసవంబుఁ దమినానఁగ; నేఁడు విహారభూమి శో
భామయమైన యీగఱిక పచ్చగిలుంగద రేపు నీపయి\న్!

14

అల బహరాముగోరి మధువానిన సుందర భోగమందిరం
బుల మృగరాజు నేఁడు భయమున్విడి క్రుమ్మరు; జంబుకంబు పి
ల్లలఁగను; వన్యరాసభముల\న్ మృగయారతిఁ బట్టినట్టి భూ
తలపతి గోరి పట్టువడెఁ దానొకగోరి, నెఱుంగుదే చెలీ!

15

అయయో! యెందఱి మానవోత్తముల కంఠాంకూరముల్ ద్రుంచె ని
ర్దయమౌకాలము; యౌవనంబు, తనుసౌందర్యంబు లావణ్య, మ
వ్యయమై నిల్చునె? యెన్ని యెన్ని కసుగాయల్ రాలె నీనేల; నా
రయలేదో విరఁబూయకే యురలి వ్యర్థంబైన లేమొగ్గల\న్.

11

Why dear! Go to a secret place beyond the boundaries of imagination hues,
Leaving friends, relatives, wine drawn from the sweet sugarcane juice,
And the garden of spring; Let me tell you my thought; the flowers in the throes
Of twilight zone wilt but not bloom again, believe me, O my girl in deep blues!

12

Time, a scissors called day and night, cut your cloth of life sans emotion
Sprinkles dust and rubble on your face without a glint of compassion
So enjoy this moment; even you leave this world, nothing alters its motion
The cycle of day and night continue without any change or commotion.

13

The early clouds of spring when they touch the cheeks of the blue sky
Moistens them ruby red, Come hither dear, these sweet hours go fly;
Let my thirst quenched by the sweet wine, who knows this fabulous shy
Grassland looks green today, shall be shining morrow over me serene and dry.

14

Where once the great Bah-ram enjoyed his festivities and feast
There now roam fierce lions with fear least, vixen breeds its beast;
The king who hunted the wild elephants got hunted by the time priest
And sleeps in his tomb without pomp and measure of uncertain heist

15

Alas! How many mighty human necks were severed dozen a dime
By the unkind cut of the time prompt; youth, beauty, grace sublime
All spent force; how many fruits dropped dead during their prime?
How many flower buds did go waste, count, before their bloom time?

16

నీవూ నేనును తారతమ్య మిహమందేగాని భూగర్భ ర
త్నావాసంబున లేదు; దుర్జనుఁడు పుణ్యాత్ముండు భిక్షార్థియున్
శ్రీవల్లభ్య ధురంధరుండు నొకటే శ్రేణిన్ సుఖాసీనులై
యావిందున్ భుజియింతు; రంతఁ గనలేమా మృత్తికన్ భేదముల్.

17

కాలిడినంత గ్రుచ్చుకొనుకంటకముల్ ప్రియురాలిమోమునన్
వ్రేలిన ముద్దుముంగురులో! బిత్తరికన్బొమ లొనొయేమొ! రా
జాలయ భగ్నగోళశిఖరావళిఁ గన్నుల గట్టు నిష్టకా
మాలలు పూర్వభూభుజుల మస్తములొనో! వజీరు వ్రేళులో!

18

జలజల మంజులార్భటుల జాల్కొను నీ సెలయేటికోవలన్
మొలచిన లేతపచ్చికల మోటుగఁ గాలిడఁబోకు, దేవదూ
తల రుచిరాధర ప్రకృతిఁ దాల్చెనో! సుందర మందగామినీ
లలిత శరీరమృత్కణములం జిగిరించెనొ యేమొ కోమలీ!

19

పొలమున నేత్రపర్వముగఁ బూచిన రాగవతీ సుమంబు శో
భల విలసిల్లెఁ బూర్వనరపాలుర రక్తకణాలనుండి; యే
చెలియ నిగారపుం దళుకు చెక్కులనేలిన పుట్టుమచ్చపై
వెలసెనో నీలకాంత కనువిందొనరించును బూలరెమ్మలన్.

20

గతము గతంబె, యెన్నటికి కన్నులఁగట్టదు; సంశయాంధ సం
వృతము భవిష్యదర్థము; వివేకవతీ, యొక వర్తమానమే
సతత మవశ్యభోగ్యమగు సంపద; రమ్ము విషాదపాత్ర కీ
మతమునఁ దావులేదు; క్షణమాత్ర విహంపుము పానపాత్రికన్.

16

You and me the difference you find only in this world
Never in that nether world; saint and savage old
Beggar and big rich noble, sit in the same line untold
Eat the dust in that feast of no distinct clay, behold!

17

The locks that dance on her dazzling face, Are they the tacks incessant
That hurt the feet grace? Her eye brows why are they inconsistent?
The broken spherical towers, are they the heads of the kings' non content
Of the yester years or the marauding fingers of the vizier resilient?

18

The melodious rumblings of the streams that run in sway
Do not tread harsh on the light green grass of its banks clay
Nature donned the beautiful lips of angels in the flowers gay
The elegant tender slow moving earth particles reborn as them to play.

19

How beautiful and crimson the roses in this garden clothe
Might be some bleeding king was buried here underneath.
Those blue bells look gregarious and gorgeous breathe
Like the beauty spot on her radiant moon face bequeath.

20

Past is past, dear, cannot be seen by the mortal vision,
Future is uncertain and full of doubt and suspicion,
Present is the only choice to enjoy without derision,
No place here for melancholy, fill my glass, no interruption.

21

పాఱెడువాఁగు నీరమటు, పైఁబయి వీఁచు నెడారిగాలి నా
జాఱె మఱొక్కరోజు వరుస\న్ మనయిద్దఱి జీవితంబుల\న్;
ఊరుపు మేననుండువఱి కుమ్మలికంగొన, రూపహీనమై
యారయరాని 'రేపు' నకు, నంతమునొందిన 'నిన్న' కు\న్ సఖీ.

22

పరిశుష్కంబగు జీవనంబు రస సంపన్నంబు గావించు ని
ర్ఝర పానీయము వారుణీరసముఁ బాత్రన్నింపి యందిమ్మ యా
తురదీఱిం జవిగొందు; జీవితము వాతూలంబులో దివ్వె! చె
చ్చెఱఁ గానిమ్ము; గతించుఁబ్రాయమదిగో శీఘ్రంబుగం బ్రేయసీ.

23

సమశీతోష్ణత హాయినించె; సుఖసంస్పర్శంబుగ\న్ గంధవా
హము వీతెంచె; గులాబితోఁటపయి సాయంకాలచిత్రాబ్జముల్
ప్రమదాశ్రుల్ చిలికించె; బుల్బులియు 'నీరక్తాస్యముల్ ద్రాక్షసా
రమునం గెంపిలఁ జేయుఁ' డంచుఁ జవులూరంబల్కె రోజాలకు\న్.

24

నలుదిక్కుల్ కమనీయచంద్రికల సుస్నాతంబులై దోఁచెఁ; జి
త్తలతాంతంబును బూచె; ద్రాక్షరసపాత్రం జేతికందిమ్మ యో
లలనా, వింటిని కాలసూక్తి; ఫలమెల్లంగాల్చు నిర్భాతచం
చలయౌ మృత్యువు ధాన్యశాలకిపుడే సంధించె నంగారము\న్.

25

ఈమధుమాసశర్వరుల నిందుశిలా రమణీయవేదిఁ గాం
తామణిఁ గూడి రాగవతినా వహియింపుము పానపాత్ర నా
రామమునందు; నీ వెఱుఁగరాక లయింతు; వనాదికాల హిం
సా మలినప్రవృత్తి మధుసారమునం గడుగంగఁ జెల్లదే?

21

Like the flowing water in a stream, some dry wind in a desert
Another day passed without much ado in a row spurt into dirt
As long as life stays in our bodies, my consort, let us enjoy the concert
Why bother about the shapeless tomorrow and the dead yesterday's hurt?

22

This life is a lamp in the whirl-wind and perishes fast;
Hand over me, Quick! A glassful of that sweet wine blast
Enough for me to revive my sagging spirit in a desert vast;
It is the panacea for the withered life; it is my resort last,

23

It is delightful time; with pleasurable sweet scents of heaven
Descended with the evening winds upon the lovely rose garden
Rained tears of joy; the Bulbul bird sang to the roses in jubilation
About their rose lips as though reddened with pure red ruby wine

24

Moonlight filled the world in all directions, the beautiful mind vine
In full bloom rained smiles; Kindly hand over that flask of sweet wine;
O dear, I heard the timeless anecdote that death burns the entire fine
Fruits of labour, it has thrown the burning cinders into the stack of grain

25

In this bonbon season, in the palace of moonstone
Enjoy the time with your beloved with a glass of wine benign,
Time does pass away without your notice; the brutish nature of olden
Days does disintegrate, my dear, in the delight of relishing this sweet wine.

26

జిలిబిలి కమ్మగప్పరపుఁ జిన్నెల వెన్నెలగుత్తి తావులం
జిలుకుచుఁ జైత్రయామవతి చీరచెఱంగునఁ బూఁతపూచె; నె
చ్చెలి, యిటువంటికాలమిఁకఁ జిక్కదు; భోగ్యము మద్య; మెన్ని ల
క్షల సమ లీనిశాప్రియుఁడు కాంతిలునో మన గోరిమిట్టలఁన్.

27

జీవితసార్థవాహము విచిత్రగతిం బయనించు, నందులో
నీ వొకఱెప్పపాటయిన నెయ్యురతో సుఖముందువేని మో
దావహ మంతికన్నఁ గలదా? మధుపాత్రిక నందియిమ్ము సా
ఖీ, వివరించెదేల తిలకింపని రేపును? రేయి జాఱెడిఁన్.

28

యామినినొక్కపాత్ర మధువానెద; రెంటను భాగ్యవంతుఁడఁన్
నామతిముఁన్ వివేకమును నాలుగిటఁన్ విడియాకులిత్తు; నా
పై మది యుండిలేదను తపస్వి యవస్థ మునింగితేలి ద్రా
క్షామణి ముద్దుకూఁతురిని శయ్యకుఁ దార్చెద లేఁతవెన్నెలఁన్.

29

మనమునఁ దెల్వియున్నపుడు మాటువడుంబ్రమదంబు; మే నెఱుం
గనియటు కైపుసేయఁ దుదిఁ గాంచువివేకము; వీనిరెంటి మ
ధ్యను చెలువౌ నవస్థయె సుఖాస్పదజీవిత; మట్టి జీవితం
బునకు గులాముసై వెడలఁబుత్తు దినాలు ఖులాసగా సఖీ.

30

ప్రతిదినముం దలంచెదను రాత్రులయం దనుతాపమొంద; సం
తత మధుపాన భోగపరతఁన్ మఱునాఁటికి మార్చికొందు; నీ
వితముగ కొన్నినాళ్ళు కడవెళ్ళ వసంతమువచ్చె నిప్ప డా
తత సుమనోభరంబుఁ దలఁదాలిచి; నే వగపిల్లు టెట్లొకో!

26

Camphor's effervescence and its radiance did shine
On Silver flowers blooming bright on night's dress edges fine:
You won't get such a pleasurable timelessness, enjoy the solemn wine
Who knows when gleams on our graves mounds, the moonlight divine?

27

This life's caravan moves in strange unknown paths of lore
In that tedious journey, enough a wink of sleep, what happiness more
I need? Hand over me the flask of wine dear, to fill my thirst store
This night is past moving, why bother about that hidden morrow sore?

28

In this pleasant moonshine, give me a goblet of your intoxicating wine
I shall be the doubly fortunate one, offering divorce to my religion fine
And intelligence foursome, and shall bring the daughter of grape train
To my bed that denies her love on me like a mendicant divine, in vain;

29

When i am in my senses alert, a chance of hearing words harsh;
In total intoxication, my intellects get numb and perish
The intermediate state, the most pleasurable one i relish
To that life i am a slave and enjoy my days in high spirits, till finish.

30

Everyday i think about it and during nights i start repenting
This time i must put a stop to this continuous spree of drinking
But postpone it for the next day, thus passed many days, arrived spring,
Now everywhere roses bloom, seeing it how can i let grief coming?

31

తారాశుక్తులు రాల్చినట్టి జగిముత్యాలట్లు పూఁతేకులన్
జాఱున్ సన్నని మంచుతుంపురులు; వాసంతోదయశ్రీకిఁ గం
తారత్నం బనువైన నెచ్చెలిగ నుద్యానంబునం దోఁచె మి
త్రా, రారమ్మ సుఖింపు, మీయదను వ్యర్థంబైన రాదెన్నఁడున్.

32

విరులును పచ్చపూరి కనువిందొనరించి ముదంబుఁ గూర్చు ని
త్తఱిఁ, బరికింపు మందమును; తప్పక యింకొక నాలుగైదు వా
సరముల మంటిలోఁగలయు, సాఖి, సుమంబులఁ గోసికొమ్ము; బం
గరు సరకంబునన్ మదిరఁ గమ్మగ నానుము నిర్విచారతన్.

33

విరహ రహస్యవేదనలు వీడుఁ దమంతన రేపోమాపొ; నిన్
మఱవ దదృష్ట రేఖ; మధుమాసము; కాలముగూడివచ్చె; సుం
దరి హృదయానుసారిణి వనంబున నీకయి వేచియుండ నీ
తరుణమునన్ సుఖింపక వృథా పరచింతనలేల మర్త్యఁడా?

34

మన ప్రియజీవితంబు కుసుమంబుల పోలికఁ జంచలంబుగా
వునఁ బువులట్లు కాలమును బుత్తము నవ్వుల నాటపాటలన్;
గొనగొనఁబాఱు కాలువలకోవలఁ దియ్యని పానమాని జీ
వన భరణప్రయాస మొకప్రక్కకు రువ్వుదమోసి ప్రేయసీ.

35

కమ్మని పిల్ల తెమ్మెరల కౌగిళులం బులకించి వాసనల్
చిమ్ము గులాబి; బుల్బులి హసించుసుమంబుల రామణీయకం
బిమ్ముగఁ గ్రోలి మైమఱచు; నేలవిలంబము? పాత్రనింప రా
రమ్మ లతాంగి, యిద్దఱము రాలకపూర్వమె పూలపోలిక\న్.

31

As though the twinkling stars dropped many precious pearls as rain,
Dazzling dew drops did slide over the beautiful red rose petals fine;
To the early spring morning she looked like a maiden, in this garden;
Dear! Come near, enjoy the day, once gone, it won't come back again!

32

Vegetation bloomed in golden yellow giving pleasure to the onlookers; Hence
Enjoy their daintiness, for they wilt and drop into the dust in four, five days
Dear beloved, pluck those flowers and enjoy their exquisiteness and fragrance
Even in hell, you shall have no worries, if you get intoxicated in this wine brace.

33

The secret sufferings of separation shall go away today or tomorrow for sure
The line of fortune shall never overlook you; spring season is nearby; secure
Your beloved waiting there in the garden longing for you with her heart pure
Dear friend, go and celebrate, leave those vain thoughts at once and endure

34

Our dear life is that of a tender flower, so unpredictable
Let us spend the time in songs and revelry, of glee and noble
And drink the sweet waters of the boisterous streams of life able
O dear beloved, by throwing aside this burden of life on to a stable

35

Enjoying the embraces of the silly mellowing winds, the rose garden
Emanated its fragrance fair; the nectar drunk bulbul is quite in its den
Why delay? Come fill this glass to brim; let us drink to our joy, dear maiden
Before we both wither and drop to the dust like those flowers of life's burden.

36

ముదిరిన కెంపువన్నె మధుపూరము దప్ప మఱేమిగాని యీ
యదనున నంటబోఁకుడని హాయిగ బుల్బులిపాడుఁ; బూఁబోదల్
మృదుల సుమాధరంబులను మెల్లగ విచ్చి వచించు 'రండి, మా
సదనములందు విందులయి సంతసమొందుడు మూడునాళ్ళన\న్.

37

వలపుఁ బొలంతి, యీప్రకృతి వన్యపథంబులఁ బూలపండువుం
జలుప నుపక్రమించె; విరసంబగు శుష్క విరక్తిమార్గముల్
పలుకకు; మూఁడునాళ్ళ మురిపంబుగదా మనజీవితంబు; పా
యలువడి పాఱు నిర్ఝరమునంటిన పూఁబోదరిండ్లఁ జూచితే!

38

అసవపూర్ణమౌ కలశ, మామిషఖండము, వెన్నరొట్టె, ది
వ్యాసమరూప యౌవనగుణాలయ వీణియ మీటుచు\న్ దినా
యాసముఁ దీర్ప నిర్జనవనాంతర సీమల నబ్బెనేని వ
హ్వా! సులతాను భోగవిభవంబులఁ గోరెడిమూఢుఁడుండునే!

39

పచ్చబయళ్ళు, నేటిదరిపట్టులు, నొక్కక్షణంబు శ్రాంతియు\న్
అచ్చరవంటి నెచ్చెలి, రసాంకితకావ్యముఁ గెంపుపానకం
బిచ్చగ నామని\న్ దొరకెనేని మసీదులు గుళ్ళ దాస్యము\న్
మెచ్చక ముక్తులై సుఖముమీఱఁ జరింతురు జాగరూకులు\న్.

40

తలఁపున్ లౌకిక కార్యకల్పనల గంతవ్యంబు శూన్యత్వ; మీ
వు లయంబొందినట్లెయౌదు; వసువుల్ వోనాటకు\న్ మున్నె మం
జుల వల్లీనిలయంబులం జెలుల మోజుల్ దీర్చి ఖయ్యాయ, త
ల్లలనామండల భుక్తశేష రసము\న్ ధన్యుండవై గ్రోలుమా.

36

'Do not touch anything but the deep red ruby wine'-
Thus sang sweet, that nightingale in its tunes divine
The flowery shrub too with her tender flower lips spoken fine
'Come, enjoy the festivities for three days, in our homes, un-confine'-

37

Nature decided upon conducting a flower show in the intricate paths
Of these scintillating woods; so do not speak that insipid metaphysics;
Our lives are, after all a festival of three days, come, look at those bushes
With full of lovely flowers, living on the edge of the roaring streams, fearless;

38

A goblet full of glorious wine, a delectable piece of tender meat
A fine bread loaf buttered on both sides, a beautiful maiden sweet
Playing Indian harp melodiously is available, which idiot of street
Wishes for the luxuries of a king in this desolate jungle interior heat?

39

Green meadows, rustling streams, leisure moments, a heavenly born
Nymph like companion, a great book of lore, crimson ruby red wine,
If available at hand, people run off the slavery of temples and mosques fine,
Live happily ever after with awakened pleasures of life without any pain.

40

With these mundane activities you do gain nothing but nothing,
Before you lose all of your precious lives, satisfy the dribbling
Desires of your companions in these flowery subtle shrub housing
And enjoy the nectar remained in the blooming flowers of this spring.

41

వాదులుమాని నాసరస వారుణినానుము, దానితో మహా
మ్మోదు సమస్తరాజ్యరమ పోలదు! వేణువినోదగీతి దా
వీదు గళస్వనంబటుల విశ్వ రసోదయ హేతువయ్యె శా
తోదరి, నేఁటి సమ్మదము నోడకు రేపను జూదపాటలో\న్.

42

కను మెపుడో యకాండముగ. గాలము నీపయి దొమ్మిపోటు సే
యనిపుడే గులాబి జిగులారెడు ద్రాక్షరసమ్ము నానుమా;
తనువు నశించి దుమ్మగుట తథ్యము; నీవు పసిండిముద్దవా
జను లొకసారి పూడ్చి మఱుసారి నినుం బెకలించి యెత్తఁగ\న్

43

చెలియరో, నిన్ను నన్ను విరచించిన యప్పుడు సృష్టికర్త ముం
దల లిఖియించెనేమొ సురఁద్రావి సుఖింపఁగనాకు, హృత్తటం
బులు దెగిపాఱు ప్రేమరసపూరము గిన్నెలనింప నీకు; నా
శలు ఫలియింప మద్యకలశంబును నీవుఁ జిరంబు వెల్గుత\న్!

44

కొసరు నిర్ఝరంబు సురకాంతలు నాకమునందు నుందురం
చాసపడంగ నేల చెలియా? తొలిసంజల నీవు వోయు ద్రా
క్షాసవ మా నదీజలమునంతటి కన్నను దీపుగాదె! నీ
దాసులు పాదుషాలను వదంతియె చాలదె రూపుదెల్పఁగ\న్.

45

చానా, నీసరసాస్యబింబమునకు\న్ జమ్షీదుపాత్రంబు దీ
టౌనే? నీపదమార్గమందు మృతి పూర్ణాయుష్యలాభంబుకం
టే నేటొగద! కోటిబాలరవులే నీపాదరాగంబున\న్
స్నానంబాడ, మదీయజీవితము భాస్వద్ధామ మౌటబ్రమే!

41

Give up the arguments and grant me the glorious wine in abundance;
The entire kingdom of Mohammad comes no near to its magnificence;
The flute song of David enlightened the universe in pure bright essence,
Do not gamble away today's fun for the uncertain tomorrow's existence

42

Time without any reason attacks you unawares, my love!
Enjoy this intoxicating wine bubbling like ruby roses now;
This earthen vessel for sure decays into dust; not a gold lump to allow,
To be buried now and to be retrieved by people in later days somehow!

43

When God created us, He seemed to have written on our fore-heads up,
To me to be intoxicated by this great wine, O beloved! For you to fill this cup
With the wine waters of love flowing out of the broken banks of the sum up
Heart ponds; dear, hand over me the goblet drawn to the brim with grape pulp

44

Why crave for the unseen waters from the heavenly brook
Given by the celestial nymphs? The sweet grape wine you invoke
Into me in the early morning any day proves better! Hey, look!
The rumour says, your slaves are the kings of all corners and nook!

45

How can one compare your beautiful face to the crystal glass of Zamshed?
Treading on your path even the death transforms into full span of life ahead,
Millions of young Suns take bath in the radiance of your pink rose feet red,
This small life of mine shall glow vivid with the suffusion of your radiance shed!

46

వనిత, యనుంగు ముంగురులపైఁ జెయివైచితి నంచు నూరకే
కనలెదవేమొ; నాయెడఁద కట్టువడెన్ నెలవంక యుచ్చులం;
జెనఁటి తమాషకై యురులఁ జేయిడ; నా హృదయంబునేనొ కో
రినయటు బుజ్జగింప బెదరించెదవేల తుటారి చూపులన్.

47

అమృతరసాయనోష్ణ, స్ఫటికాసవపాత్రము నాకుమాఱు నీ
సుమరదనచ్ఛదంబున నసూయ రగుల్కొన ముద్దువెట్టెఁ; బం
తముమెయి దాని నెత్తురును ద్రావకయుండిన నను ఉమ్రఖ
య్యమ యని పిల్వఁబోకు, తగవౌనె పరాంగన మోవిముట్టఁగన్.

48

చెలియ, మనోహరప్రణయ శీతలతన్ సుఖియించు నామనం
బలమటతోఁ దపించు నకటా! భవదీయ వియోగకీలలన్;
దెలియదొ, సాఖియార్తులకు తియ్యని మందని; ప్రాణముల్ త్వదం
ఘ్రుల విడిపింతు; రమ్ము, బ్రదుకున్ నిలబట్టెద నిట్టియాసలన్.

49

వలపులదివ్వె, నీమృదుల పాద లతాంతము ముద్దుగొందు; న
న్యల మధురాధరంబులయినం దులఁదూగవు దానితోడ; రా
త్రుల సహవాసకామినయి రోసియు నిన్ గనలేక భగ్నవాం
ఛలఁ జివురించు లజ్జ పెలుచం బవలెల్లను బుత్తు దీనతన్.

50

చెలియరొ, నీవియోగమునఁ జిత్తము చీకి కృశించె; నీవు నే
వలనికిఁ బోయినన్ విడువఁ బయ్యెదకొంగు; నిరంతరంబు ని
న్వలచినవార లెందఱొ వనారిలి కూలిరి నీవు పోవ; నే
డెలమి దొలంక వచ్చితిని; ఎందఱు నీబలిపీఠిఁ జత్తురో!

46

You got angry and sulked that i touched your fore-locks soon
Why, my heart got caught in the sturdy net of that crescent moon
To retrieve my heart i just tried my best, calm, humble and no swoon
Instead of pitying me, why you scare me with your piercing looks of harpoon?

47

The crystal glass filled to the brim, with its ruby lips blaze
Gave me a kiss to inflame jealousy in your rosy face glaze
Call me not Omar Khayyam if I fail to drink its blood in rage
Don't i know that it is sin to touch any other woman even in craze?

48

My mind that enjoys the voluptuous coolness of love vine
It is now weeping in your separation, o dear maiden of wine!
You are the sweetest medicine to the travellers like me, i release mine
To live at your feet, come, save this tiny life in thirst, with hopes divine.

49

A lamp of love, your tender feet, roots of a vine, i would like to kiss,
Other girls' sweet lips cannot be compared to it in giving such bliss,
O dear, in nights, for a companion i look for you in vain and hiss,
With ruined hopes and in shame i spend my daytime in dire distress.

50

Longing for you my mind became week and fragile,
Whereever you go i determined to follow you agile,
Many a one loved you collapsed, with your exit awhile;
Again you returned, now, how many die at your altar febrile!

51

లలనా, కోమలమైన నీతనువు నేలన్ లీనమైపోయి య
వ్వల నానావిధ భాండభాండికల రూపంబెత్తుఁ; దత్త్వజ్ఞులీ
చల వృత్తంబును నమ్మఁబోరు; నిరయ స్వర్గానుసంధాన క
శ్మల చిత్తంబుఁ బురాతనాసవమునన్ స్నానంబు గావింపుమా.

52

అంతములేని యీభువనమంత పురాతనపాంథశాల; వి
శ్రాంతి గృహంబు; నందు నిరుసంజలు రంగుల వాకిళుల్; ధరా
క్రాంతులు పాదుషాలు బహరామ్ జమిపీడులు వేనవేలుగాఁ
గొంత సుఖించి పోయిరెటకో పెఱవారికిఁ జోటొసంగుచున్.

53

అంబరం బొక చిత్రగీతంబు; రవియు
దీపమున్ శెమ్మె, లోకంబు తెరపటంబు;
నీడబొమ్మలు మనుజులు; నిఖిలమునకుఁ
గాలచక్రంబు నిర్ణేత; గతి యనాది.

54

ఆదిమధ్యాంత రహితమై యలరుచుండు
కాలయవనిక భేదింపఁ గలమె మనము?
ఇటకు నెందుండివచ్చి నింకెటకుఁ బోవు
ప్రాణి యను ప్రశ్న కెవ్వాఁడు బదులు సెప్ప?

55

కానలేము కాలపు మర్మమేను నీవు;
ఆ జిలుగు వ్రాఁత చదువ సాధ్యంబె మనకు
తెరవెనుక నేను నీవను పొరపు గలదు;
ఆ విభేదము తెరయెత్త నంతరించు.

51

This tender beautiful body of yours becomes dust before long
And transform into diverse shaped pots and vessels of throng
Philosophers do not believe in this cycle, so, to let this mind come along
Bathe it in the ancient intoxicating ruby wine, to compose the heavenly song

52

An age old caravanserai is this infinite universe, a brilliant rest house
To that house both dawns are the gorgeous doors; kings, gentle and louse,
Emperors, Bahrams, Zamsheds in millions enjoyed their stay in no grouse
And left to unknown destinations, giving place to other sojourners to browse

53

The sky is a beautiful blue song; a bright lamp bridge
Is the Sun; this world is a screen picture; the shadows at edge
Are the human beings; the wheel of time is the gleaming judge
To all that exists; the movement is an ancient life energy sledge

54

How can you break the screen of Time, and
Which has no beginning, middle or end?
How life has come here, where it goes after this bend,
Who can answer this perennial question, none can comprehend?

55

We can never decipher its secret code,
The secret of Time is unrevealed on this road,
Behind the screen you and I may be diverse hoard
That difference disintegrates once the screen is lifted broad.

56

అణుజునై యెగిరితి రహస్యాంబరమునఁ;
బిన్న పెద్దల శుశ్రూషవేత్త నైతిఁ;
గాని, లోగుట్టూఁదెలుపు నొక్కనిని గనను;
మఱలివచ్చితిఁ బోయిన మార్గమందె.

57

సతముఁ దత్త్వవిచారంబు సలిపిసలిపి
మూలసూత్రంబు నెవరైన ముట్టినారె?
నేఁడు నిన్నట్లు; రేపును నేఁటియట్లు;
అందనిఫలంబు చేచాఁప నందుటెట్లు?

58

అఖిల శాస్త్ర పురాణ తత్త్వాబ్ధు లీఁది
పరమ విజ్ఞానదీపమౌ పండితుండు
కాళరాత్రిని మార్గంబు గానలేక
యల్ల మామూలుకథఁ జెప్పి యంతరించు!

58

జీవితంబెల్ల బహుశాస్త్ర సేవలందుఁ
గడపితి, రహస్యములు చాల గ్రాహ్యమయ్యె;
నిప్పుడు వివేకనేత్రంబు విప్పిచూడఁ
దెలిసికొంటి నాకేమియుఁ తెలియదంచు.

60

మనకు ముందేఁగినట్టి యా మాన్యులెల్లఁ
బ్రబల గర్వాంధ నిద్రాబద్ధులైరి;
నెలఁత, మధువాని నావల్ల నిజము వినుము;
వారు చెప్పిన చదువెల్ల వట్టి కల్ల!

56

Like a little bird i flew in to the undisclosed sky
Served small and big seers and sages gone by
But nobody seemed to know the inside secret, why?
So retreated my way, back to square one, again to try!

57

Spending the entire life in quest of truth and to preach,
The essential string, did anybody ever tried to touch?
Today is like yesterday, tomorrow just like today, so much
Then, how to get to the fruit that lies beyond one's reach?

58

The learned man and polymath, an expert in all sciences
The lamp of knowledge and a pundit in many lore and nuances
Finding no way in the pitch dark night, loses nerves and senses
Flees in fear hither and thither, finally drops his life and pretences

59

All my life i spent my time in deciphering the mystic keys
Of many sciences and i thought i understood the hills and valleys;
Satisfied, when i opened my eyes of knowledge, on the galleys
Of the world, to find that i know nothing plain about anything that rallies

60

All these gentlemen that preceded us ripe,
Lying still, in deep profound sleep gripe,
Dear girl, hear this from the drunkard of life pipe,
All their teachings are just hollow and trifle tripe!

61

నే నొక తత్త్వవేత్తనని నిందయొనర్చిరి కానివారు; నా
మానసవృత్తి వార లణుమాత్ర మెఱింగిన నట్టులందురే?
కాని, మఱేమి దేవుఁడెఱుఁగండె మనంబు; వ్యధాకులాయమౌ
ఈనిలయంబుఁ జేరితి; గ్రహింప నసాధ్యము జన్మమర్మముల్.

62

పూవుఁ జెక్కిళు లందంబు దావి రంగు
నిక్కునీటును గలదు వర్ణింపనేల;
బోధపడదేమొ యిహిక భోగశాల
సృష్టికర్త యిట్లేల చిత్రించె నన్ను?

63

ఏమి ప్రయోజనంబు గన నిష్టములేనిదె నన్నుఁ దెచ్చె; నిం
కేమి యశంబు గౌరవము హెచ్చును నా\న్ సమయింప; దైవలీ
లామహిమోన్నతి\న్ మదిఁదలంప నసాధ్యము; రాకపోకలే
లా? మన జీవితంబునకు లాభము కేవలజీవితంబెకా!

64

లలనరో, మున్ను నస్థితిజలంబున 'నే'నను విత్తునాటి, య
వ్వలఁ బరివేదనాగ్నిశిఖఁ బ్రాణము వోసెను; గాలిపోల్కిని
య్యిలసకలంబుఁ గ్రుమ్మరుదు; నెచ్చటిమృత్తికతోడఁ జేసెఁ గ్రం
తల కిరవైన యీతనువుఁ? దాఁకినఁ దప్పిన మన్ను దుమ్ముగు\న్.

65

ఇలకు రాకపోకల నాకు స్వేచ్ఛయున్న
రాకయుందును; వచ్చినఁ బోకయుందు;
వీలుపడునేని యీపాడునేలయందు
ఉనికిపుట్టువు చావులేకున్న మేలు.

61

They scorned me saying i am a dreamer- philosopher
If they knew an atom of my reeling mind's behaviour
They desist; now, arrived at this house of pain and labour,
God knows my mind, but, no human knows the secrets of life's ardour!

62

Why describe in detail the exquisiteness
-Of flowers and their rosy red cheeks loveliness?
Otherwise how wise miss this pleasure-house stylishness?
Then, why the Creator created me in this fashion passionless?

63

Expecting what, he brought me to this earth?
Disgusted with what, he wishes me to leave this berth?
Impossible to think about God's play; our arrivals and departures unearth
Nothing; the profit to this life is the life itself, the secret of death and birth.

64

Sowed a seed in the waters of non-existence as 'I'
To it gave life with the flame of compassion and kind eye
Then I roamed around like a restless wind and with what clay and dye
He made this pot prone for breakings, once dropped becomes dust and die!

65

If i were given a choice, I wouldn't believe
To come over here; if i come then i won't leave;
If that is possible on this stupid earth sleeve,
It is better to exist without birth or death as reprieve!

66

అయయో! మూలధనంబు హస్తగళితంబౌచుండె నానాఁటికిఁన్;
వ్యయమైపోయిరి మానవుల్ మరణశయ్యాసుప్తులై; తన్మృతా
లయ వృత్తాంత మెఱుంగ గోరి వయసెల్లఁన్ వేచుటేకాని యా
రయ లేనైతి దివంబునుం డిటకు యాత్రల్ సేయు దేశాటులఁన్.

67

తనచేఁత నొనర్చినట్టి యొకపాత్రఁన్ భగ్నముంజేయ నే
మనుజుండైనఁ దలంపఁ; డంగములు నిర్మాణంబు గావించి మో
హన రూపంబులు, మోవిఁదేనె యెదలో నత్యంతరాగంబుఁ గూ
ర్చినదేవుండు మఱేల యిట్లు నిజసృష్టింగూల్చు నున్మత్తుఁడై?

68

ధారుణినుండి యుచ్చశనిదాఁక కలట్టి కడింది చిక్కులం
బూరితిగా సడల్చితిని; మోసపుటక్కుల బందెగాను; దు
ర్వార నిరోధముల్ గడచివచ్చితి; నయ్యును, సాయశక్తులం
బోరి వదల్పకే విసిగిపోయితి మృత్యురహస్యబంధమునఁ.

69

మానవులైనవా రెపుడొ మ్రుందుట నిశ్చిత మౌట బాగదా
దైనను బల్ఖయైన సమమౌను; సితాసిత పక్షమధ్య యా
త్రా నియతిం జిరంబుగ సుధాకరుఁడునఁ మన మట్టిమీఁద ము
గ్ధానన సంచరించు; మధువానుము; మానుము తక్కుచింతలఁన్.

70

సమయపుఁ బాత్ర లోఁతుఁగన శక్యముగాదు; జగంబు దుర్జన
త్వముపయినూనియుండు మగువా, వగపేటికొ మద్యముండఁగఁన్
గుములకు వెల్లఁబోకు విషకుండిక మృత్యువుదెచ్చియాయఁ; గా
లముబడి నీవునేను సకలప్రజ యారుచిఁ జూడఁగా వలెఁన్.

66

Alas! The principle amount gone out of the hands steep
Expended are the men, lying on the death bed in profound sleep
Waited for ages to know the whereabouts of the house of death deep
But could not, from the sojourners of the day to the death-house heap

67

The pot-maker never wishes to destroy the vessel, baked with own hands
Then, God, after making this earthen body and limbs with subtle bonds
Exquisite shape and in his own image, nectar in lips and love in heart strands
Why He destroy his creation, like a madman breaking the pots on stands?

68

From Earth to Saturn i resolved the entire predicament
Became a prisoner to the wicked men with evil commitment
Came out victorious tearing down the barricades of confinement
But, tired in toto, to get out of the secret bonds of death's garment

69

It is said, men are destined to die, and it is the same flight
From Baghdad or Balki, Travelling between dark and light
We drop into the dust and the moon wanders smiling right
On our graves, so, stop worrying; fill the glass to the brim in delight

70

Impossible to fathom the depth of the vessel of Time, o dear, hearken!
On wickedness this world stands firm, no agony comes near to this tavern
Do not weep, moan, or cry when death offers you his darkest red wine
You, I and everyone must taste that in Time as it passes by with concern.

71

మరణభయంబు నాకు నణుమాత్రము లేదు; మదీయ జీవ సం
భరణభయంబె మిక్కుటము; ప్రాణము దైవము నొద్ద వడ్డి బే
హారమున కప్పకొంటి; ఋణమంతయు నిమ్మని తల్పు దట్టిన\న్
సరసర హేమనిష్కముల సంచులు ముందఱ విప్పిపోసెద\న్.

72

కాలము రోషసంకులవికారముఁ జూపకపూర్వమే సుహృ
త్పాళులఁ గూడిమాడి జరుపందగు వెన్నెల పానగోష్ఠి; చం
డాలయముండు ద్వారముకడ\న్ నిలుచుండినయప్డు ఱప్పపా
టాలము సేయునే? గుటికెఁడైన జలంబును ద్రావనిచ్చునే?

73

పరమొ గిరమ్మొ దానితలపై నొక దోసెఁడు మన్నుచల్లి సుం
దరి మెఱుగుంగపోలములు దాఁచిన ముద్దులు దొంగిలించి సం
బరముగ శీధువానము; నమాజులు పూజలుఁ జేయనేల? యె
వ్వరయిన వచ్చినారె మృతివాటిక కేఁగిన పూర్వయాత్రికుల్?

74

మాటికి మాటికిం దలిరిమాలి తలంతువు స్వర్గమంచు; న
చ్చోట నిలింపకామినులుఁ, జొక్కపుటాసవము\న్, గులాబిపూఁ
దోఁటలు నుండునన్న భ్రమతో మన కేటికొ యవ్వి యియ్యెడ\న్
నీటలఁ; జేతివెన్న విడి నేతికిఁబోదురు మూఢమానవుల్.

75

కొందఱు దేవకన్యకల కూటమి పండుగ యంద్రుగాని, నే
నందు మధూళి పానమె ప్రియంబని; తీరనియప్పబేర మిం
కెందుకు, ముందుచేతగ్రహియింపుమురొక్కముఁ, దూర్యరావమా
నందముఁ గొల్పు దవ్వుల వినంబడియుం; దడవేల మిత్రమా?

71

I do not have an iota of fear about death, How to get on
With this present life is my main concern; me left my life plan
With God, if he knocks my door and demands his money at dawn
I shall be happy to heap the gold dinars at his divine feet, well drawn

72

Well before Time gets angry and restless and rise
Better to have a moonlight party with wine and wise;
When death stands at the door, not a wink of time to apprise,
He allows not even a mouthful of water to drink or any exercise;

73

Boon or curse let that remain in the dust of this earth
O beautiful! Steal the kisses hidden in her rosy cheeks of mirth
And enjoy this sweet drink; no need of any rituals or prayers, all myth;
Dig me! Did any old traveller returned back from the garden of death?

74

Every time and every word you speak of heaven with high praise,
In the illusion of visiting celestial nymphs, ambrosia and paradise,
Don't you see, those are available at hand in this tavern in disguise?
Like fools, why search for ghee throwing out butter in hand, unwise?

75

Some say, the festival meeting of the celestial nymphs is a visual blend
But, I declare this intoxication with strong red ruby wine is the best find
Why bargain for the loan beyond means? Try with cash at your hand
The melodious music of far, reached you now, No tarrying! Dear friend!

76

ఎవఁడో భగ్నమనోరథుం డిహమునే హేయంబుగావించి భా
వ వినోదంబుగ నందనంబు, దివి, రంభాభోగ మూహించుకొ
న్న విధానంబగుపట్టు; బైళుల ఝరీనాదంబు, ప్రత్యూషవై
భవముల్ సంధ్యల రక్తికన్నఁ గలదే స్వర్గంబు యోచింపఁగన్?

77

అలవడ దస్తినాస్తుల యథార్థత, నాకము సత్యమన్న పె
ద్దలనుడి యొప్పకొన్నను, బదంపడి నమ్మకమేమి యందఱా
స్థలమున కేఁగువారలని? చచ్చిన నెవ్వరికెవ్వరో! వృథా
పలుకు లీకేల భూతలము స్వర్గమొనర్పుమ సాఖి, పాత్రిక\న్.

78

చకచకలాడు ద్రాక్షఫలసారము వేణురవంబు, గానము\న్
నికటమున\న్ నిలింపరమణీమణిఁ బోలిన యెమ్మెలాఁడి! నా
కిఁక మఱియేమిలోటు? సగమెత్తియు వ్రాలెడికన్నుదమ్ములు\న్
సకియ, జయింపనే సమయసంకటముల్ త్రుటిలోన వారెవా!

79

నాదు యశోవగుంఠనమునం గనుపట్టెను జిల్లుచీలికల్;
పైదలి, యైనఁగాని మధుపానము మానను బ్రాన ముండఁగ\న్;
ఆ దరిబేసు లాసవము నమ్మి మఱేమి యమూల్యవస్తు సం
పాదన సేయువారొ విసుమానము నొందుదు వారి చేఁతకు\న్.

80

నిరతముఁ బానమత్తులము, నీతులు గీతులుఁ దెల్పఁబూన కో
విరసుఁడ, పానపాత్ర నులివెచ్చని ద్రాక్షరసంబుదప్ప మా
సరసపు గోష్ఠి వేఱొక విచారములేదు, ప్రియాంగనా మనో
హర మధురాధరామృతము నానుటొ, యాసవ మానుటోగదా!

76

Some disgusted lover, thought this earth, a dungeon, in his trance
And dreamt, may be, a paradise where fair fairies frolic and dance;
But, the music in the meadows, and the magnificently splendid dawns,
We enjoy here every day, in which way, inferior to heaven, by any chance?

77

Neither i can say yes, nor can I say no, to a question about heaven
They say that everyone goes there after death but confirmation none,
Once death conquers who is who to whom! Why waste words of unproven?
Dear girl! Let this world transform into that mythical heaven by this tavern.

78

The wine that gurgles and splashes in the crystal glass
And the flute song that burgles the minds of the rank and class,
Both are with me, then what loss i incur, dear lass! In a moment less
Or more, with half open eyelids, i shall overcome the precious time loss .

79

Many holes and tears i found in my shredded hope
Even then i cannot stop the habit of drinking dope
Those dervishes believe in nothing except the wine lope
Amazing are their actions, no money but full merry slope

80

Day in day out i drink but preach no eddy correcting moral
And embrace the warmth of the glorious grape wine, no swirl
Either i savour the sweet nectar from the lips of my beloved girl
Or, get intoxicated with the foaming wine of this tavern twirl.

81

వారుణి నానుచుండఁ బ్రతిపక్షులు పల్కిరి: 'వద్దు ఛీ! మతా
చారవిరోధి పానకలశం' బని; యయ్యది సత్యమేని వ
హ్వారె! మతాపకృద్రుధిరపానముఁ జేసెద; ధర్మశత్రుసం
హారము శాస్త్రసమ్మతము నౌనని చెప్పరె పండితోత్తముల్!

82

త్రావము జాహిదీలమని దంబము గొట్టెదవేల? యంతక
న్నా విపరీతకృత్యము లొనర్తువు నిత్యము; మాయవేషముల్
భావములోని కల్మషముఁ బాపునె? మానవసంఘ రక్తముం
ద్రావెదవీవు; ద్రాక్షఫలరక్తము మాకు రుచించు నెప్పుడున్.

83

చిరిగిన బొంతలం దొడిగి సిద్ధుల మంచవివేకలోకమున్
మొఱఁగి చరించు దుర్జనుల మోసముకంటెను మేలుగాదె యో
గురువర, కామినీ ప్రణయ గోష్ఠుల నాసవసేవ; త్రావినన్
నిరయము దప్పదన్న, మఱి నీ సురలోకము పాడుగాదొకో?

84

గురువ, సలాము, దైవమునకున్ మము వీడుము; మీకు మౌనమే
పరమహితంబు; అజ్ఞతను బల్కక యుండినఁ జాలు; మేము గ్రు
మ్మరునది సత్పథంబు గనుమా, నయనార్తుఁడవౌట దారి వ
క్కరముగఁదోఁచుఁ; గన్నులకు కాటుకవెట్టుము, చూపుమేలగున్.

85

తెఱవ కడాని ఱొమ్మెఱుదిండున మే నరమోపి పూవుఁజ
ప్పరములఁ గూరుచుండి మధుపాన వినోద విపంచికా రవ
స్ఫురిత ముదాత్ములైనచె రుచుల్ వచియింపఁగవచ్చుఁగాని, నే
ర్చిరె యలరెంటికిం జెడిన రేవళు లందు మజా నెఱుంగఁగన్.

81

Drinking wine without blinking, said mine enemies in a fit
-'Ah! Don't touch the wine goblet used by that heretic nitwit!'
I say, i shall drink the blood of those idiots, who tried to frame me in it
An accepted norm it is, to kill the wicked, and, to protect the just, a way bit!

82

When offered this divine wine, you boast that –'drinking is a sin
And never indulged in that one-', committing cruel deeds everyday in
And day out far worse; Do sham attires remove the stains of falsehood din?
You drink the blood of mankind; i savour this blood red grape wine in this inn.

83

Covering the body with tattered rags, claiming themselves as dervishes
Some wicked people deceive men of their money and matters; me relishes
This foaming wine, but desist deceit; sir! If enjoying the services and wishes
Of wine and women is a sin, then why crave for the far placed paradise rushes?

84

Dear Sir! For God's sake leave us here; for you silence is golden;
Just do not speak your mind; we are on the right path well trodden
Your vision is at fault that's why you see the way as crooked one
Apply collyrium to your eyes; you and your looks do better then.

85

To sit in style and rest on the soft beds and pillows of flowers
And to enjoy the warmth of bubbling wine and wild talk, the lovers
Of tavern arrive here; but, because it is on the way if somebody hovers
And speak morals they shall be neither here nor there and lose their covers.

86

కనుఁగొను శబ్దరూపరస గంధములన్ సుఖమైనస్పర్శ మో
హనమగు నీప్రపంచము ననంతముగా సృజియించి ధాత చే
సెనె శిలతోడ మానవుని చిత్తము? సద్ధృదయంబు లేనిచో
జనులఁ బరస్పరప్రణయ సఖ్యము మందున కైనఁ జిక్కునె?

87

కలపయు మట్టి ఱాల నిడి కట్టిన దేవళమందు నీకు నే
ఫలము లభించు? ప్రేమరస భావయుతుండవయేని కామినిన్
వలవుము; ప్రాణహీనమగు బండలు వేయిటికన్న శ్రేష్ఠమై
యలరుఁగదా మనుష్యహృదయంబు ప్రతిప్రణయానురక్తులన్.

88

దేవ, నీవులేని గుడిఁ బ్రార్థించుకంటెఁ
బానశాలను సత్యంబు పలుక మేలు;
సృష్టి కాద్యంతములు నీవె; స్రష్టవీవె;
పాలముంచ నీటను ముంచఁ బ్రభువు నీవె.

89

కొందఱు ధర్ము మున్ మతముఁగూర్చి నిరంతము చింతసేయ నిం
కెందఱో సత్యసంశయము లేర్పఱుపం దలదిమ్మ గాంచ, నా
సందున మాటువీడి "యిఁకఁ జాలును లెండు వెడంగులార, మీ
కందును నిందు లేదు పథ" మంచు మునాది వచించువారికిన్.

90

మునుపు మసీదువాకిటను ముచ్చెలు దొంగిలిపోతిఁ; బ్రాతవై
చినిఁగెను; నేఁడునున్ మరలఁ జెప్పలకోసము వచ్చినాఁడ; నె
మ్మనము సెడంగ నియ్యెడ నమాజొనరింపఁగరాను; నీవు చ
చ్చినయెడ వీడిపోయెదవు చెప్పులువోలె నమాజు సైతమున్.

86

Sound, sight, taste, smell and touch with these entire five senses trove
The creator marvellously built this infinite world and then what drove
Him to sculpt the mind of man with a hard rock? A fool too cannot crave
Without a congenial heart, to enjoy the sweetness and amity of mutual love

87

In the temple of clay, wood and stones, what would you gain?
If you have a tender heart, fall in love with a beautiful maiden!
Instead of lifeless stones thousand lying still, a spirited well spoken
Heart is better anytime, any place that exudes love and affection!

88

O God! Instead of praying in a temple where you exist not,
It is better to bray truth in a house of wine or a tavern spot;
You are the beginning and the end; you are the creator hot,
You are the fate, you are the Lord of life and death and what not?

89

Some pass time with endless talks of religion, law and youth
Some with infinite doubts inundate their lives in vain couth
Some leave in between with disgust like a confused sleuth
Never have they found the way that guides them to the house of truth.

90

Last time i entered a mosque to steal a pair of shoes
They became old and useless; i returned once more that shows
Not my reverence to God, or to pacify my agitating mind or woes;
When you die, you too leave prayers like shoes and move into shadows.

91

సలలితగోస్తనీ ఫలరసంబునుగ్రోలెడువారు, దేవళం
బుల నిశియెల్లఁ బ్రార్థనలఁ బుచ్చెడువారు; జలప్రవాహవీ
చులఁబడి మున్గినారు; పొడిచోటి కొకండును జేరఁ; డొక్కఁడే
యలరుఁ బ్రబుద్ధుఁడై; మిగతయందఱు మత్తులు పెద్దనిద్దుర\న్.

92

మితిసెడ, సృష్టివేళ్ఁ దనుమ్మత్తిక నెవ్వఁడు మేళవించె; జీ
విత సిచయంబునం బడుగుపేకల నున్నియుఁ బట్టుగల్పె; దు
ష్కృతులను బుణ్యకార్యములఁ జేయ లిఖించెను నొట్ట, వాఁడె మ
త్కృతులకు మూలకారణము, కీడును మేలును వాని సేఁతలే.

93

పాపముఁ జేసితంచుఁ దలఁపం బనియేమి ఖయామ? దుఃఖ సం
తాపము నిష్ఫలంబగు; వృథా వగపిల్లుట మాను; మెవ్వరుం
బాపము సేయకున్నఁ దన మన్నన యెందుకు? కల్మషాత్ములన్
'రేపు' క్షమించుఁ; బాపము హరించును దైవము; సంతసింపుమా.

94

ఎవ్వఁడు తప్పసేయఁ; డిల నెట్టుల జీవిక సాగుఁ జేయఁడేన్;
అవ్వలఁబాపి వీఁడనుచు నక్రమశిక్ష విధింతువయ్య! యీ
రవ్వయు రచ్చయేల యపరాధుల మిద్దఱ మౌట; నీకు నా
కెవ్విధమైన భేదము రహించునో కాస్త వచింపు మీశ్వరా?

95

మును నే నస్థితి నిద్రనుండ నిలకుం బోఁదోలి దుఃఖంబులం,
దను సౌఖ్యంబుల నందఁజేసి మరలం దర్జించు వౌరౌర! పా
పిని శిక్షింతు వటంచు; నీచతురత\న్ వేనోళ్ళఁ గీర్తింతు రీ
వినయార్తుల్; మఱి శిక్షకర్తుఁడవు నీవేకావె లోకేశ్వరా?

91

Those that enjoy the delicious bubbling red grape juice,
And those that pray the gods in temples with much prejudice,
All swept away in the floods of time, none reached the dry lands or ice,
Except one, all drowned in the waters of big sleep forever, wise or vice.

92

Who is that potter that mixed the clay and ash to make this pot of broth?
Who is that weaver that put the warp and weft in place to weave this cloth?
Who is that scribe that scribbled the good and bad on my forehead swath?
He is the perpetrator for all my doings, good or evil, all his mercy and wrath!

93

Why worry, O Khayyam! Having done a sin and repenting later!
No use of that remorse; stop crying over the spilled wine and water!
If nobody does a sin what is the use of His mercy, He forgives all, no matter!
God is compassionate; He exonerates all your sins; be happy and go chatter!

94

Show me one who doesn't commit sin or mistake?
O God! Once i come there you punish me for whose sake?
Why all this sound and fury? Are we both not the offenders of this bake?
Show me the difference between you and me, Am I not your remake?

95

When i was in deep sleep, you left me on this earth bay.
Sanctioned me pleasures in my grief and again you say-
'I punish you for your sins'; this strategy of yours, Palatable in no way
To us who crave thy divine mercy; are you not punishable for your play?

96

కరుణావార్ధివి నీవు, నే నిఁకను దుష్కర్మంబు వర్జించి ని
ర్భరవైరాగ్యముఁ బూన నీవు కృపఁజూపంబాత్రులెవ్వారు? నీ
బిరుదున్ నిల్పుట కే నొనర్చితిని నిర్భీతిన్ సమస్తాఘముల్;
సరకం బంటకయున్న వీలగునె పశ్చాత్తాపముం బొందఁగన్.

97

నీవు కృపాంబురాశివిఁట! నిక్కమయేని ఇరాముతోఁటకుం
బోవఁగనీక పాపిజనమున్ మరలించుటయేల? భక్తులం
గావఁగ వత్తువేని కృపగాదది, బేహర; మింద నున్న మీ
యాపుల కన్నఁ, బాల్వలయునా పసిపాప కటన్న సామెతౌ!

98

అంబరు ముంగురుల్ నొసలి యంచుల వ్రేలఁగఁ జూచినంత మో
హం బెసకొల్పు కోమల లతాంగినిఁ గల్పనచేసి నీకు న్యా
యంబె మఱవ్వరున్ మొగమునారయరాదని యాజ్ఞవెట్టఁ; బూ
పంబును చేతికిచ్చి తినవద్దని చెప్పట యేల దైవమా?

99

మనుజుని వారుణిం బ్రణయమాధురి సుందరిఁ జేసి భూమినం
దనమున కంపినాఁడవు; మనంబగుఁ బ్రేరక మెల్లకర్మకున్;
వెనుక నదేల మాతలను వేసెద వీ యపదూఱు? నీవె శా
సన మపరాధియున్ మఱి విచారణకర్తయు; చిత్రమీశ్వరా?

100

అలరె విమర్శనంబు! కననయ్యె వివేకము; సర్వశాస్త్రముల్
దెలిసిన పండితోత్తములనే నిఱుపేదలఁ జేసినాఁడ; వం
జలిని ప్రసాదమై పిడుగు జాఱును భక్తుల; కింతయేల? దు
ష్టులకు సుఖంబు సంపదలు చొప్పడు, నింపగునీకుఁ బాపముల్.

96

Most compassionate and merciful you are; O God! if i depart
From my vices and misdeeds, who will be there to look up and impart
Your kindness! I committed all these sins to prove the unsurpassed part
That you are sympathetic; is repentance not enough to avoid that hell-mart?

97

If what they pronounce is true, you are the most compassionate one,
Then, why do you turn away people from the Hiram's pleasure garden?
If you come only to rescue your devotees, that is not mercy; if asks someone
Does your infant need milk, more than your cows, what to say to that one?

98

Dazzling, dark curls dangling over her beautiful forehead
The maiden, most mesmerizing and voluptuous one, you created,
Is it fair to pass strictures to look at her visage, as a crime to be punished?
It is as good as offering child sweets and not allowing him to eat wide-eyed!

99

You made this human enamoured by this brilliant wine and conveyed
Him to this earth's paradise; all the stimulants are here to draw and shed
This fragile mind; Then you say you have to answer with your head
You are the law and law-breaker; judge and reprobate; o God, go ahead!

100

Criticism excelled, wisdom was visible, and you made the world dim
Of the masters of all sciences and books to wither in poverty brim;
To the devotees, in their folded hands, the lightning slides fast and grim,
Why you sanction riches to the wicked people? The sin is yours to trim.

101

నెలఁతా, దేవునికట్లు నాకును జగన్నిర్మాణమర్మక్రియల్
గలవే\న్, దుర్విషమప్రచారి యగు లోకంబు\న్ యథేచ్ఛామతిం
జెలువంబొనటు సంస్కరించి నవసృష్టింగూర్తు సన్మార్గవ
ర్తులు ప్రాజ్ఞుల్ భువి సర్వసంపదల సంతోషంబుగ\న్ వర్ధిల\న్.

102

ఈ విషవ్యక్తలోకమును నింకొకరీతిఁ బున: సృజింపుమం
చే వినతి\న్ వచింతు; నది యిష్టమయేని రచించు చెచ్చెర\న్;
దేవ, మదీయ నామమును దెప్పనఁ బట్టికఁ గొట్టివేతువో,
నావయసు\న్ శతాధిక మన\న్ సవరింతువొ చూడఁగావల\న్.

103

కోరిక లన్నియు గుడుపుగూరవు, సౌఖ్యము దు:ఖమెప్ప డం
గూరురసంబుఁ జేఁదటులు గూడియెయుండు, గులాబి కంటకాం
కూరము లంటియుంట మనకుం బరివర్జ్యమె? అంపకోఁతలం
జీరికలొట దువ్వెనయుఁ జేకొను జవ్వని తావిముంగురుల్.

104

ధనము నలక్ష్యభావమునఁ దత్త్వవిదుండు నుపేక్షచేసినం
తినగతిలేని పేదలకు, దివ్యవనంబగు నిజ్జగంబు బం
ధనమగు; పైఁడిసంచుల మదంబున విప్పి గులాబి నవ్వఁ గం
బనవును నీలకాంత వని బాఱలుచాఁపుచు నుత్తచేతుల\న్.

105

కనుల హిమాంబుబాష్పములుగాఁబవచించె గులాబి, ముద్దు మో
మును నగునోయగంబుఁ దలపోయక, నన్ను సుగంధకారి కాఁ
చునకట యన్న, బుల్బులియు, సుందరి, సామెతవింటె; నేఁడువిం
దును నొకయేఁడుకుందు; విధిదుష్టమవార్యమటంచుఁ బల్కెడి\న్.

101

Dear girl! If i too have the power of creating this world like Divinity
I wish to reform this sinful, evil propagating, cruel humanity
Into a more civilised society, where kind, compassionate, amity
Natured people live happily ever after in peace and prosperity;

102

Do you wish to recreate this world-tree of poisonous nature?
Do it quickly accepting my proposal of reorganizing its culture!
If you wish to strike my name off from that list, or structure,
Do it, or increase my life-span for hundred years, let me see the picture!

103

All our desires are a mixture of happiness and grief
The most sweet grape juice shall has its sourness brief
The gracious red roses have thorns but to possess those grants relief
The comb suffers cuts by the saw but excels in the hair locks of a lady chief ;

104

If the rich men doesn't hoard money and distribute
This world shall be a paradise to the poor and destitute
When roses open their sacks of gold, whole forest of bluebells pay tribute
Of smiles in jubilation, stretching their arms widespread, in joy contribute;

105

The shy shining rose said with tears rolling on her cheeks late,
'Not caring for my beauty they enquire about the fragrance crate'-;
'Now a feast, tomorrow all waste, it is the handiwork of the fate'-,
Said nightingale in its most mellifluous note, sorrowful but great.

106

కాలశరాసనోత్పతితకాండము తీక్ష్ణము; తచ్ఛిలీముఖ
జ్వాలల మాడకే మనుము; వాడనిపుంటను చౌడుఁ జల్లు దు
ష్కాలము నీకు నోటఁ బులకండము బాదముఁ బెట్టవచ్చినన్
నాలుకఁ జాఁపఁబోకు మొకనాఁడయినన్, విషదిగ్ధ మద్దియున్.

107

విధి నిబద్ధములైవచ్చు వెడలిపోవు
నఖిల సుఖదుఃఖములు నీ కయాచితముగ;
జడియ బోకు రుస్తుముజాలు శత్రుఁడైన,
తాయి సఖుఁడైన విందులఁ దలఁపఁబోకు.

108

రెండుదినముల కొకతూరి యెండురొట్టె
బోసిముంతెఁడు చలినీళ్ళు పుట్టునేని
ఏల నినుఁబోలువానికిఁ గేలుమోడ్వ?
నొకనికి గులామవై యెందుకూడిగింప?

109

విషము నమృతంపు మసిబుడ్డ విధి కలంబు
ముంచి లోకుల నుదుట లిఖించు మొదటఁ;
గరఁగ దఱుఁబేద కన్నీటి కాల్వనదియుఁ,
బరమభక్తుని యనుతాప వహ్నిఁ జెడదు.

110

కాన నెదిప్రాప్తమైనను గారవించు,
వలయు వలదని యేర్పఱుపంగ లేవు;
అంబరంబును నీకు సహాయపడదు,
తానె తలక్రిందుగా వ్రేలుఁ; దడవు నిలదు.

106

Very hot and fierce that arrow from the bow of time
Save yourself from the flames of its stony arrow heads prime
Fate spoils the fertile land by spilling sand and stone of lime
In bad times even the almond sweet becomes lethal food slime

107

Under the control of Fate, without your appeal
Sorrows and pleasures come and go no big deal,
Even your enemy is Rustum don't get nervous and weal
Even he is a friend of Tai don't indulge in feasts and meal.

108

A little dry bread once in two days to quench
The hunger and a pot full of cool water to drench
The thirst is fair enough; why bow your hands to any crunch
And why work like a slave in somebody's land or trench?

109

In the ink-bottles of poison and ambrosial property
Fate dips its pen and scribbles on one's fore-head moiety.
Neither can it be washed off by the tears of poverty
Nor by the repentance of a great devotee in piety.

110

Accept whatever comes to you with humility
You cannot decide about what comes to you as felicity,
Or misery; Even the sky cannot help you in futility
It is hanging upside down itself, in its facility.

111

ఇల చదరంగ; మందు జనులెల్లరు పావు, లహస్సులున్ నిశల్
తెలుపును నల్పగళ్ళు; కదలించును రాజును బంటుఁ దక్కు పా
వుల విధియాటకాఁడు; పలుపోకలఁ ద్రిప్పను గళ్ళుమార్చు, న
వ్వల నొకటొక్కటిం జదిపివైచు నగాధ సమాధిపేటికన్.

112

జ్ఞానపటాలయమ్ము నొడికమ్మగఁ గుట్టు ఖ్యామ నేఁడు దు:
ఖానలదగ్ధుఁడయ్యె, యముఁడున్ బెనుకత్తెర జీవితంపు బి
ట్టూను గుడారుమోకుఁ దెగనొత్తెఁ; బ్రపంచపుసంతలోన దు
గ్గానికి నమ్మె నిన్నుఁ బలుగాకిదలాలి విధాయి, యయ్యయో!

113

మనమున కెక్కినట్టి యభిమానులు మిత్రులుఁ జెల్లినారు; యౌ
వన మధుమాసముం గుసుమభారము రాలిచిపోయె; జీవితం
బను సరకంబునందు నడుగంటె మధూళియు; నేదినంబు వ
చ్చెనొ మఱియెప్పుడేఁగెనొ దిసింపదు హర్షవిహంగమిప్పుడున్.

114

పూవులకారు రాకలకుఁ బోయెడిసీతులకున్ రసోజ్జ్వల
జ్జీవిత కావ్య పత్రములఁ జెచ్చెఱఁద్రిప్పితి; శోకసర్వద
ష్టావిలమౌ హృదంతరము నాసవమున్ ప్రతియోగమొక్కటే
కావ సమర్థ; మింక ముదికాయము లేఁతగిలంగఁ ద్రావెదున్.

115

విమల మనంబుతోడ మధువిక్రయశాలకుఁ బోతి నిన్నరే
యి; మధురవాణి, సాఖి, హృదయేశ్వరి పాత్రిక నింపితెచ్చి త్రా
వు మనిన వద్దటంచు సరిపుచ్చితిఁ; గ్రమ్మఱ "నాదుప్రేమపై
రమణుఁడ, యానవెట్టితిని, ర" మ్మనఁ దెమ్మని యానతిన్ బలే!

111

Everyone is a pawn on this chess-board here; Days and
Nights are the white and black squares; even the king of land
Is moved like a servant from square to square; fate is the player around;
Later kills one by one and throws them in the deep burial box underground.

112

Khayyam who makes tents with the cloth of wisdom
Today got burnt in the flames of misery and grief kingdom;
Death with his big scissors cut the main rope of the tent and freedom;
It sold you for a meagre cent in the world market to the cruel fate at random.

113

Friends and companions are not here anymore, the spell
Of youthful spring gone shaking down the flowers from the dell;
Life became drab; wine too touched the bottom; not aware well
Of the coming and going of the day; hushed is the bird of joy in this swell.

114

To the morals that leave the arena during spring flower bloom
I did handover the leaves of my splendid life's book in an arcane gloom
Now my heart is bitten by the serpent of grief; to revive it i need a boom
Of this great medicine of wine, to renovate this aged body to youthful groom.

115

Yesterday night in a peaceful mind I visited the tavern
My beloved wine girl brought me a jarful of splendid wine
i said no, in a plaintive mood and tone; and left the decision
On that adored Lord, to order or not to order is the question.

116

ఆసవ కుండికం బెదవులానఁగఁ బట్టినయప్డు దీర్ఘ ని
శ్వాసముతో వచించెఁ దనసంగతి; "నాకును నీకుఁ బోలె రో
జా సుమనోరథంబు వికసన్నవహాసము లుండె; జీవముం
బాసిన మానవుల్ మగిడివత్తురె? వీడకు నాదు సఖ్యము\న్."

117

ఆకూజాయును నన్నుఁబోలె ప్రణయవ్యామోహముంజెంది కాం
తాకమ్రాలక శృంఖలావలయ బద్ధంబయ్యెఁ గాఁబోలు ము\న్;
నాకుందోఁచుఁ దదీయకంధరను లగ్నంబైన చేకొండె యో
షాకంఠ ప్రమదోపగూహనమున\న్ సంసక్తమంచు\న్ సఖీ.

118

నిన్నటిరోజు కుమ్మరిని నేఁగనుఁగొంటి బజారువీథిలో
మన్నొక ముద్దఁజేసి మడమం జెడఁద్రొక్కుచునుండ, వానితోఁ
దిన్నగ మందలించె నది దీనత "మెల్లఁగ నల్లఁ ద్రొక్కుమో
యన్న, యెఱుంగవే నను? నొకప్పుడు నీవలె నందగాఁడనే!"

119

మానగదోయి, యెందనుక మానవమృత్తికఁ దెచ్చి ముంతలు\న్
బానలుఁజేసెదీవు మఱవందగ దందఱు నట్లయౌట; య
జ్ఞానముచే నిజంబెఱుఁగఁ జాలవు; నేనుగ్రహించితి\న్; ఫరీ
దూను శిరంబుఁ గాంచుమ యదో! దరిబేసి కరంబు దగ్గఱు\న్.

120

పొలుపుగ మాటనేర్చినవి మూగవి కుండలురెండువేలు లో
పల నొకమూలనుండి యిటువల్కె ననుంగని "కుంభకారులు\న్
విలిచినవారు, మమ్ముఁ బురవీథులనమ్మిన వారలేరి? యే
తలమున కేఁగినారలు? వదంతి యెదేనియు విన్నఁ దెల్పుమా."

116

With a deep sigh, touching tenderly the brim of the goblet
To my lips she said about her situation; like you in the chalet
i was happy and all smiles of roses in full bloom, that is past, let
It go! If you lose life will it come back? Dear, leave not my amity mallet.

117

Might be the goblet too; fell in deep love with her, taking chances
And got detained by the manacles of that brilliant maiden's glances
That got concentrated at the neck of that wine jar carved with lances
And joined the neck of her with hidden joy like me looking for romances;

118

I found a renowned potter yesterday in the market street kneading
The soft clay and pounding the earthen mass with his feet smothering
And squeezing; It said to him in its plaintive voice-'be gentle, O sibling,
Don't you know me? Just like you, I was once so handsome and ravishing;

119

How long do you wish to continue this business of bringing the clay
Mixed with human traces and knead it into pots and vessels at bay?
You fail to understand the truth because of your ignorance and way,
That dust is the head of the Farid, this is the hand of the dervish, I say!

120

The pots, jars and vessels some talkative, some dumb and slow
Stocked in a corner in thousands, started speaking out to me in flow,
'Where were those potters that made and sold us in the streets, high and low?'
Which land they went? If you know any news or rumour, please let us know!

121

ఎందుకుఁ జూచిన\న్ గనక యేఁగెదు? చక్కని గిండిగానొ, న
న్నందఱు వ్రేలుచూపి పరిహాసము చేయుదు; రైపు నాది గా
దిందుఁ, గులాలశిల్పి ననుఁ నిట్లొనరించె; రచించు నప్పుడుం
దందరలాడె నేమొ చెయి త్రావుడుమత్తున, నొక్కొ నొట్టగు\న్.

122

ఒరీకుమ్మరి, పిల్పువచ్చు; వినుమా యొక్కింత నాకోర్కె; నా
గోరీమృత్తికఁ బానపాత్ర లీటికల్ కూజాలు జాడీలు నొం
పారం దీరిచి యమ్మవోయి మదిరాపణ్యంబులు\న్; గోస్తనీ
సారస్పర్శఁ బున:ప్రబోధితుడనై సత్యంబుఁ జాటించెదు\న్.

123

కడుగుఁడు నాశవంబుఁ దడిగా మధుధారల; ద్రాక్షపుల్లలుం
బుడకలు పెట్టెయల్లి ననుబూడిచి పెట్టుఁడు; శీధుబిందులు\న్
వడిసెడి నాదుమృత్తికల వాసన గుర్తగుమీకు; 'రేపు' న\న్
బడయుదు రాసవాలయము వాకిటనో, చెలి కాలిధూళినో!

124

ఉత్తమోత్తమ గురుల శిష్యుండ నైతి,
గురువునెత్తిని సచ్ఛిష్య కోటులకును;
మరణశయ్య నంత్యార్థము మందలింతు;
ధూళి జనియించితిని; గాలిఁ దేలిపోదు!

125

ఖయ్యమా నీ గుడారము గగనసీమ
కవల నాటియు, మౌనభాస్యమయ్యె,
ఊఁదివేయు సమయసాఖి యున్కిపాత్ర
కమ్మ నీర్బగ్గలటు వేయి ఖయ్యములను.

121

Why do you go without looking at me? Am i not beautiful?
Why everybody laughs at my lameness?- Cried one cripple truthful;
-The same potter made me, maybe he was drunk and bellyful
His hand must have shaken, in his stupor, he pressed me baleful.

122

O dear potter! Hear me! Hearken my wish; from the clay of my grave
Make many pots, jars and bricks with utmost skill and sell them with a stave
To the tavern, to be filled with sparkling glorious ruby red wine of rave,
With that tender touch of the grape juice, i shall be speaking truth and behave;

123

Wash my dead body wet with the streams of red ruby grape wine,
Bury me, in the casket prepared with the dry twigs of grape vine,
Sprinkle wine drops profusely on my bones and burial mound shrine
Tomorrow one can recognise me at a tavern or on her feet, as dust fine;

124

I was a disciple to the best teachers of god-send
Became a teacher to thousands of disciples as a trend.
I shall be conversing with them from the death bed legend,
I was born in the dust, and fly high in the wind in the end.

125

Dear Khayyam! Your tent may be the sky infinite
Without any rent it may be quite serene and quiet
But, Time maiden can blew it like bubbles, in any minute
With Khayyams thousand in it, by its stormy wine goblet.

ఉమర్ ఖయ్యాము ప్రశంస

ఓయీ! ఉమ్రఖయామ, నీవు చని యెన్నో యేండ్లుపూండ్లాయె; లే
ప్రాయంపుం జెలి సాఖియున్ ధరణిగర్భంబందు నిద్రించె; గు
ర్తే యొపట్టక నీ నిషాపురము జీర్ణించెం గదా! నీదు గో
రీయెనున్ సడలున్; రుబాయతొకటే స్మృత్యంకమై నిల్చెడున్.

పంచాంగంబును సంస్కరించు గణితప్రావీణ్యమున్నున్ సలా
మంచున్ సంజరు షాహి ప్రీతియెయి నీ కర్ధాసనం బిచ్చి మ
న్నించంగల్గియు, గ్రీకుశాస్త్రముల పాండిత్యంబు నార్జించియుం
గాంచంగల్గుదె నేఁటికీర్తి కవివే గాకుండినున్ ఖయ్యమా?

ఎందఱులేరు జోస్యులు? మఱెందరు నీవలె హేతువాదులై
మ్రందిరి? వారి పుట్టువుల మాటయె లోక మెఱుంగఁబోదు; నీ
నందనవాటికున్ గఱికనట్టులఁ బూఁబోదరిండ్లనీడ మా
కందఱకున్ రసార్ద్రకవితాసవమిచ్చితి వాసదీఱఁగున్.

నీతత్వంబులు మాకుఁ బూజ్యములు కానీ, కాకపోనీ, మఱే
మీ, తత్వాలకు నేమిగాని, మధురస్మేరాస్యయౌ సాఖి ద్వ
క్వాతం బైహిక జీవితార్థి పరితప్తస్వాంతులౌ వారికిం
జేతఃప్రీతినొసంగు; మాకదియె యాశీర్వాద మిప్పట్టునున్.

బ్రతుకు టెడారిలో నిసుకబాటలఁ ద్రిమ్మరి నీరువట్టి దుఃస్థితి మరణింపనున్న యొక జీవి కదృష్టపువాఁగువోలె సం
తతముఁ ద్వదీయ దివ్య కవితారస నిర్ఝరిణీ ప్రపాత మ
ద్భుతముగ చిత్తతాపమును బోనడచున్ శిశిరాంబుసేచనున్.

In praise of Khayyam

O my dear Omar Khayyam! You left this world many years ago aplomb
Your beloved wine girl Saki, is asleep in the Mother earth's womb
Even your hometown Nishapur is now in unidentified ruins! Your tomb
Is uncertain; only your poetry Rubaiyat remain forever without any comb

For your adeptness in mathematics, astronomy and wisdom
The Seljuk Sultan Jalal-al-Din-Malik honoured you in his kingdom
You have mastered Greek philosophy and sciences with freedom
But your name and fame remained forever because of your poetic stardom.

Countless were the astronomers and astrologists august,
But how many lived like you as a rationalist fearless and honest?
All of them were born and dead like the grass in paradise dust
For us you gave the poetry wine in its best under the flower vines nest.

Whether we like your philosophy and principles or not
Whenever we think of that smiling wine girl Saki in that spot
And her pleasing looks takes away the strain of the daily strife hot
Sanctions joy and happiness a blessing for us all at this time of life slot.

A wanderer roaming in the sandy paths of desert, suffering from thirst
Is about to die, reached a stream when fortune smiled on him as a burst;
Likewise your poetry is that type of cool clear water stream; which first
Quenches the thirst of the people with minds in jam and predicament worst.

తెలుఁగుందోఁటలఁ బచ్చబీళ్ళ ననురక్తిం బానశాలాప్రతి
ష్ఠలు గావించి త్వదీయకావ్యరసభాండంబుల్ గులాబీలు బు
ల్బులిపిట్టల్ మధుపానపాత్రికలు సొంపుల్ గుల్కు సాఖీయు భూ
తలనాకం బొనరింప నిల్పి రసికాంధ్రప్రీతి గావించితిన్.

పారసికన్న శ్రావ్యమయి పల్లవకోమలమై సుధారసం
బూరెడు మా తెనుంగునుడి నొప్పిదమొనటు నీదు భావముల్
ఏరిచి చేర్చికూరిచితి నింపగుకావ్యము నోఖయామ, నీ
పేరఁక యావదాంధ్రపృథివీస్థలి శాశ్వతమై తనర్చుతన్!

అలరెడు నాణిముత్యముల యాశ్రయగౌరవ మొందిసూత్రముల్
గులుకుమిటారి జవ్వనపు గుబ్బల నాట్యములాడుఁ గాది యే
కలిమియు లేకయుండియును, ఖయ్యమ, నీ మృదుముగ్ధభావమం
జులత సమాశ్రయించు కృతి సొంపిలదే రసికార్చనీయమై.

తెలతెలవాఱ, సంజకడఁ, దెమ్మెర కమ్మగవిచ్చు పూల తా
వులఁ బువుఱేకులన్ విసరిపోయుత నీదు సమాధిపైని; బు
ల్బులులు గులాబిపూఁబోదలలోఁ జిరకాలము నీదు కీర్తి నిం
పొలయ నుతించుఁగాక! సెలవోయి ఖయామ, సలాము, వచ్చెదన్.

★★★★★

యౌవనారంభమున మధురానురాగ
బద్ధహృదయయై పదునొండువత్సరముల
పాటు నాకష్టసుఖములఁ బంచికొన్న
సతికి స్మరణీయ కిడితి నీ కృతినివాళి.

In the green meadows of Telugu gardens I established 'The Tavern's stand
High and stocked them full in the casks with the poetry wine of Khayyam Brand
and Roses, bulbul- nightingales, goblets and glasses and the lovely grand
Maiden Saki in her best charms to make this earth a paradise in Telugu land.

I made this poem sweeter and melodious than the original Persian form
By adding and subtracting a few here and there to enhance the native charm
Causing no harm to your original idea farm, and strained myself, O Khayyam!
Now your name shall be everlasting on this land of Andhra like a blessed storm

Like the invisible commonplace thread when honoured by the precious pearls
Becomes a priceless pearl necklace that dances on the breasts of young girls
O Khayyam! Your poetry possesses tender, soft, mystic thought murals
On the elegiac string is an invaluable treasure to all the discerned reader earls

In the early morning dawn, the gentle breeze touches in silence
The petals of the blooming flowers to fall on your tomb with reverence
The Bulbul song birds perching on the Rose bushes sing your eminence
Forever; O Khayyam! I wish to say good-bye, grant me the acquiescence

★★★★★

In the beginning of my sparkling youthful life
She loved me with all her heart my affectionate wife
Stayed with me for eleven years in pleasures and strife
This poetry book is an elegy in her memory as my wife and life.

✣✣✣✣✣✣

హరివంశరాయ్ బచ్చన్

విరచిత

మధుశాల

స్వేచ్ఛానువాదం

డాక్టర్ లంకా శివరామప్రసాద్


Satya Sufi

హరివంశరాయ్ బచ్చన్

(27-11-1907 to 18-1-2003)

'నయీ కవితా' (Romantic Upsurge) ఉద్యమానికి ఆద్యుడైన హరివంశరాయ్ శ్రీవాత్సవ బచ్చన్ ప్రసిద్ధుడైన హిందీ కవి. ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ ఇతడి కుమారుడు. 'హిందీ కవి సమ్మేళన్'లో ప్రముఖ కవిగా, 'మధుశాల' రచయితగా పేరు గాంచినాడు. 1976లో ఇతడికి 'పద్మభూషణ్' సత్కారం లభించింది.

ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ దగ్గర ప్రతాపఘడ్ జిల్లాలోని బాబుపట్టి గ్రామం ఇతడి జన్మస్థలం. తండ్రి ప్రతాపనారాయణ, తల్లి సరస్వతీదేవి. చిన్నప్పుడు 'బచ్చా' (Bacchchan - Kid-పిల్లవాడు) అని పిలిచేవారట. అది పేరుగా మారిపోవడం విశేషం.

సెయింట్ కాథరెన్ కాలేజి, కేంబ్రిడ్జిలో డాక్టరల్ థీసిస్ చేస్తున్నపుడు (W.B. Yeats పై) శ్రీవాత్సవ బదులు 'బచ్చన్) అని వ్రాసుకున్నాడు. అలా అది ఖరారైంది.

పంధొమ్మిదేళ్ల వయసులో (1926) 'శ్యామ'ను వివాహం చేసుకున్నాడు. ఆమె 1936లో క్షయవ్యాధితో మరణించింది. ద్వితీయ వివాహంగా 1941లో తేజ్ బచ్చన్‌ను పెళ్లి చేసుకోగా వారికి ఇరువురు కుమారులు– అమితాబ్, అజితాబ్.

1955లో ఢిల్లీకి వచ్చిన హరివంశరాయ్– External Affairs Ministry లో పనిచేసినాడు. హిందీని జాతీయభాషగా, Official Language గా చేయడంలో కృషిచేసినాడు.

ఉమర్ ఖయ్యాం– రుబాయత్‌లను (మధుశాల), షేక్‌స్పియర్–మాక్బెత్ (Macbeth), ఒథెల్లా (Othello)ను; భగవద్గీతను హిందీలోకి అనువాదం

చేసినాడు. ఇందిరాగాంధి హత్యానంతరం 'Ek November 1984' అనే కవితను చివరిసారిగా రచించినాడు.

1966లో రాజ్యసభకు నామినేట్ చేయబడినాడు, మూడుసార్లు సాహిత్య అకాడమీ అవార్డులు, పద్మభూషణ్ (1976), సరస్వతీ సమ్మాన్, సోవియట్ లాండ్ నెహ్రూ అవార్డ్, లోటస్ అవార్డ్ అతడిని అలంకరించినాయి.

18 జనవరి 2003 నాడు 96 ఏళ్ల వయసులో హరివంశరాయ్ స్వర్గస్థుడైనాడు.

తనగురించి– మట్టిదేహం, ఆనందపు జీవనం, క్షణకాలపు జీవితం– (మిట్టీకా తన్, మస్తీకా జీవన్, క్షణభర్ జీవన్) అని చెప్పుకున్న అతడు తన 'మధుశాల' కవితలో ఆ అంశాన్ని అద్భుతంగా వర్ణించినాడు.

నిత్యజీవితంలో సంభవించే సుఖదుఃఖాలే వస్తువులుగా, విషాదంతో కూడిన వ్యంగ్యంతో, జీవితంలోని అస్థిరత్వాన్ని, అశాశ్వత లక్షణాన్ని, సామాజిక దృక్పథంతో కవిత్వీకరించినాడు హరివంశరాయ్ బచ్చన్.

మధుశాల (1935), మధుబాల (1936), మధుకలశ (1937), నిశానియంత్రణ (1938), ఏకాంత సంగీత (1939) ఆకుల అంతార (1943); బుద్ధ అవుర్ నాచ్ ఘర్, త్రిభంగి, దో చట్టానెమ్, కట్టి ప్రతిమాఓకీ ఆవాజ్, బహుత్ దిన్ బీతే – హరివంశరాయ్ ముఖ్య రచనలు.

మధుశాల

హరివంశరాయ్ బచ్చన్ రచించిన "మధుశాల" 135 నాలుగు పాదాలున్న (Quatrains) కవితల సమాహారం. రుబాయీ (నాలుగు మాటలు)లుగా ఈ 'మధుశాల' హరివంశరాయ్ కీర్తిని నింగికి చేర్చింది. ఛాయావాదం (కాల్పనిక వాదం – Neo-Romanticism) లో ఇది ప్రసిద్ధ రచనగా, సూఫీ తత్వవిచారణా దర్శినిగా, వేదాంత భావ ప్రదర్శినిగా పేరుపొందినది. నాలుగు వాక్యాలు ఈ 'మధుశాల'లో ఎనిమిది ముక్కలుగా దర్శనమిస్తాయి.

ప్రతి కవిత 'మధుశాల'తో ముగుస్తుంది. జీవితంలోని వైరుధ్యాలను నాలుగు వస్తువులతో హాలా, ప్యాలా, మధుబాల, మధుశాల–

– మధువు (మదిరా, హాలా, ద్రాక్షసారాయి)
– సాకీ (మధుబాల, మధువును పోసే యువతి)
– మధుపాత్ర (ప్యాలా, పాత్ర, పాత్రిక, కప్పు)
– మధుశాల (మదిరాలయం) .....వర్ణిస్తాడు కవి.

ఈ కవిత మధు సేవనాన్ని ప్రోత్సహిస్తున్నదని విమర్శలు వెల్లువెత్తినా, మహాత్మాగాంధి అటువంటిదేమీ లేదని సమర్ధించడంతో ఆ గొడవ కాస్త సద్దుమణిగింది.

ఉమర్‌ఖయ్యాం 'రుబాయత్'లను అనుసరించి Trilogy గా హరివంశరాయ్ బచ్చన్ మూడు పుస్తకాలను వ్రాసినాడు.

1) మధుశాల (1935); 2) మధుబాల (1936); మధుకలశ్ (1937)

మధుశాలలోని కవితలను మన్నాడే, అమితాబ్ బచ్చన్‌లు గానం చేసినారు.

★★★★★

ఛాయావాదం (1922–1938) హిందీ సాహిత్యంలో దీనిని Neo-romanticism గా వ్యవహరించినారు. స్వకీయ వ్యక్తీకరణ, ప్రేమ, ప్రకృతి ఆరాధనలు ఈ కాలపు కవితలలో కానవస్తాయి హిందీ సాహిత్యంలో.

భరతేందు యుగం - 1868-1900

ద్వివేది యుగం - 1900-1918

ఛాయావాద యుగం - 1918-1937

ప్రస్తుత నవీనయుగం- 1937 తరువాత

ఛాయావాదులుగా ప్రసిద్ధికెక్కినవారు- జయశంకర ప్రసాద్, సూర్యకాంతి త్రిపాఠి-నిరాలా; సుమిత్రానందన్ పంత్, మహాదేవి వర్మ. (నాలుగు స్తంభాలు).

రాంధారి సింగ్-దినకర్; హరివంశరాయ్ బచ్చన్, మఖన్‌లాల్ చతుర్వేది, పండిట్ నరేందర్ శర్మ -మిగతా ప్రసిద్ధ కవులు.

జయశంకర్ ప్రసాద్ - కామయాని (1936), మహదేవి వర్మ-నిహార్ (1930); హరివంశరాయ్ బచ్చన్ - మధుశాల (1935) ఛాయావాద రచనలలో ప్రసిద్ధమైనవి.

తరువాత వచ్చిన సాహిత్యంలో ప్రయోగవాద, ప్రగతివాద కవిత్వాలు, ఆ తరువాత 'నయా కవిత' - 1970 నాటికి 'నవ్య కాల్పనికత' హిందీ సాహిత్యంలో ఉత్తమ కవిత్వాన్ని సృష్టించినాయి.

★★★★★

Satya Sufi.

मधुशाला

मृदु भावों के अंगूरों की
आज बना लाया हाला,
प्रियतम, अपने ही हाथों से
आज पिलाऊँगा प्याला;
पहले भोग लगा लूँ तुझको
फिर प्रसाद जग पाएगा;
सबसे पहले तेरा स्वागत
करती मेरी मधुशाला।।1।।

प्यास तुझे तो, विश्व तपाकर
पूर्ण निकालूँगा हाला,
एक पाँव से साकी बनकर
नाचूँगा लेकर प्याला;
जीवन की मधुता तो तेरे
ऊपर कब का वार चुका
आज निछावर कर दूँगा मैं
तुझ पर जग की मधुशाला।।2।।

प्रियतम, तू मेरी हाला है,
मैं तेरा प्यासा प्याला,
अपने को मुझमें भरकर तू
बनता है पीनेवाला;
मैं तुझको छक छलका करता,
मस्त मुझे पी तू होता;
एक दूसरे को हम दोनों
आज परस्पर मधुशाला।।3।।

మధుశాల

1

మధుర ద్రాక్ష ఫలాల మృదుభావాల
మధువు తెచ్చితిని చాలా,
ప్రియతమా, నా హస్తాన ఉన్న
మధుపాత్రతో తాగిస్తానీవేళ,
తొలి భోగము నీకందిస్తున్నా
తరువాత ప్రసాదము ప్రపంచానికర్పణగా
అన్నిటికన్నా ముందు నీకిలా
స్వాగతం చెబుతున్నది నా మధుశాల!

2

నీకు దాహం వేస్తే విశ్వాన్ని ఎండించి
మధువును తెస్తాను చాలా,
ఒక పాదంతో 'సాకీ'నై, మధుపాత్ర
చేతనిడి చేయనా నృత్యహేల,
జీవన మధువునిచ్చేందుకు నీకై
ద్వారం వద్ద ఆగిపోయి ఉన్నాను!
నేడు కానుకగా ఇస్తానిలా
నీకు ఈ జగమనే మధుశాల!

3

నీవే నా జీవన మధువు, ప్రియతమా
నేను నీ ప్రియ మధుపాత్రనిలా!
నిన్ను నాలో నింపి నీవు
అవుతున్నావు తాగుబోతువెలా?
నేను నిన్ను తొణికిసలాడేలా కార్చి
నన్ను మరింత తాగేలా చేయనా!
ఒకరికొకరం మనిద్దరం ఈనాడిలా
అవుదాం పరస్పరం మధుశాల!

भावुकता अंगूर लता से
खींच कल्पना की हाला,
कवि साकी वनकर आया है
भरकर कविता का प्याला;
कभी न कण भर खाली होगा,
लाख पिएँ, दो लाख पिएँ !
पाठकगण हैं पीनेवाले
पुस्तक मेरी मधुशाला। ।4। ।

मधुर भावनाओं की सुमधुर
नित्य बनाता हूँ हाला
भरता हूँ इस मधु से अपने
अंतर का प्यासा प्याला;
उठा कल्पना के हाथों से
स्वयं उसे पी जाता हूँ;
अपने ही में हूँ मैं साकी,
पीनेवला, मधुशाला। ।5। ।

मदिरालय जाने को घर से
चलता है पीनेवाला,
' किस पथ से जाऊँ? ' असमंजस
में है वह भोलाभाला;
अलर्गअलग पथ वतलाते सव
पर मैं यह वतलाता हूँ...
'राह पकड़ तू एक चला चल,
पा जाएगा मधुशाला।'।6। ।

4

భావుకత అనే ద్రాక్ష తీగె నుంచి
కల్పనా మధువును తీస్తున్నానిలా,
కవి నింపుతున్నాడు 'సాకీ'గా మారి
నిండుగా కవితల పానపాత్ర ఈ వేళ,
ఎప్పుడూ ఖాళీ కాలేదు, లక్షమంది
రెండు లక్షల మంది తాగినా;
ఆ మధువు సేవించే పాఠకులకు
నా పుస్తకమే ఓ అద్భుత మధుశాల!

5

మధుర భావనలతో నిత్యం
సుమధుర మధువును చేస్తానిలా,
ఈ మధువుతో నింపుతాను
నీలోని అంతర్దాహ పాత్ర నీవేళ,
లేచి కల్పనా హస్తాలతో
స్వయంగా సేవిస్తాను మధువు;
నీవే నేను, నా 'సాకీ', నేనే నీవు
మనమే తాగేది, మనమే మధుశాల!

6

మధువు సేవించడం కొరకు ఇంటి నుంచి
మధుపాయి వెళ్తూ అనుకున్నాడిలా–
'ఏ దారిలో వెళ్లనూ?' –అసమంజసం
కాదా ఆ అమాయకుడి ఆలోచనా లీల;
వేర్వేరు మార్గాలలో పోయేవాళ్లతో
నేనంటున్నాను ఈ చక్కటిమాట!
'ఏ దారినైనా సరే నడుస్తూపో
చివరికి చేరుకుంటావులే మధుశాల!'

चलने ही चलने में कितना
जीवन, हाय, विता ड़ाला!
' दूर अभी है' , पर, कहता है
हर पथ वतलाने वाला;
हिम्मत है न वढ़ूँ आगे को
साहस है न फिरूँ पीछे;
किंकर्तव्यविमूढ़ मुझे कर
दूर खड़ी है मधुशाला। ।7। ।

मुख से तू अविरत कहता जा
मधु, मदिरा, मादक हाला,
हाथों में अनुभव करता जा
एक ललित कल्पित प्याला,
ध्यान किए जा मन में सुमधुर,
सुखकर, सुन्दर साकी का;
और वढ़ा चल, पथिक, न तुझको
दूर लगेगी मधुशाला। ।8। ।

मदिरा पीने की अभिलाषा
ही वन जाए जव हाला,
अधरों की आतुरता में ही
जव आवासित हो प्याला,
बने ध्यान ही करतेकरते
जव साकी साकार, सखे,
रहे न हाला, प्याला, साकी,
तुझे मिलेगी मधुशाला। ।9। ।

7

ఈ రాకపోకల నడకల్లో ఎంత
జీవనాన్ని పందెంగా మార్చానిలా?
'ఇక్కడే, ఎంతో దూరం లేదు' –అన్నారందరూ
దారి గురించి చెప్పేవాళ్లు అలవోకగా అలా!
ముందుకు పోడానికి ధైర్యం లేదు
వెనక్కి వచ్చే సాహసమూ లేదు;
'కింకర్తవ్యం?' అంటూ విమూఢుడనై ఉండగా
దూరంగా నిలబడి ఉన్నది మధుశాల!

8

ముఖం మీద చెబుతావు అవిరతంగా
మధువు, కల్లు, మత్తు పదార్థాలా?
చేతుల్తో పట్టుకుని అనుభవం తెచ్చుకో
ఒక లలిత కల్పిత పానపాత్ర నిలా!
మనసులో ధ్యానం చేయి సుమధుర
సుఖాన్నిచ్చే సుందరమైన 'సాకీ'ని;
ఓ పథికుడా, వెళ్లు వేగంగా, నీకేమీ
దూరమనిపించదులే పెద్దగా, మధుశాల!

9

మధువు తాగాలనే అభిలాష
మధువున్నపుడు తీరుతుందిలా,
అధరాలను అందుకోవాలనే ఆతురతలో
చషకం ఉవ్విళ్లూరుతున్నదీవేళ;
ధ్యానం చేస్తూ చేస్తూ ఉన్నపుడే
సాకారమవుతుంది సఖి కళ్లెదుటే!
మధువు, పానపాత్ర, సాకీ లేకున్నా
నీకు దొరుకుతుంది మధుశాల!

सुन, कलकल, छलछल मधु
घट से गिरती प्यालों में हाला,
सुन, रूनझुन रूनझुन चल
वितरण करती मधु साकीवाला,
बस आ पहुँचे, दूर नहीं कुछ,
चार कदम अब चलना है;
चहक रहे, सुन, पीनेवाले,
महक रही, ले, मधुशाला।।10।।

जलतरंग बजता, जब चुंबन
करता प्याले को प्याला,
वीणा झंकृत होती, चलती
जब रूनझुन साकीवाला,
डॉर्टडपट मधुविक्रेता की
ध्वनित पखावज करती है;
मधुरव से मधु की मादकता
और बढ़ाती मधुशाला।।11।।

मेहंदीरंजित मृदुल हथेली
पर माणिक मधु का प्याला,
अंगूरी अवगुंठन डाले
स्वर्णवर्ण साकीवाला,
पाव बैंजनी, जामा नीला
डाट डटे पीनेवाले;
इन्द्रधनुष से होड़ लगाती
आज रँगीली मधुशाला।।12।।

10

వినుు, గలగల, జలజల లాడుతూ
మధువు జాలువారుతున్నది పాత్రలలోకిలా,
వినుు, రున్‌ఝుణ్, రున్‌ఝుణ్, నాదాలతో నడుస్తూ
మధువును పంచుతున్నది మధుబాల,
దగ్గరకు వచ్చేసింది, దూరమెంతో లేదు
నాలుగడుగులు వేస్తే చాలు;
మధుపాయీ, వినుు, పక్షుల కలకలారావాలు,
సుగంధ పరిమళాలు, అదుగో, మధుశాల!

11

మధు కలశాల చుంబన ధ్వనులు
జలతరంగిణి జనిత నాదాలలా,
సునయన మధుబాల పద రవళులు
వీణా ఝంకృతుల మధురస్వరాలలా,
మధువిక్రేత అదిలింపులు
పఖావజ్ మృదంగ విశేష ధ్వనుల్లా;
ఆ మధుర మధురవాల మధువు మత్తు
మరింత అధికమయ్యే, మధుశాల!

12

మెహందీ వర్ణమయ మృదు హస్తాల
మాణిక్యాల్లా మెరిసే మధుపాత్రల,
ద్రాక్షవర్ణ మేలి ముసుగులో
బంగరు రంగు సాకీ బాల,
నీలి ఉడుపులతో మధువు పంచగా
నిలిచి తాగిరి మధుపాయీలు;
అలా ఇంద్రధనుస్సుతో పోటీ పడినది
నేడు రంగోళీతో మధుశాల!

हाथों में आने से पहले
नाज़ दिखाएगा प्याला,
अधरों पर आने से पहले
अदा दिखाएगी हाला,
बहुतेरे इन्कार करेगा
साकी आने से पहले;
पथिक, न घबरा जाना, पहले
मान करेगी मधुशाला। ।13। ।

लाल सुरा की धार लपर्टसी
कह न इसे देना ज्वाला,
फेनिल मदिरा है, मत इसको
कह देना उर का छाला,
दर्द नशा है इस मदिरा का
विगत स्मृतियाँ साकी है;
पीड़ा में आनन्द जिसे हो,
आए मेरी मधुशाला। ।14। ।

जगती की शीतल हालासी,
पथिक, नहीं मेरी हाला,
जगती के ठंडे प्यालेसा,
पथिक, नहीं मेरा प्याला,
ज्वालसुरा जलते प्याले में
दग्ध हृदय की कविता हैं;
जलने से भयभीत न जो हो,
आए मेरी मधुशाला। ।15। ।

13

చేతుల్లోకి రాకపూర్వమే
మిడిసిపడ్తున్న మధుపాత్రలా,
అధరాలపైకి రాకముందే
అప్పు చూపించే మధువులా,
సాకీ ఇంకా రాకమునుపే మ్రోగెను
అనేక రకాల ఝంకారాలు;
బాటసారీ, పోకోయి గాభరా పడి
ముందుగా నిన్ను గౌరవిస్తుంది, మధుశాల!

14

కెంపువర్ణ మధు ధార జ్వాలల
ఆమె పోస్తున్న మధువు దావాగ్నిలా,
ఆమెకు చెప్పకు ఆ మధువుపై నురగ
కనిపిస్తున్నది రొమ్ముపై చర్మపు బొబ్బలా,
బాధలోనూ మత్తునిస్తున్నదా మధువు
వదిలిన సాకీ జ్ఞాపకాలలా;
నెప్పిలోనూ ఆనందం పొందేవారికి
దగ్గరే ఉన్నది నా మధుశాల!

15

జగమంతా శీతలంగా ఉన్నా
పథికుడా, నా మధువు లేదు శీతలంలా,
జగతిలోని పాత్రలన్నీ శీతలంగా ఉన్నా
పథికుడా, నా మధుపాత్ర ఉన్నది ఉష్ణంలా,
వేడిగా ఉప్పొంగే మధుపాత్రలో
నిండి ఉన్నది నా దగ్ధ హృదయపు కవిత;
ఆ జ్వాలను చూసి భీతిచెందకు మోయీ,
దగ్గరనే ఉన్నది నా మధుశాల!

वहती हाला देखी, देखो
लपट उठाती अब हाला,
देखो प्याला अब छूते ही
होंठ जला देनेवाला;
'होंठ नहीं, सब देह दहे, पर
पीने को दो बूँदें मिले'
ऐसे मधु के दीवानों को
आज बुलाती मधुशाला।।16।।

धर्मग्रंथ सब जला चुकी है
जिसके अन्तर की ज्वाला,
मंदिर, मस्जिद, गिरजें सबको
तोड़ चुका जो मतवाला,
पंडित, मोमिन, पादरियों के
फंदों को जो काट चुका,
कर सकती है आज उसी का
स्वागत मेरी मधुशाला।।17।।

लालायित अधरों से जिसने,
हाय, नहीं चूमी हाला,
हर्षविकंपित कर से जिसने,
हा, न छुआ मधु का प्याला,
हाथ पकड़ लज्जित साकी का
पास नहीं जिसने खींचा,
व्यर्थ सुखा डाली जीवन की
उसने मधुमय मधुशाला।।18।।

16

ప్రవహించే మధువును చూసి, జ్వాలలా
ప్రకాశించే మధువులా,
పానపాత్ర తగిలీ తగలగానే, చూడు,
పెదాలు మండుతున్నాయి అగ్నిలా,
పెదాలే కాదు, మొత్తం దేహమే దహించగా
తాగడానికి దొరికాయి రెండు చుక్కలు;
అటువంటి మధుపానాసక్తులకు
నేడు పిలుస్తున్నది మధుశాల!

17

ధర్మగ్రంథాలన్నీ మండుతున్నాయి
ఎవరి అంతరజ్వాల వలనో అలా,
మందిరం, మసీదు, చర్చి అన్నీ
ఎవరు విడిచి వస్తారో ఇలా,
పండితుడు, మోమిను, ఫాదిరీల వలల
నెవరు తెంపుకుని వస్తారో,
అటువంటి వారికి ఇస్తున్నదీ
స్వాగతం నేడు ఈ మధుశాల!

18

ఎవరైతే ఎర్రబడిన అధరాల నుంచి
అయ్యో, మధువు సేవించలేదో ఈ వేళ,
ఎవరైతే సంతోష కంపనాలతో
మధుపాత్రను స్పృశించలేదో ఇలా,
చేతులు తాకగానే సిగ్గుపడిన సాకీని
ఎవరైతే దగ్గరకు లాక్కోలేదో,
జీవన వ్యర్థ సుఖాలనిచ్చింది
వాడికి మధుమయ మధుశాల!

बने पुजारी प्रेमी साकी,
गंगाजल पावन हाला,
रहे फेरता अविरत गति से
मधु के प्यालों की माला,
'और लिये जा, और पिए जा'
इसी मंत्र का जाप करे,
मैं शिव की प्रतिमा बन बैठूँ,
मंदिर हो यह मधुशाला।।19।।

बजी न मंदिर में घड़ियाली,
चढ़ी न प्रतिमा पर माला,
बैठा अपने भवन मुअक्विन
देकर मस्जिद में ताला,
लुटे खजाने नरपतियों के
गिरी गढ़ों की दीवारें;
रहे मुबारक पीनेवाले,
खुली रही यह मधुशाला।।20।।

बड़ेबड़े परिवार मिटें यों,
एक न हो रोनेवाला,
हो जाएँ सुनसान महल वे,
जहाँ थिरकतीं सुरबाला,
राज्य उलट जाएँ, भूपों की
भाग्यसुलक्ष्मी सो जाए;
जगे रहेंगे पीनेवाले,
जगा करेगी मधुशाला।।21।।

19

సాకీ ప్రేమకు పూజారినైనాక
గంగాజలమైనది పావన మధువులా,
తిరుగుతున్నాను అవిశ్రాంతంగా నేను
మధుపాత్ర నందుకోడానికి అలా యిలా,
–'ఇంద ఇంకా తీసుకో, ఇంకా తాగు'–
ఇదే ఇప్పుడు చేస్తున్న మంత్రజపం
నేను శివుడి ప్రతిమలా కూర్చుంటాను
ఇదే నాకు మందిరం, ఇదే మధుశాల!

20

మందిరంలో మోగలేదు గంట
ప్రతిమపై పూలదండ వేయలేదీవేళ,
తన బురుజుపై కూర్చుని ముమాక్విన్
మసీదు నుంచి కేక పెడ్తున్నాడిలా,
'ఖజానాలు దోచుకున్న నరపతుల
కోటగోడలన్నీ కూలిపోతున్నాయి'–
మధుపాన ప్రియులకు శుభం కలుగు గాక
తెరిచి ఉన్నది ఇక్కడ మధుశాల!

21

పెద్దపెద్ద పరివారాలు నశించిపోయాయి
ఒక్కడూ ఏడ్చేవాడు లేడీవేళ,
దేవకన్యలు నాట్యం చేసినచోట
పాడుపడిపోయిన రాజమహల్‌లా,
రాజ్యాలు నశించిపోయాయి, భూపతుల
భాగ్యలక్ష్మి నిద్రించింది గాఢంగా ఇల;
కాని, ఎక్కడైతే మధుపాన ప్రియులున్నారో
అక్కడ ప్రకాశిస్తున్నది మధుశాల!

सब मिट जाएँ, बना रहेगा
सुन्दर साकी, यम काला,
सूखें सब रस, बने रहेंगे,
किन्तु, हलाहल औ' हाला,
धूमधाम औ' चहलपहल के
स्थान सभी सुनसान बनें,
जगा करेगा अविरत मरघट,
जगा करेगी मधुशाला।।22।।

बुरा सदा कहलाया जग में
बाँका, मदचंचल प्याला,
छैलछबीला, रसिया साकी,
अलबेला पीनेवाला;
पटे कहाँ से, मधुशाला औ'
जग की जोड़ी ठीक नहीं
जग जर्जर प्रतिदिन, प्रतिक्षण, पर
नित्य नवेली मधुशाला।।23।।

बिना पिये जो मधुशाला को
बुरा कहे, वह मतवाला,
पी लेने पर तो उसके मुँह
पर पड़ जाएगा ताला;
दार्सद्रोहियों दोनों में है
जीत सुरा की, प्याले की,
विश्वविजयिनी बनकर जग में
आई मेरी मधुशाला।।24।।

22

సమస్తం తుడిచిపెట్టుకుపోతుంది, సుందర
సాకీ సైతం రూపు మారుతుంది నల్లటి నదిలా,
తయారు చేసిన అన్ని రసాలు సుఖాన్నిస్తాయి,
కాని, ఈ మధువు పనిచేస్తుంది హాలాహలంలా,
సందడి సందడిగా, ఆనందోత్సాహాలు నిండిన
ప్రదేశాలిప్పుడున్నాయి పాడుపడి;
చోటు దొరుకుతుంది స్మశానంలో, ఎల్లప్పుడూ
చోటు ఇస్తుంది ఈ మధుశాల!

23

ఎల్లప్పుడూ చెడు మాట్లాడే లోకంలో
అందమైన మనోరంజిత పానపాత్రలా,
సొగసుకత్తె, రసికురాలు సాకీ
షోకిల్లా సొగసుకాడైన మధుపాయిలా,
చిత్తరువులెక్కడ, మధుశాల, యిది
ఇచ్చోటుకు జంటలేదు సరిగా,
ప్రతి దినం, ప్రతిక్షణం సంకెళ్లే ఎక్కడ
చూసినా, కాని, నిత్య నూతనమీ మధుశాల!

24

ప్రతిరోజూ తాగే మధుశాల గురించి
చెడు మాట్లాడే తాగుబోతులా,
తాగి తూలినాక వాడి మొహం మీద
గట్టిగా పడే తాళం దెబ్బలా,
పోసేవాడు, తాగేవాడు ఇద్దరి
పైనా విజయమే మధువుకు;
విశ్వ విజయినిగా వేంచేస్తున్నది
ఇక్కడకు నా మధుశాల!

हर्राभरा रहता मदिरालय,
जग पर पड़ जाए पाला,
यहाँ मुहर्रम का तम छाए,
यहाँ होलिका की ज्वाला;
स्वर्ग लोक से सीधी उतरी
वसुधा पर, दुख क्या जाने;
पढ़े मर्सिया दुनिया सारी,
ईद मनाती मधुशाला।।25।।

एक बरस में एक बार ही
जगती होली की ज्वाला,
एक बार ही लगती बाजी,
जलती दीपों की माला;
दुनियावालो, किन्तु, किसी दिन
आ मदिरालय में देखो,
दिन को होली, रात दिवाली,
रोज मनाती मधुशाला।।26।।

नहीं जानता कौन, मनुज
आया बनकर पीनेवाला,
कौन अपरिचित उस साकी से,
जिसने दूध पिला पाला;
जीवन पाकर मानव पीकर
मस्त रहे, इस कारण ही
जग में आकर सबसे पहले
पाई उसने मधुशाला।।27।।

25

సతతహరితంగా ఉంటుంది మదిరాలయం
మాగి నేలరాలిన పండ్లున్న వృక్షంలా,
ఇక్కడ ఉంటుంది ముహర్రం చల్లని నీడ,
ఉంటుంది హోలిక పండుగ జ్వాల,
స్వర్గలోకం నుంచి సరాసరి నేలమీదకు
వచ్చినవాళ్లకు దుఃఖమేమి తెలుస్తుంది?
ప్రపంచమంతా చీకటిలో మునిగి ఉన్నా
ఈద్ పండుగ జరుపుకుంటుంది మధుశాల!

26

ఒక సంవత్సరంలో ఒక్కసారి
ప్రకాశించేను హోలీ జ్వాల,
ఒక్కసారి విద్యుత్తు రాగానే
వెలుగుతుంది దీపాల మాల,
ఓ లోకులారా, ఎప్పుడైనా,
వచ్చిచూడండి మదిరాలయానికి;
పగలంతా హోలీ, రాత్రి దీపావళి
ప్రతిరోజూ జరుపుకుంటుంది మధుశాల.

27

ఎవరూ అనుకోరు, మనుజుడు
తాగుబోతై వచ్చాడిక్కడికిలా,
ఆ 'సాకీ'కి ఎవరు ఏ అపరిచితుడు,
పాలు తాగించి ఊపినాడు ఊయల!
జీవనాన్ని పొంది, తాగి మానవుడు
మరణిస్తాడు ఈ కారణం వల్లనే;
అందరికన్నా ముందు ఈ లోకానికి వచ్చి
ఉంటాడు ఈ ద్వారము ముందు, మధుశాల!

बनी रहें अंगूर लताएँ
जिनसे मिलती है हाला,
बनी रहे वह मिट्टी जिससे
बनता है मधु का प्याला,
बनी रहे वह मदिर, पिपासा
तृप्त न जो होना जाने,
बने रहें ये पीने वाले,
बनी रहे यह मधुशाला।।28।।

सकुशल समझो मुझको, सकुशल
रहती यदि साकीवाला;
मंगल और अमंगल समझे
मस्ती में क्या मतवाला;
मित्रो, मेरी क्षेम न पूछो
आकर, पर मधुशाला की,
कहा करो 'जय राम' न मिलकर,
कहा करो 'जय मधुशाला'।।29।।

सूर्य बने मधु का विक्रेता,
सिंधु बने घट, जल हाला,
बादल बर्नबन आए साकी,
भूमि बने मधु का प्याला,
झड़ी लगाकर बरसे मदिरा
रिमझिम, रिमझिम, रिमझिम कर,
बेलि, विटप, तृण बन मैं पीऊँ,
वर्षा ऋतु हो मधुशाला।।30।।

28

ఏ మట్టిలో పెరిగిన ద్రాక్ష తీగెల నుంచి చేయబడి
మట్టి దేహంలో కలుస్తున్న మధువులా,
ఏ మట్టితో దేహం తయారు చేయబడ్తుందో
ఆ మట్టితోనే తయారైన పానపాత్రలా,
ఆ మధుపాత్రలోని మధువు తాగి
తృప్తి చెందని వాడెవడైనా ఉంటాడా?
ఆ మట్టితోనే చేయబడినాడు మధుపాయి,
ఆ మట్టితోనే చేయబడింది మధుశాల!

29

నేను కుశలమే అనుకో, తానూ
కుశలమే ఆ సాకీ బాల,
మంగళమైనా, అమంగళమైనా
ఏమిటి, మత్తెక్కిన వాడికి మత్తు లీల,
మిత్రులారా, నా క్షేమాన్ని అడగవద్దు
ఇక్కడకు, మధుశాలకు వచ్చి;
జైరామ్ అనో, ఇంకేదో అనవద్దు
ఇక్కడకు వచ్చి అనండి 'జై మధుశాల!'

30

సూర్యుడు అయినాడు మధువిక్రేత
సింధువైనది పాత్ర, జలం మధువులా,
మేఘంలా మారి వచ్చింది 'సాకీ'
మధుపాత్రగా మారినది ఈ ఇల;
ఝండాను పాతి వర్షించింది మదిర
రింఝిం, రింఝిం, రింఝిం నాదాల,
మల్లె తీగెలు, చెట్లు, పచ్చిక వనాలు తాగే
వర్ష ఋతువీ మధుశాల!

तारक मणियों से सज्जित नभ
वन जाए मधु का प्याला,
सीधा करके भर दी जाए
उसमें सागर्रजल हाला,
मत्त समीरण साकी वनकर
अधरों पर छलका जाए,
फैले हों जो सागर तर्टसे;
विश्व वने यह मधुशाला।।31।।

अधरों पर हो कोई भी रस
जिंव्हा पर लगती हाला,
भाजन हो कोई हाथों में
लगता रक्खा है प्याला,
हर सूरत साकी की सूरत
में परिवर्तित हो जाती,
आँखों के आगे हो कुछ भी,
आँखों में हैं मधुशाला।।32।।

पौधे आज वने है साकी
र्लेले फूलों का प्याला,
भरी हुई है जिनके अन्दर
परिमर्लमधुसुरभित हाला,
माँर्गमाँगकर भ्रमरों के दल
रस की मदिरा पीते हैं
झूर्मझपक मर्दझंपित होते,
उपवन क्या है मधुशाला।।33।।

31

తారామణి సజ్జిత ఆకాశం
తళతళా మెరుస్తున్నది పానపాత్రలా,
నిలువుగా ఉంచి నింపుము నిండుగా
చక్కని మధువును సముద్ర జలాలలా,
మత్తెక్కించే గాలులు సాకీగా మారి
అధరాలపై తొణికిసలాడగా,
నలువైపులా విస్తరించిన సాగర తీరాలతో
ఇక్కడ విశ్వమే ఓ మధుశాల!

32

అధరాలను తాకిన ఏ రసమైనా
జిహ్వపై ప్రవహిస్తుంది మధువులా,
పాత్ర ఎవరి చేతుల్లో ఉన్నా
ఇక్కడ కనిపిస్తుంది మధుపాత్రలా,
ఎవరి వదనమైనా సాకీ వదనంలా
పరివర్తన మవుతుంది ఇక్కడ,
కనులలోకి ఏది ముందు వచ్చినా
కనులలోనే ఉంటుంది మధుశాల!

33

పూలమొక్కలా కానవస్తున్నది 'సాకీ'
తీసుకో ఆ పూల మధుపాత్రనిలా,
దానిలోపల నిండి వున్నది పూర్తిగా
పరిమళ మధు సురభిత మధుజ్వాల,
అడిగి అడిగి మరీ భ్రమరాల గుంపు
తాగుతున్నాయి మదిరా రసాన్నీ వేళ;
ఝుమ్మని ఎగుర్తూ, మత్తుగా తూగుతూ
తిరుగుతున్న ఉపవనం కాదా, ఈ మధుశాల!

प्रति रसाल तरू साकीसा है,
प्रति मंजरिका है प्याला,
छलक रही है जिसके बाहर
मादक सौरभ की हाला,
छक जिसको मतवाली कोयल
कूक रही डार्लीडाली
हर मधुऋतु में अमराई में
जग उठती है मधुशाला। ।34। ।

मंद झकोरों के प्यालों में
मधुऋतु सौरभ की हाला
भर्रभरकर है अनिल पिलाता
बनकर मर्धुमर्दमतवाला,
हर्रेहरे नव पल्लव, तरूगण,
नूतन डालें, वल्लरियाँ
छर्कछक, झुर्कझुक झूम रही हैं,
मधुवन में है मधुशाला। ।35। ।

साकी बन आती है प्रातः
जब अरूणा ऊर्षावाला,
तारर्कमर्णिमंडित चादर दे
मोल धरा लेती हाला,
अगणित कर किरणों से जिसको
पी, खग पागल हो गाते;
प्रति प्रभात में पूर्ण प्रकृति में
मुखरित होती मधुशाला। ।36। ।

34

ప్రతి మామిడి చెట్టూ 'సాకీ'లా
ప్రతి మంజరికా పానపాత్రలా,
బయటకు తొణికిసలాడుతున్న
మధుపానీయపు సౌరభంలా,
వాటిని ఆరగించి మత్తెక్కిన కోయిల
తూగుతూ కూకూ అని కూస్తున్న వేళ,
ప్రతి మధుమాసంలో ఆమ్రవనంలో
నిదురలేచే ప్రపంచమే, ఈ మధుశాల!

35

మధుపాత్రల మంద్ర ఝంకారాలలో
మధుమాస సౌరభాల మధువులా,
నింపి నింపి పరిమళాలను తాగిస్తుంది
మధువుతో మత్తెక్కిన వారిని అనిలంలా,
ఎక్కడ చూసినా నవపల్లవాలే, తరూగణాలే
నూతన శాఖలే, వల్లరులే,
కళకళలాడుతూ, అటూ ఇటూ వంగి
ఊగుతున్న మధువనమే, ఈ మధుశాల!

36

'సాకీ'గా మారి వస్తున్నది ఉదయాన
ఉదయాన అరుణ ఉషాబాల,
తారకమణిమండిత దుప్పటిలో
ముత్యాల ధరిత్రి సేవిస్తున్న మధువులా,
అగణిత కిరణాలను తాగిన విహంగం
గానం చేస్తున్నది ఉన్మత్తుడిలా,
ప్రతి ప్రభాత కాల పూర్ణప్రకృతిలో
ప్రతిధ్వనిస్తుంది మధుశాల!

उतर नशा जब उसका जाता,
आती है संध्या बाला,
बड़ी पुरानी, बड़ी नशीली
नित्य ढला जाती हाला;
जीवन के संताप शोक सब
इसको पीकर मिट जाते;
सुर्रासुप्त होते मर्दलोभी
जागृत रहती मधुशाला।।37।।

अंधकार है मधुविक्रेता
सुन्दर साकी, शशिबाला
किरणकिरण में जो छलकाती
जाम जुम्हाई का आला,
पीकर जिसको चेतनता खो
लेने लगते हैं झपकी
तारकदलसे पीनेवाले;
रात नहीं है, मधुशाला।।38।।

किसी ओर मैं आँखें फेरूँ,
दिखलाई देती हाला
किसी ओर मैं आँखें फेरूँ,
दिखलाई देता प्याला,
किसी ओर मैं देखूँ, मुझको
दिखलाई देता साकी
किसी ओर देखूँ, दिखलाई
पड़ती मुझको मधुशाला।।39।।

37

ఎప్పుడైతే అతడికి 'నిషా' వస్తుందో
అప్పుడే వస్తుంది సంధ్యాబాల,
బహు పాతది, బహు మత్తునిస్తుంది
నిత్యం ప్రవహిస్తుంది పానీయంలా,
జీవితంలోని సంతాప శోకమంతా
దానిని తాగగానే తొలిగిపోతుంది;
అయితే, సురసుప్తుడైన మదలోభి
మెలకువగా ఉండేదీ మధుశాల!

38

అంధకారమనేది మధువిక్రేత,
'సాకీ' సుందరి శశిబాల;
కిరణ కిరణాలలో మెరుస్తుంది ఆమె
శ్రేష్ఠమైన వెన్నెల పాత్రలా,
తాగి తాగి ఎవరైతే చేతన కోల్పోయి
పడుతుంటారో కునికిపాట్లు;
ఆ తారకల గుంపులా తాగే వాళ్లకు
రాత్రే లేనిది, ఈ మధుశాల!

39

దేని మీద కన్నులు నిలిపినా
నాకు కనిపిస్తుంది మధువులా,
దేని మీద దృక్కులు నిలిపినా
నాకు కనిపిస్తుంది పానపాత్రలా,
ఇంకెవరిని తదేకంగా చూసినా
నాకు కనిపిస్తుంది సాకీ బాల,
ఇంకేవేపు చూసినా, ఎటుచూసినా
నాకు కనిపించేదొక్కటే మధుశాల!

साकी बनकर मुरली आई
साथ लिए कर में प्याला,
जिनमें वह छलकाती लाई
अधरसुधारस की हाला;
योगिराज कर संगत उसकी
नटवर नागर कहलाए;
देखो कैसोंकैसों को है
नाच नचाती मधुशाला।।40।।

वादक बन मधु का विक्रेता
लाया सुरसुमधुरहाला,
रागिनियाँ बन साकी आई
भरकर तारों का प्याला,
विक्रेता के संकेतों पर
दौड़ लयों, आलापों में
पान कराती श्रोतागण को;
झंकृत वीणा मधुशाला।।41।।

चित्रकार बन साकी आता
लेकर तूली का प्याला
जिसमें भरकर पान कराता
वह बहु रसरंगी हाला,
मन के चित्र जिसे पीपीकर
रंगविरंगे हो जाते,
चित्रपटी पर नाच रही है
एक मनोहर मधुशाला।।42।।

40

'సాకీ'గా మారి వచ్చినాడు మురళి
తోడుగా నేనతడికి మధుపాత్రలా,
దానిలో తొణికిసలాడుతుండగా తెచ్చినాడు
అధర సుధారస మధు ధారల,
యోగిరాజు అతడి సాంగత్యాన
నటుడు, చతురుడని పిలుస్తూ,
చూడు చూడు, ఎలా ఎలా
నాట్యం చేస్తుందో మధుశాల!

41

మధువిక్రేత వాద్యకారుడై తెచ్చినాడు
సుర సుమధుర మధువీవేళ,
రాగిణులుగా మారి తాతెచ్చినది 'సాకీ'
తారలు మెరిసే మధుపాత్ర తన హస్తాల,
విక్రేత సంకేతాలతో వేగం
పెరిగెను లయం, ఆలాపనల,
శ్రోత గణం సంగీత మధుపాయిలు కాగా
ఝంకృతి వీణ ఈ మధుశాల!

42

చిత్రకారిణిగా మారి వచ్చినది సాకీ
మధు కలశాల తుల తన అరచేతుల,
వాటిని నిండారా నింపి సేవించగా
వివిధ వర్ణ మధువైనదీ వేళ,
మనశ్చిత్రాల నెవరైతే మరల మరల
సేవించారో వారు వెలిగేరు పలు వన్నెల;
ఆ చిత్రపటంపై నాట్యం చేస్తున్నది
ఒక మనోహర మధుశాల!

घनश्यामल अंगूर लता से
खिंचखिंच यह आती हाला,
अरूणकमलकोमल कलियों की
प्याली, फूलों का प्याला,
लोल हिलोरें साकी बनबन
माणिक मधु से भर जातीं,
हंस मत्त होते पीपीकर
मानसरोवर मधुशाला।।43।।

हिम श्रेणी अंगूर लतासी
फैली, हिम जल है हाला
चंचल नदियाँ साकी बनकर,
भरकर लहरों का प्याला
कोमल कूलकरों में अपने
छलकातीं निशिदिन चलतीं,
पीकर खेत खड़े लहराते,
भारत पावन मधुशाला।।44।।

वीर सुतों के हृदयरक्त की
आज बना रक्तिम हाला,
वीर सुतों के वर शीशों का
हाथों में लेकर प्याला,
अति उदार दानी साकी है
आज बनी भारतमाता,
स्वतंत्रता है तृषित कालिका,
बलिवेदी है मधुशाला।।45।।

43

ఘనశ్యామల ద్రాక్ష లతల
తీయగా తీయగా వచ్చిన మధువులా,
అరుణ కమల కోమల మైన మొగ్గలు
పాత్రికలై, పుష్పాలు పానపాత్రలలా,
అటు యిటు కదిలే 'సాకీ' ఆకు పచ్చని వనమై
మాణిక్యపు మధువు నింపుతున్న వేళ,
హంసలు తాగి, తాగి మత్తెక్కిన
మానస సరోవరమీ మధుశాల!

44

ద్రాక్ష లతలతో కూడిన హిమశ్రేణిలో
హిమజలమే మధువులా,
చంచలమైన నదులు 'సాకీ'గా,
నిండైన అలలు మధుపాత్రలా,
కోమలమైన చెరువులు కాలువలలో
తొణుకుతూ ప్రవహించేను రేయీ పగలు,
జలాలు సేవించి పొలాలు అలలై నిలిచే
పావన భారతమీ మధుశాల!

45

వీర కుమారుల హృదయ రక్తంతో
తయారైన ఎర్రని మధువులా,
వీర కుమారుల అద్దాల చేతుల
ప్రకాశించే మధుపాత్రలా,
అత్యంత ఉదారంగా దానం చేస్తున్నది
సాకీ నేడు భారత మాతగా,
స్వతంత్రమే కాళిక కోర్కెగా
బలిపీఠం నేడు మధుశాల!

दुतकारा मस्जिद ने मुझको
कहकर है पीनेवाला,
ठुकराया ठाकुरद्वारे ने
देख हथेली पर प्याला,
कहाँ ठिकाना मिलता जग में
भला अभागे काफिर को?
शरणस्थल बनकर न मुझे यदि
अपना लेती मधुशाला।।46।।

पथिक बना मैं घूम रहा हूँ,
सभी जगह मिलती हाला,
सभी जगह मिल जाता साकी,
सभी जगह मिलता प्याला,
मुझे ठहरने का, हे मित्रों,
कष्ट नहीं कुछ भी होता,
मिले न मंदिर, मिले न मस्जिद,
मिल जाती है मधुशाला।।47।।

सजें न मस्जिद और नमाजी
कहता है अल्लाताला,
सजधजकर, पर, साकी आता,
बन ठनकर, पीनेवाला,
शेख, कहाँ तुलना हो सकती
मस्जिद की मदिरालय से
चिर्रविधवा है मस्जिद तेरी,
सदासुहागिन मधुशाला।।48।।

46

నాకిష్టం లేదు మసీదు
అనే మధుపాన ప్రియుడిలా,
తుచ్ఛమిది అనే తుచ్ఛుడి చేతిలో
కనిపించిన పాన పాత్రలా,
ఎక్కడ దొరుకుతుంది కాస్త చోటు
దేవుని అంగీకరించని 'కాఫిర్'కు?
నాకిది శరణాలయమైనది
నాకాశ్రయమిచ్చును మధుశాల!

47

పథికుడనై నేను తిరుగుతున్నాను,
అన్నిచోట్లా దొరికే మధువులా,
అన్ని చోట్లా దొరుకుతుంది సాకీ,
అన్నిచోట్లా దొరికే మధుపాత్రలా,
మిత్రులారా, నాకు నిలవాల్సిన
కష్టమేమీ, ఎక్కడా రాలేదు;
మందిరమూ దొరకలేదు, మసీదూ లేదు,
కాని, దొరుకుతుంది మధుశాల!

48

మసీదు, నమాజు లేవంటే తప్పదు
దండన, అంటున్నాడు అల్లా భక్తుడలా,
సింగారించుకుని వస్తున్నది సాకీ
మధుపాయాల గుండె గణగణమనేలా,
షేక్, ఎక్కడున్నది శక్తి మసీదును
మదిరాలయంతో పోల్చేందుకు!
నీ మసీదు చిరకాలపు విధవ,
సదా మెత్తైదువ నా మధుశాల!

बजी नफीरी और नमाजी
भूल गया अल्लाताला,
गाज गिरी, पर ध्यानसुरा में
मग्न रहा पीनेवाला;
शेख, बुरा मत मानो इसको,
साफ़ कहूँ तो मस्जिद को
अभी युगों तक सिखलाएगी
ध्यान लगाना मधुशाला।।49।।

मुसल्मान औ' हिन्दू हैं दो,
एक, मगर, उनका प्याला,
एक, मगर, उनका मदिरालय,
एक, मगर, उनकी हाला;
दोनों रहते एक न जब तक
मस्जिदमन्दिर में जाते;
बैर बढ़ाते मस्जिदमन्दिर
मेल कराती मधुशाला।।50।।

कोई भी हो शेख नमाजी
या पंडित जपता माला,
बैर भाव चाहे जितना हो
मदिरा से रखनेवाला,
एक बार बस मधुशाला के
आगे से होकर निकले,
देखूँ कैसे थाम न लेती
दामन उसका मधुशाला।।51।।

49

తాగిన ఉనికిని, నమాజును
మరచిపోయిన అల్లా భక్తుడిలా,
పిడుగు పడినా, సురాధ్యానంలో
నిమగ్నుడైన మధుపాన ప్రియుడిలా,
షేక్, ఇతడిని చెడుగా అనుకోకు
నీకు మసీదు గురించి సరిగా చెప్పనీ!
ఇప్పుడు యుగాల వరకూ నేర్పిస్తుంది
ధ్యానమెలా చెయ్యాలో, మధుశాల!

50

ముసల్మానైనా, హిందువైనా
ఇద్దరికీ ఒకటే మధుపాత్రలా,
ఇద్దరికీ ఒకటే మదిరాలయం
ఒకటే ఇద్దరికీ మధువులా,
ఇద్దరూ ఒకటే వాళ్లు
మసీదు, మందిరంలోకి వెళ్లేవరకు;
వైరాన్ని సృష్టిస్తాయి మసీదు, మందిరం,
మేలు చేస్తుంది మరి, మధుశాల!

51

ఎవరైనా సరే నమాజ్ చేసినా షేక్‌లా,
లేక తిప్పినా పండితుడిలా జపమాల;
వీళ్లకు వైరి భావమే ఎంతైనా
మదిరాలయంపై ఆగ్రహజ్వాల,
ఒక్కసారి మధుశాల ముందుకు
వచ్చి వెళ్లిపో చాలు!
చూస్తాను నేను, స్తంభంలా నిలబడగా నీవు,
దాని కొంగునే కదా మధుశాల!

और रसों में स्वाद तभी तक,
दूर जभी तक है हाला,
इतरा लें सब पात्र न जब तक,
आगे आता है प्याला,
कर लें पूजा शेख, पुजारी
तब तक मस्जिदमन्दिर में
घूँघट का पट खोल न जब तक
झाँक रही है मधुशाला।।52।।

आज करे परहेज जगत, पर
कल पीनी होगी हाला,
आज करे इन्कार जगत पर
कल पीना होगा प्याला;
होने दो पैदा मद का महमूद
जगत में कोई, फिर
जहाँ अभी है मन्दिरमस्जिद
वहाँ बनेगी मधुशाला।।53।।

यज्ञअग्निसी धधक रही है
मधु की भट्टी की ज्वाला,
ऋषिसा ध्यान लगा बैठा है
हर मदिरा पीने वाला,
मुनिकन्याओंसी मधुघट ले
फिरतीं साकीबालाएँ
किसी तपोवन से क्या कम है
मेरी पावन मधुशाला।।54।।

52

అన్ని రసాలు ఇష్టమే అనిపిస్తాయి
మధువు దూరంగా ఉన్నవేళ,
అన్ని పాత్రలు అందంగానే కనిపిస్తాయి
మధుపాత్ర ముందుకు వచ్చేవరకిలా,
అప్పటి వరకు మసీదులో షేక్,
మందిరంలో పూజారి చేసుకోండి పూజ;
తలుపు అనే ముసుగు తెరిచి చూడు,
దర్శనమిస్తుంది మధుశాల!

53

ఈ రోజు చేయి పథ్యము,
రేపెలాగూ రుచి చూడాలి మధుజ్వాల!
ఈరోజు చేయి ఝంకారం, గోల
రేపుంటావు నిండిన పానపాత్రలా!
ఆనందపు రక్షకుడు పుట్టి పెరగనీ
ఈ జగతిలో ఎక్కడైనా, కాని;
మందిరం, మసీదులున్న చోటునే
అక్కడా ఉంటుంది మధుశాల!

54

యజ్ఞాగ్నుల్లా పైకి లేస్తున్నవి
మధువు తయారు చేసే బట్టీలీ వేళ,
ఋషుల్లా ధ్యానం చేస్తూ కూర్చున్న
మదిరాపాన ప్రియుల ఆనంద హేల!
ముని కన్యల్లా, మధుపాత్ర చేతనిడి
కలయ తిరుగుతున్న సాకీ బాల;
ఏ తపోవనానికన్నా తక్కువ
నా యీ పావన మధుశాల!

सोमसुरा पुरखे पीते थे,
हम कहते उसको हाला,
द्रोणकलश जिसको कहते थे,
आज वही मधुघट वाला;
वेदविहित यह रस्म न छोड़ो,
वेदों के ठेकेदारो,
युगयुग से है पुजती आई
नई नहीं है मधुशाला।।55।।

वही वारूणी जो थी सागर
मथकर निकली अब हाला,
रंभा की संतान जगत में
कहलाती 'साकीवाला';
देवअदेव जिसे ले आए,
संतमहंत मिटा देंगे!
किसमें कितना दमखम, इसको
खूब समझती मधुशाला।।56।।

कभी नहीं सुन पड़ता, 'इसने,
हा, छू दी मेरी हाला,
कभी न कोई कहता, 'उसने
जूठा कर डाला प्याला;
सभी जाति के लोग यहाँ पर
साथ बैठकर पीते हैं;
सौ सुधारकों का करती है
काम अकेली मधुशाला।।57।।

55

సోమరసాన్ని తాగుతూ మనం
దానిని పూజిస్తాం మధువులా,
ద్రోణ కలశమని పిలిచే దానిని
నేడది మధుపాత్ర మన హస్తాల;
వేదవిహితమని ఈ ఆచారాన్ని విడవకు,
వేదాల్ని విశ్వసించేవాడా!
యుగ యుగాల్నించి పూజింపబడ్తున్నది
ఇదేమీ కొత్తకాదు, మధుశాల!

56

ఎక్కడ వారుణి ఉందో అక్కడ ఉంది
సాగరం, మధిస్తే వచ్చిన మధువులా!
రంభ సంతాన జగతిలోనే
జనించింది సాకీ బాల!
దేవాసురులు తీసుకువచ్చిన దానినే
సంతమహంతులు తుడిచి పెడ్తున్నారు;
దేనిలో ఎంత మెరుపుందో, దానిని
బాగా ఎరుగును మధుశాల!

57

ఇక్కడ ఎప్పటికీ వినబడదీ మాట
'ఇతడు ముట్టుకున్నాడు నా మధువు నీవేళ',
ఇక్కడ ఎవరూ అనరు, అనబోరు
'అతడు ఎంగిలి చేసాడు నాపాత్రనిలా',
అన్ని జాతుల వాళ్లూ ఇక్కడ
పక్కపక్కనే కూర్చుని తాగుతారు;
వందమంది మధుపాయీలకు చేస్తుంది
ఒక్కరిగా పని మధుశాల!

श्रम, संकट, संताप, सभी तुम
भूला करते पी हाला,
सबक बड़ा तुम सीख चुके यदि
सीखा रहना मतवाला;
व्यर्थ बने जाते हो हरिजन,
तुम तो मधुजन ही अच्छे;
ठुकराते हरिमंदिरवाले,
पलक बिछाती मधुशाला।।58।।

एक तरह से सबका स्वागत
करती है साकीवाला,
अर्ज़विज्ञ में है क्या अन्तर
हो जाने पर मतवाला,
रंकराव में भेद हुआ है
कभी नहीं मदिरालय में,
साम्यवाद की प्रथम प्रचारक
है यह मेरी मधुशाला।।59।।

बार बार मैंने आगे बढ़,
आज नहीं माँगी हाला,
समझ न लेना इससे मुझको
साधारण पीने वाला,
हो तो लेने दो ऐ साकी,
दूर प्रथम संकोचों को;
मेरे ही स्वर से फिर सारी
गूँज उठेगी मधुशाला।।60।।

58

శ్రమ, సంకటం, సంతాపం ఇవన్నీ
మరిచిపోయేలా చేసే మధువులా,
దారి పెద్దది, తెలుసుకో దలుచుకుంటే
తెలుసుకో, ఇక్కడే మధుపాయిలా,
వ్యర్థంగా వెళ్లిపోతుంటారు భక్తిజనులు
దానికన్నా మధు భక్తుడివైతే మేలు!
తుచ్ఛమని తరిమేస్తారు హరిమందిరవాసులు
మరుక్షణం ఆదరిస్తుంది, మధుశాల!

59

అందరికీ ఒకే రకంగా స్వాగతం
పలుకుతున్నది సాకీ బాల,
విజ్ఞులకు, అజ్ఞానులకు మధ్య
అంతరమేమున్నది మత్తెక్కిన వేళ,
పేదా, గొప్పా అనే భేదమనేది
లేనేలేదీ మదిరాలయాన!
సామ్యవాద ప్రథమ ప్రచారకుడే
ఇక్కడ ఉన్న నా మధుశాల!

60

మరల మరల నేను వచ్చాను ముందుకు
నేను యాచించలేదు మధువీ వేళ,
అతడికి అర్థమయ్యేలా చెప్పు
నేనూ మామూలు తాగుబోతు కానిలా,
దూరం చేయమను ఆ సాకీని
నాలోని ప్రథమ సంకోచాలను,
నా గొంతు పెగిలితే మొత్తం పైకప్పు
ఎగసిపోతుందీ మధుశాల!

कल? कल पर विश्वास किया कब
करता है पीनेवाला
हो सकते कल कर जड़ जिनसे
फिर्रफिर आज उठा प्याला,
आज हाथ में था, वह खोया,
कल का कौन भरोसा है;
कल की हो न मुझे मधुशाला
काल कुटिल की मधुशाला।।61।।

आज मिला अवसर, तब फिर क्यों
मैं न छकूँ जी भर हाला,
आज मिला मौका, तब फिर क्यों
ढाल न लूँ जी भर प्याला,
छेड़छाड़ अपने साकी से
आज न क्यों जी भर कर लूँ,
एक बार ही तो मिलनी है
जीवन की यह मधुशाला।।62।।

आज सजीव बना लो, प्रेयसि,
अपने अधरों का प्याला,
भर लो, भर लो, भर लो इसमें
यौवनमधुरस की हाला,
और लगा मेरे होठों से
भूल हटाना तुम जाओ,
अथक बनूँ मैं पीनेवाला,
खुले प्रणय की मधुशाला।।63।।

61

రేపు? రేపటి మీద విశ్వాసమా
ఎప్పుడన్నా ఉందా మధుపాయీకిలా?
అయి ఉండవచ్చు, రేపనే చైతన్యం లేకుండా
మరల మరల మధుపాత్ర లేపుతున్నాడీ వేళ!
ఈరోజు చేతిలోకి వచ్చింది, అయిపోయింది
రేపటికి భరోసా ఏమున్నది?
రేపూ ఉంటుంది మధుశాల, ఉంటుంది
కుటిలమైన కాలంలోనూ, మధుశాల!

62

నేడు అవసరం తీరింది, మరల ఎప్పుడు
తాగుతానో తనివితీరా మధువిలా!
నేడు అవకాశం దొరికింది, మరల ఎప్పుడు
పైకెత్తుతానో మనసారా మధుపాత్రనిలా!
గుచ్చిగుచ్చి అడిగి మరీ మన 'సాకీ'ని
నేడెందుకు తాగుతున్నాను తృప్తిగా;
ఒక్కసారి కలిసామంటే చాలు
జీవితమంతా ఇక్కడే, మధుశాల!

63

ప్రేయసీ, సజీవంగా ఉంచు నేడు
నీ అధరాల మధుపాత్రనిలా,
నింపు, నింపు, నింపు, నిండుగా
యౌవన మధురిమల మధువునీవేళ,
దానిని నా పెదవులకు తాకించు
తప్పు క్షమించి వెళ్లిపో నీవు;
అలసట చెందదు మధుపాయీ
అంతా పుణ్యమే మధుశాల!

सुमुखि, तुम्हारा सुन्दर मुख ही
मुझको कंचन का प्याला,
छलक रही है जिसमें माणिर्क
रूप मधुर मादक हाला,
मैं ही साकी वनता, मैं ही
पीनेवाला वनता हूँ,
जहाँ कहीं मिल वैठे हर्मतुम
वहीं हो गई मधुशाला।।64।।

दो दिन ही मधु मुझे पिलाकर
ऊव उठी साकीवाला,
भरकर अव खिसका देती है,
वह मेरे आगे प्याला,
नाज़, अदा, अंदाजों से अव,
हाय, पिलाना दूर हुआ,
अव तो कर देती है केवल
फर्जअदाई मधुशाला।।65।।

छोर्टेसे जीवन में कितना
प्यार करूँ पी लूँ हाला,
आने के ही साथ जगत में
कहलाया 'जानेवाला'
स्वागत के ही साथ विदा की
होती देखी तैयारी,
वंद लगी होने खुलते ही,
मेरी जीवन मधुशाला।।66।।

64

సుముఖీ, నీ సుందరమోము
కనిపిస్తున్నది కాంచన మధుపాత్రలా,
మెరుస్తున్నది దానిలో మధురమైన
మధువు మత్తెక్కిస్తూ మాణిక్యంలా,
నేనే 'సాకీ'నౌతాను,
నేనే మధుపాయినౌతాను;
మనిద్దరం కలిసి కూర్చున్న
చోటు అవుతుంది మధుశాల!

65

రెండ్రోజులైంది మధువు తాగించి
విసుక్కుంటున్నది మధు బాల,
పాత్ర నింపి నన్ను దాటిపోయి
నాకన్నా వెనుక వారికిస్తున్నదీ వేళ,
విలాసమో, బాకీ అనో, ఊహాగానమో
తన చేతితో తాగించకుండా దూరమౌతున్నది;
మధువిస్తున్నది ఇప్పుడు కేవలం
అప్పు తీర్చినవారికే యీ మధుశాల!

66

ఈ చిన్ని జీవితంలో ఎంత ప్రేమ,
ఎంత మధువు తాగానిలా;
ఈ జగతిలోకి వచ్చిన వారిని
వెళ్లే వారంటుందేల?
స్వాగతం చెబుతూనే వీడ్కోలు,
చెప్పడానికి సిద్ధంగా ఉంది చూడు!
తెరుస్తుండగానే మూతబడుతున్నది
యీ నా జీవన మధుశాల!

क्या पीना, निर्द्वन्द्व न जब तक
ढाला प्यालों पर प्याला,
क्या जीना, निश्चिंत न जब तक
साथ रहे साकीवाला,
खोने का भय, हाय, लगा है
पीने के सुख के पीछे
मिलने का आनंद न देती
मिलकर के भी मधुशाला।।67।।

मुझे पिलाने को लाए हो
इतनी थोड़ीसी हाला!
मुझे दिखाने को लाए हो
एक यही छिछला प्याला!
इतनी पी जाने से अच्छा
सागर की ले प्यास मरूँ;
सिंधुतृषा दी किसने रचकर
बिंदु बराबर मधुशाला?।।68।।

क्या कहता है, रह न गई अब
तेरे भाजन में हाला,
क्या कहता है, अब न चलेगी
मादक प्यालों की माला;
थोड़ी पीकर प्यास बढ़ी तो
शेष नहीं कुछ पीने को;
प्यास बुझाने को बुलवाकर
प्यास बढ़ाती मधुशाला।।69।।

67

ఏమని తాగను నిదానంగా మధువు
పాత్ర తరువాత పాత్ర ఇవ్వకుంటే ఈ వేళ,
ఏమని జీవించను నిశ్చింతగా
నాకు తోడు లేకుంటే సాకీ బాల,
పోగొట్టుకుంటాననే భయమున్నది
తాగితే వచ్చే సుఖానికి వెనకాల;
కలుసుకున్న ఆనందం కానరావడం లేదు
కలుసుకున్నాక కూడా ఇక్కడ మధుశాల!

68

నాకు తాగించడానికి తీసుకువస్తున్నది
కొద్దిగా కూసింత మధువీవేళ!
నాకు చూపించడానికి తీసుకువస్తున్నది
ఇక్కడి ఒక లోతులేని పాత్రనిలా,
ఈ కొద్ది మధువు తాగితే సరిపోయేనా,
సముద్రమంత దప్పికతో చావనా;
సింధువంత దాహాన్ని తీర్చగలిగేనా
ఓ బిందువు, ఎలా మధుశాలా?

69

ఏం చెబుతున్నది, ఉండనని వెళ్లిన
నీ పాత్రలోని మధువీవేళ;
ఏం చెబుతున్నది, ఇప్పుడు పోనన్న
మధుపాత్రల మాల;
కొద్దిగా తాగితే దప్పిక పెరిగేను
తర్వాత తాగేందుకేమీ మిగిలేను?
దాహం తీరుస్తానని పిలిచి
దాహాన్నధికము చేసెను, మధుశాల!

लिखी भाग्य में जितनी बस
उतनी ही पाएगा हाला,
लिखा भाग्य में जैसा बस
वैसा ही पाएगा प्याला
लाख पटक तू हाथपाँव, पर
इससे कब कुछ होने का,
लिखी भाग्य में जो तेरे बस
वही मिलेगी मधुशाला।।70।।

कर ले, कर ले कंजूसी तू
मुझको देने में हाला,
दे ले, दे ले तू मुझको बस
यह टूटाफूटा प्याला;
मैं तो सब इसी पर करता,
तू पीछे पछताएगी;
जब न रहूँगा मैं, तब मेरी
याद करेगी मधुशाला।।71।।

ध्यान मान का, अपमानों को
छोड़ दिया जब पी हाला,
गौरव भूला, आया कर में
जब से मिट्टी का प्याला,
साकी की अंदाजभरी
झिड़की में क्या अपमान धरा,
दुनिया भर की ठोकर खाकर
पाई मैंने मधुशाला।।72।।

70

ఎంత భాగ్యం వ్రాసిపెట్టబడి ఉందో
అంతే మధువు దక్కునిలా,
ఎంత భాగ్యం వ్రాసిపెట్టబడి ఉంటే
అన్నే పాత్రల మధువు దొరికే నిల,
లక్షల మంది పడి లేస్తుంటారు,
ఎవరికి ఏమౌతుందో ఎవరికి తెలుసు,
ఎంత భాగ్యం వ్రాసిపెట్టబడి ఉంటే
అంతే భాగ్యమబ్బు, మధుశాల!

71

చేసుకో, చేసుకో, పిసినారితనంతో
నాకు మధువు నివ్వడంలో ఇవ్వేళ,
ఇవ్వులే, ఇవ్వులే, నాకు పగిలిన
పాత్రలో మధువును, నీ లీల,
నేను అంతా ఇలాగే చేస్తానులే
నీవు తర్వాత పశ్చాత్తాపపడతావు;
నేను ఇక్కడ లేకుండా పోయినాక
అప్పుడు గుర్తు తెచ్చుకుంటుంది మధుశాల!

72

మానావమానాల మీద ధ్యానాన్ని
మధువు తాగి మరచిపోతున్నానిలా;
గౌరవమూ మరచిపోయినాను,
మట్టిపాత్రలో సగం నింపి ఇచ్చిన వేళ;
'సాకీ'ని ఊహల్లో నింపుకుని
ధరిస్తున్నా చివాట్లలోని అవమానాన్ని;
ప్రపంచం నిండా మోసాలు తిని తిని
చివరికి చేరుకున్నాను మధుశాల!

क्षीण, क्षुद्र, क्षणभंगुर दुर्बल
मानव मिट्टी का प्याला,
भरी हुई है जिसके अन्दर
कटुमधु जीवन की हाला,
मृत्यु बनी है निर्दय साकी
अपने शर्तशत कर फैला,
काल प्रबल है पीनेवाला;
संसृति है यह मधुशाला।।73।।

प्यार्लेसा बढ़ हमें किसी ने
भर दी जीवन की हाला,
नशा न भाया, ढाला हमने
लेलेकर मधु का प्याला;
जब जीवन का दर्द उभरता
उसे दबाते प्याले से;
जगती के पहले साकी से,
जूझ रही है मधुशाला।।74।।

अपने अंगूरोंसे तन में
हमने भर ली है हाला,
क्या कहते हो, शेख, नरक में
हमें तपाएगी ज्वाला,
तब तो मदिरा खूब खिंचेगी
और पिएगा भी कोई,
हमें नरक की ज्वाला में भी
दीख पड़ेगी मधुशाला।।75।।

73

క్షీణ, క్షుద్ర, క్షణభంగుర, దుర్బల
మానవ మృత్తికాపాత్రలా,
దానిలో నింపబడి ఉన్నది
చేదైన జీవన మధువిలా,
దయలేని 'సాకీ' మృత్యువులా
వంద వందలుగా విస్తృతం కాగా,
కాలము ప్రబలమైనది, మధుపాయీ,
ఈ ప్రపంచమే ఒక మధుశాల!

74

చిన్ని పాత్రికలలో మనల్ని ఉంచి, ఎవరో
జీవన మధువుతో నింపినారిలా;
మొద్దుబారకమునుపే మనల్ని, ఎవరో
మధుపాత్రలో పడవేసినారిల;
ఎప్పుడైతే జీవన బాధ పైకుబుకుతుందో
దానిని ఒత్తి పెడతారు పాత్రలో;
ఈ జగతికి మొదటి 'సాకీ'తో
యుద్ధం చేస్తున్నది, మధుశాల!

75

మన ద్రాక్ష ఫలాలతోనే మన దేహాన్ని
మనమే నింపుకున్నాము మధువునిలా;
ఏమంటావు షేక్, కాల్చబడతామా
మనం నరకాగ్ని జ్వాలల?
ఎప్పుడైతే మదిర పూర్తిగా ఇంకిపోతుందో
అప్పుడు తాగుతాం ఇంకేదైనా;
మేము నరక జ్వాలలలో కూడా
చూస్తాము స్పష్టంగా మధుశాల!

यम आएगा लेने जब, तब
खूब चलूँगा पी हाला,
पीड़ा, संकट, कष्ट नरक के
क्या समझेगा मतवाला,
क्रूर, कठोर, कुटिल, कुविचारी
अन्यायी यमराजों के
डंडों की जब मार पड़ेगी,
आड़ करेगी मधुशाला।।76।।

यदि इन अधरों से दो बातें
प्रेम भरी करती हाला,
यदि इन खाली हाथों का जी
पल भर बहलाता प्याला,
हानि बता, तब, तेरी क्या है,
व्यर्थ मुझे बदनाम न कर;
मेरे टूटे दिल का है बस
एक खिलौना मधुशाला।।77।।

याद न आए दुखमय जीवन
इससे पी लेता हाला,
जग चिंताओं से रहने को
मुक्त, उठा लेता प्याला,
शौक, साध के और स्वाद के
हेतु पिया जग करता है,
पर मैं वह रोगी हूँ जिसकी
एक दवा है मधुशाला।।78।।

76

మృత్యువు కొనిపోవచ్చినపుడూ
బాగా మధువు తాగి వెళ్తానిలా,
పీడ, సంకట, కష్ట నరకమైనా
ఏమర్ధమవుతుంది మత్తెక్కిన వేళ?
క్రూర, కఠోర, కుటిల, కువిచార
అన్యాయపు యమరాజుల,
దండనాల దెబ్బలు పడినప్పుడూ
నాకండగా ఉంటుంది మధుశాల!

77

అయినా, ఈ అధరాలతో ప్రేమ భరితమైన
రెండు మాటలు మాట్లాడినానిలా,
అయినా, ఈ ఖాళీ చేతులతో
క్షణం సేపు వినోదిస్తాను పానపాత్రలా,
నీకు హాని ఏమున్నది, కష్టమేమిటి నీకు,
వ్యర్థంగా నాకు చెడుపేరు తేకు;
నా ముక్కలైన హృదయానికి చాలు
ఒక ఆటబొమ్మ, మధుశాలా!

78

దుఃఖమయ జీవనం గుర్తుకు రాదు
దానితో మధువును తాగే వేళ;
ప్రపంచపు చింతలను బాపుకోడానికి
మధుపాత్రలను లేవనెత్తుతానిలా;
షేక్, సాధువైనా, స్వాదు అయినా
హేతువును తాగుతున్నాను;
అటువంటి వ్యాధిగ్రస్త రోగిని నేను,
నాకున్న ఒకే ఒక మందు ఈ మధుశాల!

गिरती जाती है दिर्नप्रतिदिन,
प्रणयिनि, प्राणों की हाला,
भग्न हुआ जाता दिर्नप्रतिदिन,
सुभगे, मेरा तर्नप्याला,
रूठ रहा है मुझसे, रूपसि
दिर्नदिन यौवन का साकी,
सूख रही है दिर्नदिन, सुंदरि,
मेरी जीवर्नमधुशाला।।79।।

यम आएगा साकी वनकर
साथ लिए काली हाला,
पी न होश में फिर आएगा
सुर्राविसुध यह मतवाला;
यह अंतिम वेहोशी, अंतिम
साकी, अंतिम प्याला है;
पथिक, प्यार से पीना इसको,
फिर न मिलेगी मधुशाला।।80।।

ढलक रही हो तन के घट से,
संगिनि, जव जीवर्नहाला,
पात्र गरल का ले जव अन्तिम
साकी हो आनेवाला,
हाथ परस भूलें प्याले का,
स्वार्दसुरा जिह्वा भूले,
कानों में तुम कहती रहना
मधुकण, प्याला, मधुशाला।।81।।

79

పడిపోతున్నది దినమూ, ప్రతి దినమూ
ప్రణయిని, ప్రాణాల మధు పానీయంలా,
భగ్నమవుతున్నది, దినమూ, ప్రతిదినమూ
సుభగినీ, నా దేహపు పానపాత్ర ఇలా,
కలహిస్తున్నది, దినమూ, ప్రతి దినమూ
రూపసీ, యవ్వనపు సాకీ;
సుఖమున్నది, దినమూ, ప్రతి దినమూ
సుందరీ, నా జీవన మధుశాల!

80

యముడనే మృత్యువు వస్తాడు 'సాకీ' రూపాన
తనతో తెస్తాడు నల్లటి మధువిలా,
తాగి స్పృహలో లేనపుడు వస్తాడు మరల
సురవిసుధుడై మత్తెక్కి ఉన్నవేళ;
ఇది అంతిమ స్పృహరాహిత్యం, ఆఖరి
సాకీ, అంతిమ పానపాత్రలా;
పధికుడా, ప్రేమతో సేవించు దీనిని,
మరల దొరకదు మధుశాల!

81

తనువనే ఘటంలో దొర్లుతున్నది
శిలాపాత్ర జీవన మధుపానీయాల,
గరళం నిండిన పాత్రను తీసుకున్నప్పుడు
వస్తున్న అంతిమ సాకీ బాల,
హస్తాలు మరచిపోతాయి పానపాత్రల
నాలుక మరిచిపోతుంది స్వాదు సురల;
చెవుల్లో నీవు చెబుతూ ఉండు,
మధుకణం, మధుపాత్ర, మధుశాల.

मेरे अधरों पर हो अन्तिम
वस्तु न तुलसीदल, प्याला,
मेरी जिह्वा पर हो अन्तिम
वस्तु न गंगाजल, हाला,
मेरे शव के पीछे चलनें
वालो, याद इसे रखना
'राम नाम है सत्य' न कहना,
कहना 'सच्ची मधुशाला'। ।82। ।

मेरे शव पर वह रोए, हो
जिसके आँसू में हाला,
आह भरे वह, जो हो सुरभित
मदिरा पीकर मतवाला,
दें मुझको वे कंधा जिनके
पद मर्दडगमग होते हों,
और जलूँ उस ठौर, जहाँ पर
कभी रही हो मधुशाला। ।83। ।

और चिता पर जाय उँडेला
पात्र न घृत का, पर प्याला
घंट बँधे अंगूर लता में,
नीर न भरकर, भर हाला,
प्राणप्रिये, यदि श्राद्ध करो तुम
मेरा, तो ऐसे करना
पीनेवालों को बुलवाकर,
खुलवा देना मधुशाला। ।84। ।

82

నా అధరాలపై అంతిమ వస్తువులు
తులసీ దళాలు వద్దు, మధుపాత్రలు చాలా!
నా నాలుకపై అంతిమ వస్తువులు
గంగాజలాలు కాదు, మధువు వరదలా!
నా శవం వెనుక నడిచేవాళ్లు
గుర్తుంచుకోవాలి ఇది బాగా!
'రామ నామమే సత్యం' అనవద్దు,
అనండి– 'సత్యమే మధుశాల!'

83

నా శవంపై పడి ఏడ్చేవాళ్ల
కన్నీళ్లలో ప్రవహించు మధువులా,
నిట్టూర్పు విడిచేవాళ్ల ఊపిరి
మదిరతో మత్తెక్కిన పరిమళంలా,
ఎవరి భుజాలైతే నన్ను స్మశానానికి మోసాయో
వాళ్ల పాదాలు మత్తుగా తడబడగా;
ఆ చోటును జ్వలింపచేస్తాను, అక్కడే
ఎప్పటికీ నిలిచి ఉంటుంది మధుశాల!

84

చితిపై బోర్లా తిప్పేది నేతి పాత్ర కారాదు
మధుపాత్ర కావాలి ఆ వేళ,
గంటను ద్రాక్ష లతలతో బంధించి
నీటితో తడపకు, మధువుతో తడుపు ఇలా!
ప్రాణప్రియా, నన్ను శుద్ధి చేయాలనుకుంటే
శుద్ధి చేయగలవు ఈ విధంగా;
మధుపాయీలను పదిమందిని పిలిచి
తెరిపించు మీ మధుశాల!

नाम अगर पूछे कोई तो
कहना बस पीनेवाला,
काम ढालना और ढलाना
सबको मदिरा का प्याला,
जाति, प्रिये, पूछे यदि कोई,
कह देना दीवानों की,
धर्म बताना, प्यालों की ले
माला जपना मधुशाला।।85।।

ज्ञात हुआ यम आने को है
ले अपनी काली हाला,
पंडित अपनी पोथी भूला,
साधू भूल गया माला,
और पुजारी भूला पूजा,
ज्ञान सभी ज्ञानी भूला,
किन्तु न भूला मरकर के भी
पीनेवाला मधुशाला।।86।।

यम ले चलता है मुझको तो,
चलने दे लेकर हाला,
चलने दे साकी को मेरे
साथ लिए कर में प्याला;
स्वर्ग, नरक या जहाँ कहीं भी
तेरा जी हो लेकर चल;
ठौर सभी हैं एक तरह के
साथ रहे यदि मधुशाला।।87।।

85

ఎవరైనా నా పేరడిగితే చెప్పగలవు,
'మధుపాయి' అని చక్కటి స్వరాల,
పని ఇవ్వు లేదా ఇప్పించు,
అందరికీ ఇవ్వు నిండిన మధుపాత్రల;
ఎవరినీ, ప్రియా, నీ జాతి ఏమిటని అడగకు
చెప్పు అతడిది పిచ్చివాళ్ల జాతి అనీ,
ధర్మం వచించు, మధుపాత్రల
జపమాల తిప్పుతూ, మధుశాల!

86

జ్ఞాతిగా వస్తున్నాడు మృత్యువు
తీసుకో అతడి నల్లని మధువీవేళ,
పండితుడు మరచినాడు పుస్తకాన్ని,
సాధువు మరచినాడు జపమాల,
పూజారి మరచినాడు పూజను,
జ్ఞాని తన జ్ఞానాన్ని మరచినాడిల;
మరణించి కూడా మరవలేదు
మధుపాయి తన మధుశాల!

87

యముడు తీసుకువెళ్తాడు నన్ను,
వెళ్లేప్పుడు తీసుకుంటాను మధువు చాలా,
వెళ్లేప్పుడు 'సాకీ' నడిగి తీసుకుంటాను,
పానపాత్రను నాతో తీసుకువెళ్లేలా,
స్వర్గం, నరకం ఎక్కడికైనా సరే
నీతో ఈ జీవితాన్ని తీసుకువెళ్లు;
అందరికీ లభించే ఒకే తరహా చోటూ
తోడుండేదీ ఈ మధుశాల!

पाप अगर पीना, समदोषी
तो तीनों साकी वाला
नित्य पिलानेवाला प्याला,
पी जानेवाली हाला;
साथ इन्हें भी ले चल मेरे
न्याय यही वतलाता है,
कैद जहाँ मैं हूँ, की जाए
कैद वहीं पर मधुशाला।।88।।

शांत सकी हो अव तक, साकी,
पीकर किस उर की ज्वाला,
'और, और' की रटन लगाता
जाता हर पीनेवाला,
कितनी इच्छाएँ हर जाने
वाला छोड़ यहाँ जाता!
कितने अरमानों की वनकर
कव्र खड़ी है मधुशाला।।89।।

जो हाला मैं चाह रहा था,
वह न मिली मुझको हाला,
जो प्याला मैं माँग रहा था,
वह न मिला मुझको प्याला,
जिस साकी के पीछे मैं था
दीवाना, न मिला साकी,
जिसके पीछे मैं था पागल,
हा, न मिली वह मधुशाला।।90।।

88

తాగడం పాపమయ్యేట్లయితే, ముగ్గురు
సమదోషులు, సాకీబాల;
నిత్యం తాగించే పానపాత్ర,
తాగితే మత్తెక్కించే మధుజ్వాల;
నాతోపాటు ఈ ముగ్గురినీ తీసుకురా,
న్యాయమంటే ఇదే మాట్లాడతాను!
నేనెక్కడ ఖైదీనైతే, అక్కడే వాళ్లూ
ఖైదీలుగా ఉండేదీ మధుశాల!

89

ఇప్పటి వరకు శాంతంగా ఉన్నాను 'సాకీ'
తాగితే రొమ్ములో రగిలేను జ్వాల;
ఇంకా, ఇంకా, అని వల్లె వేస్తుంటాడు
ప్రతి మధుపాయీ తాగే వేళ;
ఎన్ని కోరికలనైనా, వెళ్లేవాడు,
ఇక్కడే విడిచి పోతాడు,
ఎన్నో కోరికలను తయారుచేసినా
ఇక్కడే ఉన్నది మధుశాల!

90

ఏ మధువునైతే నేను కోరుకుంటున్నానో
ఆ మధువు నాకు లభించలేదివ్వాళ,
ఏ మధుపాత్రనైతే నేను కొనాలనుకుంటునానో
ఆ మధుపాత్ర నాకు లభించలేదెలా?
ఏ 'సాకీ' వెనక నేను తిరుగుతున్నానో
పిచ్చివాడిలా, ఆమె దొరకలేదిల!
దేని వెనుక నేను ఉన్మత్తుడినై ఉన్నానో
అక్కడా కనిపించలేదు మధుశాల!

देख रहा हूँ अपने आगे
कब से माणिर्कसी हाला,
देख रहा हूँ अपने आगे
कब से कंचन का प्याला,
'बस अब पाया!' कह कह
कब से दौड़ रहा इसके पीछे,
किन्तु रही है दूर क्षितिर्जसी
मुझसे मेरी मधुशाला।।91।।

कभी निराशा का तम घिरता,
छिप जाता मधु का प्याला,
छिप जाती मदिरा की आभा,
छिप जाती साकीबाला,
कभी उजाला आशा करके
प्यासा फिर चमका जाती,
आँखमिचौनी खेल रही है
मुझसे मेरी मधुशाला।।92।।

'आ आगे' कहकर कर पीछे
कर लेती साकीबाला,
होंठ लगाने को कहकर हर
बार हटा लेती प्याला;
नहीं मुझे मालूम कहाँ तक
यह मुझको ले जाएगी,
बढ़ाबढ़ाकर मुझको आगे,
पीछे हटती मधुशाला।।93।।

91

చూస్తున్నాను మనకు ముందు
ఎక్కడున్నది మధువు మాణిక్యంలా!
చూస్తున్నాను మనకు ముందు
ఎక్కడున్నది మధుపాత్ర కాంచనంలా?
'అదుగో దొరికింది' – అంటూ, అంటూ
ఎప్పట్నుంచి పరిగెడ్తున్నాను దాని వెనుక!
కాని, ఎక్కడో దూరాన క్షితిజరేఖ
వద్ద ఉన్నది నా మధుశాల!

92

ఎప్పుడైతే నిరాశా చీకటి అలుముకుంటుందో
మాయమవుతుంది మధుపాత్ర అలా,
మాయమైపోతుంది మదిరాకాంతి,
మాయమవుతుంది సాకీ బాల;
ఎప్పుడైతే ఆశల వెలుగు ప్రకాశిస్తుందో,
దాహం మెరుపులా మెరుస్తుంది;
దాగుడు మూతలాడుతుంది
నాతో నా మధుశాల!

93

'రా, ముందుకు రా' అంటూ వెనక్కి
తీసుకు వెళ్తున్నది సాకీబాల,
'పెదాలతో స్పృశించు' –అంటూనే
మధుపాత్రను లాగేస్తున్నదేల!
నన్నెక్కడికి తీసుకువెళ్తున్నదో
నాకెప్పటికీ తెలియడం లేదు;
పెద్దపెద్దగా నన్ను ముందుకు పంపి
వెనక వెనకే ఆగిపోతుందీ మధుశాల!

हाथों में आर्नेजाने में, हाय,
फिसल जाता प्याला,
अधरों पर आर्नेजाने में,
हाय, ढलक जाती हाला;
दुनिया वालो, आकर मेरी
किस्मत की खूबी देखो
रहरह जाती है बस मुझको
मिलतेमिलते मधुशाला।।94।।

प्राप्य नहीं है तो, हो जाती
लुप्त नहीं फिर क्यों हाला,
प्राप्य नहीं है तो, हो जाता
लुप्त नहीं फिर क्यों प्याला;
दूर न इतनी, हिम्मत हारूँ,
पास न इतनी, पा जाऊँ;
व्यर्थ मुझे दौड़ाती मरू में,
मृगजल बनकर मधुशाला।।95।।

मिले न, पर, ललचाललचा क्यों
व्याकुल करती है हाला,
मिले न, पर, तरसातरसाकर
क्यों तड़पाता है प्याला,
हाय, नियति की विषम लेखनी
मस्तक पर यह खोद गई
दूर रहेगी मधु की धारा,
पास रहेगी मधुशाला!।।96।।

94

చేతుల్లోకి వస్తూ పోతూనే, అయ్యో,
తొణికిసలాడే మధుపాత్రలా,
అధరాలపై వస్తూ పోతూనే, అయ్యో,
తొణికిపడే మధుపానీయంలా;
ప్రపంచ ప్రజలారా, వచ్చి
నా అదృష్టాన్ని సరిగా చూడండి,
నాతో ఎప్పుడూ ఉంటుంది
నాతో కలిసి మెలిసి, మధుశాల!

95

ప్రాప్యమే లేకుంటే లేకపోనీ
లుప్తం కాలేదెందుకని మధువీ వేళ!
ప్రాప్యం లేకుంటే సరేలే
లుప్తం కాలేదెందుకని మధుపాత్ర ఇలా;
దూరమెంత? ధైర్యం ఓడిపోయింది,
ఎంత దగ్గర? నడచిపోతాను;
వ్యర్థంగా పరిగెత్తిస్తే చనిపోతాను,
ఎండమావి అవుతుంది మధుశాల!

96

కలవకపోతే సరే, ఈ పేరాశ, మోహమేల
వ్యాకులం కలిగిస్తున్నది మధువీ వేళ;
కలవకపోతే సరే, ఆశపెట్టి, ఆశపెట్టి
ఎందుకు ఆడుతున్నది మధుపాత్ర విలవిలా!
అయ్యో, నియతి కున్న విషమలేఖిని
తలపై శిరస్త్రాణాన్ని కోల్పోయింది!
దూరంగా ఉంటున్నది మధుధార,
దగ్గరే ఉన్నది మధుశాల!

मदिरालय में कब से बैठा
पी न सका अब तक हाला,
यत्न सहित भरता हूँ, कोई
किन्तु उलट देता प्याला;
मानवबल के आगे निर्बल
भाग्य सुना विद्यालय में,
'भाग्यप्रबल, मानव निर्बल' का
पाठ पढ़ाती मधुशाला।।97।।

किस्मत में था खाली खप्पर,
खोज रहा था मैं प्याला;
ढूँढ़ रहा था मैं मृगनयनी,
किस्मत में थी मृगछाला;
किसने अपना भाग्य समझने
में मुझसा धोखा खाया;
किस्मत में था अवघटमरघट,
ढूँढ़ रहा था मधुशाला।।98।।

उस प्याले से प्यार मुझे जो
दूर हथेली से प्याला,
उस हाला से चाव मुझे जो
दूर अधरमुख से हाला;
प्यार नहीं पा जाने में है,
पाने के अरमानों में!
पा जाता तब, हाय, न इतनी
प्यारी लगती मधुशाला।।99।।

97

ఎంతసేపు కూర్చున్నా ఈ మదిరాలయాన
ఇప్పటి వరకు తాగలేదు మధువీవేళ,
అంచుల నిండా నింపినట్లే నింపి
బోర్లా తిప్పి ఇస్తున్నారు పానపాత్ర నిలా;
మానవ బలం ముందు నిర్బల భాగ్యం
గురించి విన్నాను విద్యాలయంలోన!
'భాగ్యం ప్రబలం, మానవుడు నిర్బలుడు'–
పాఠాన్ని చదువుతున్నదీ మధుశాల!

98

అదృష్టం రాసిపెట్టి ఉంది ఖాళీ బుర్ర.
నేను వెదుకుతున్నాను మధువుకై ఇల,
మృగనయని కోసం వెదుకుతున్నాను
అదృష్టం దొరుకుతోంది మృగచర్మంలా,
ఎవరు ఇది నా భాగ్యమనుకుని
నాలా ధోకా తిన్నవారెవరు;
అదృష్టం రాసిపెట్టి ఉంది దుర్గమ స్మశానం,
నేను వెదుకుతున్నాను మధుశాల!

99

మధుపాత్ర మీద నాకున్న ప్రేమ
నా హస్తాన ఉన్న పాత్రను దూరం చేస్తున్నదిలా!
మధువు మీద నాకున్న చాపల్యం, ప్రేయసి
అధర మధువు నుంచి దూరం చేస్తున్నదేల?
పొందడంలో గొప్ప ప్రేమలేదు
పొందడానికి పడిన అవమానం వల్ల;
ఎప్పుడైతే పొందుతానో, అయ్యో, అప్పుడు
ఇంత ప్రేమ ఉండదీ మధుశాల!

साकी के है पास तनिकसी
श्री, सुख, संपति की हाला,
सब जग है पीने को आतुर
लेले किस्मत का प्याला;
रेलठेल कुछ आगे बढ़ते,
बहुतेरे दबकर मरते;
जीवन का संघर्ष नहीं है,
भीड़ भरी है मधुशाला।।100।।

साकी, जब है पास तुम्हारे
इतनी थोड़ीसी हाला,
क्यों पीने की अभिलाषा से,
करते सबको मतवाला;
हम पिसपिसकर मरते हैं;
तुम छिपछिपकर मुसकाते हो;
हाय, हमारी पीड़ा से है
क्रीड़ा करती मधुशाला।।101।।

साकी, मरखपकर यदि कोई
आगे कर पाया प्याला,
पी पाया केवल दो बूँदों
से न अधिक तेरी हाला,
जीवन भर का, हाय, परिश्रम
लूट लिया दो बूँदों ने,
भोले मानव को ठगने के
हेतु बनी है मधुशाला।।102।।

100

సాకీ వద్ద ఉన్నది కొంచెం కొంచెం
సిరులు, సుఖము, సంపదల మధుహేల;
ప్రతిచోటా తాగడానికి ఆతురత,
తీసుకో అదృష్టపు మధుపాత్రనిలా;
ఉరుకులు పరుగుల్తో ముందుకురికితే
అనేకులు చస్తారు తొక్కిసలాటలో;
జీవన సంఘర్షణ లేదిక్కడ
క్రిక్కిరిసి ఉన్నది మధుశాల!

101

సాకీ, నీవద్ద నేనున్నప్పుడు
ఇంత తక్కువ మధువు పొయ్యాలా!
తాగాలనే అభిలాషతో ఎందుకు
అందరికీ మత్తెక్కిస్తావిలా?
మేం నలిగి నలిగి చస్తున్నాం
నీవు చాటుమాటుగా నవ్వుతున్నావు;
అయ్యో, మమ్మల్నిలా పీడించడం
నీకొక క్రీడ, మధుశాలా!

102

సాకీ, చచ్చీ చెడీ ముందుకు వచ్చి
అందుకున్నాను మధుపాత్రనిలా,
అందులో ఇంతాజేసి ఉన్నాయి
రెండు చుక్కల మధువీ వేళ;
జీవితమంతా చేసిన శ్రమ, అయ్యో,
ఈ రెండు చుక్కలు కాజేసాయే;
అమాయకపు మానవుడిని దోచేందుకు
ఆహా, హేతువయ్యిందీ మధుశాల!

जिसने मुझको प्यासा रक्खा
बनी रहे वह भी हाला,
जिसने जीवर्नभर दौड़ाया
बना रहे वह भी प्याला;
मतवालों की जिह्वा से हैं
कभी निकलते शाप नहीं,
दुखी बनाया जिसने मुझको
सुखी रहे वह मधुशाला। ।103। ।

नहीं चाहता, आगे बढ़कर
छीनूँ औरों की हाला,
नहीं चाहता, धक्के देकर,
छीनूँ औरों का प्याला
साकी, मेरी ओर न देखो
मुझको तनिक मलाल नहीं,
इतना ही क्या कम आँखों से
देख रहा हूँ मधुशाला। ।104। ।

मद, मदिरा, मधु, हाला सुर्नसुन
कर ही जव हूँ मतवाला,
क्या गति होगी जव अधरों के
नीचे आएगा प्याला,
साकी मेरे पास न आना
मैं पागल हो जाऊँगा;
प्यासा ही मैं मस्त, मुवारक
हो तुमको ही मधुशाला। ।105। ।

103

ఎవరైతే నాలో దాహాన్ని రగిల్చారో
వారే మధువుగా మారారిలా;
ఎవరైతే నన్ను జీవితమంతా పరిగెత్తించారో
వారే మారినారు మధుపాత్రలా;
మత్తెక్కిన వారి నాలుక మీద
శాపాలెప్పుడూ రావులే!
ఎవరైతే నన్ను దుఃఖితుడిగా చేసారో
వారు సుఖంగా ఉంటారు, మధుశాలా!

104

నే కోరుకోను, ముందుకు పోయి, ఇంకొకరి
మధువును లాక్కోవాలని ఎలాగోలా,
నేను కోరుకోను, ధక్కా ఇచ్చి బెదిరించి
ఇంకొకరి మధుపాత్రను లాక్కోవాలనలా,
సాకీ, నావేపు చూడకు
నాకు కొంచెం కూడా దుఃఖం లేదు;
ఇంతకన్నా చిన్నవైన కన్నులతో
చూస్తున్నానీ మధుశాల!

105

మత్తు, మదిర, మధువు, పానీయం
వినివిని మత్తెక్కి ఉన్నవాడిలా,
ఏ గతి అవుతుంది అధరాల కిందకు
మధుపాత్ర వచ్చిన వేళ,
సాకీ, నా వద్దకు రావద్దు, సుమా!
నేను పిచ్చివాడినై పోగలను;
దాహం అధికంగా ఉన్నది, శుభం
కలుగు గాక మీకు, మధుశాలా!

क्या मुझको आवश्यकता है
साकी से माँगूँ हाला,
क्या मुझको आवश्यकता है
साकी से चाहूँ प्याला,
पीकर मदिरा मस्त हुआ तो
प्यार किया क्या मदिरा से!
मैं तो पागल हो उठता हूँ
सुन लेता यदि मधुशाला।।106।।

देने को जो मुझे कहा था,
दे न सकी मुझको हाला,
देने को जो मुझे कहा था
दे न सका मुझको प्याला;
समझ मनुज की दुर्वलता में
कहा नहीं कुछ भी करता,
किंतु स्वयं ही देख मुझे अव
शरमा जाती मधुशाला।।107।।

एक समय संतुष्ट वहुत था
पा मैं थोड़ीसी हाला,
भोलासा मेरा साकी,
छोटासा मेरा प्याला;
छोटेसे इस जग को मेरे
स्वर्ग वलाएँ लेता था,
विस्तृत जग में, हाय गई खो
मेरी नन्हीं मधुशाला।।108।।

106

నాకేమి ఆవశ్యకత ఉందని
సాకీని మధువు యాచించడమిలా!
నాకేమి ఆవశ్యకత ఉందని
సాకీని మధుపాత్ర నిమ్మని అడగడమిలా!
మస్తుగా మదిర తాగి మత్తెక్కినాక
ప్రేమ ఎవరిపై, మధువుపై కాదా!
నేను పిచ్చివాడినై లేస్తున్నాను,
విని, తీసుకుంటాలే, మధుశాలా!

107

ఇమ్మని అడిగిన వారెవరూ
నాకు మధువును ఇవ్వరేమిలా!
ఇమ్మని అడిగిన వారెవరూ
నాకు మధుపాత్రను ఇవ్వరేమిలా!
మనుషుల దుర్బలతను అర్థం చేసుకో
ఎక్కడా ఎవరూ ఏమీ చేయరు;
కాని, స్వయంగా నన్ను చూడు, ఇప్పుడు
సిగ్గు వెదలిపోతుంది, మధుశాల!

108

ఒక సమయాన సంతోషం ఉండింది
కొద్ది మధువు దొరికితేనే చాలా!
అమాయకురాలు నా సాకీ
చాలా చిన్నది నా పానపాత్రలా!
ఈ చిన్ని ప్రపంచంలో నాకు
స్వర్గాన్ని తయారు చేసి ఇచ్చేది;
విస్తృత జగతిలో కోల్పోయాను
అయ్యో, నా చిన్ని మధుశాల!

बहुतेरे मदिरालय देखे,
बहुतेरी देखी हाला,
भाँतिभाँति का आया मेरे
हाथों में मधु का प्याला,
एकएक से बढ़कर, सुन्दर
साकी ने सत्कार किया,
जँची न आँखों में, पर कोई
पहली जैसी मधुशाला।।109।।

एक समय छलका करती थी
मेरे अधरों पर हाला,
एक समय झूमा करता था
मेरे हाथों पर प्याला,
एक समय पीनेवाले, साकी,
आलिंगन करते थे;
आज बनी है निर्जन भरघट,
एक समय थी मधुशाला।।110।।

जला हृदय की भट्टी खींची
मैंने आँसू की हाला;
छलछल छलका करता इससे
पलपल पलकों का प्याला;
आँखें आज बनी हैं साकी,
गाल गुलाबी पी होते;
कहो न विरही मुझको, मैं हूँ
चलतीफिरती मधुशाला।।111।।

109

చూసాను అనేక మదిరాలయాలను,
చూసాను అనేక రకాల మధువుల;
తిరిగి తిరిగిన ప్రతిచోటా
నా చేతుల్లోకి వచ్చిన పానపాత్రలా;
ఒకదానిని మించి ఒకరు, సుందర,
సాకీ బాలలు చేసిరి నాకు సత్కారాలు;
కనులకెన్నో నచ్చాయి, కానీ ఏదీ
మొదటి దానిలా లేదు, మధుశాల!

110

ఒక సమయంలో తొణికిసలాడేది
నా పెదవులపైన మధువిలా,
ఒక సమయంలో మెరుస్తూ ఉండేవి
నా చేతుల్లో మధుపాత్రలలా,
ఒక సమయంలో మధుపాయి, సాకీ
ఆలింగనం చేసుకునేవారు హాయిగా,
నేడిది మారినది నిర్జన వాటికగా,
ఒక సమయాన ఇది మధుశాల!

111

రగిలే హృదయపు బట్టీ నుంచి నేను
లాగాను కన్నీటి మధువు నీవేళ;
జలజల కారుతూ తొణికింది
క్షణక్షణం కనురెప్పల పాత్రలోకిలా;
కనులీనాడు మారినాయి 'సాకీ'గా
చెక్కిలి గులాబీ తాగుతున్నదిగా;
నాకు విరహం గురించి చెప్పవలదు
నేనూ మర్యాదగా మసిలే మధుశాల

कितनी जल्दी रंग वदलती
है अपना चंचल हाला,
कितनी जल्दी रिसने लगता
madhushalaहाथों में आकर प्याला,
कितनी जल्दी साकी का
आकर्षण घटने लगता है;
प्रात नहीं थी वैसी, जैसी
रात लगी थी मधुशाला। ।112। ।

बूँदबूँद के हेतु कभी
तुझको तरसाएगी हाला,
कभी हाथ से छिन जाएगा
तेरा यहा मादक प्याला;
पीनेवाले, साकी की मीठी
वातों में मत आना;
मेरे भी गुण यों ही गाती
एक दिवस थी मधुशाला। ।113। ।

छोड़ा मैंने पंथमतों को
तव कहलाया मतवाला,
चली सुरा मेरा पग धोने
तोड़ा मैंने जव प्याला;
अव मानी मधुशाला मेरे
पीछेपीछे फिरती है,
क्या कारण? अव छोड़ दिया है
मैंने जाना मधुशाला। ।114। ।

112

ఎంత వేగంగా రంగులు మారుస్తుంది, చూడు,
ఈ చంచల మధుపానీయపు లీల;
ఎంత త్వరగా రోషపూరితమవుతాయి
చేతుల్లోకి రాగానే ఈ మధుపాత్రలిలా!
ఎంత త్వరగా సాకీ ఆకర్షణ
తగ్గినట్లు కనిపిస్తుంది ఎందుకలా?
ఉదయాన అలా ఉండదు, రాత్రి
ఎలా ఉందో అలా, మధుశాల!

113

ప్రేమలోని చుక్కచుక్కా నిన్ను
తహతహ లాడిస్తుంది మధువులా,
నీ చేతుల్లోంచి ఎప్పుడు లాగి
వేయబడ్తుందో ఈ పానపాత్ర ఇలా;
మధుపాన ప్రియులారా, సాకీ
తీయని మాటలకు పడిపోవద్దు;
నా మంచి గుణాలనూ గానం చేస్తుంది
ఏదో ఒకరోజు మధుశాల!

114

ఆచారపరులను వదిలేసాను నేను
'తాగుబోతు' అనగానే అలా,
నా అంగీ కడగడానికి మధువు వొలికింది
నేను పానపాత్రను విరగగొట్టగానే ఇలా,
ఇప్పుడు అభిమానపు మధుశాల
తిరుగుతున్నది నా వెనక వెనక;
ఏమిటి కారణం? నేను వదిలేసాను కదా,
వెళ్లడం లేదిప్పుడు మధుశాల!

यह न समझना, पिया हलाहल
मैंने, जब न मिली हाला,
तब मैने खप्पर अपनाया
ले सकता था जब प्याला;
जले हृदय को और जलाना
सूझा, मैने मरघट को
अपनाया जब इन चरणों में
लोट रही थी मधुशाला। ।115। ।

कितनी आई और गई थी
इस मदिरालय में हाला,
टूट चुकी अब तक कितने ही
मादक प्यालों की माला,
कितने साकी अपनाअपना
काम खतम कर दूर गए;
कितने पीनेवाले आए,
किन्तु वही है मधुशाला। ।116। ।

कितने होठों को रक्खेगी
याद भला मादक हाला,
कितने हाथों को रक्खेगा
याद भला पागल प्याला,
कितनी शक्लों को रक्खेगा
याद भला भोला साकी,
कितने पीनेवालों में हैं
एक अकेली मधुशाला। ।117। ।

115

అలా అనుకోవద్దు, మధువు దొరకక
హాలాహలం తాగానని ఈ వేళ,
ఖప్పరం దగ్గరకు తీసుకున్నట్లే
పానపాత్రనూ తీసుకువస్తానిలా,
జ్వలిస్తున్న హృదయాన్ని జ్వలింపచేయడం
తెలియజేయి, స్మశానాన్ని నాదిగా,
దగ్గరకు తీసుకున్నాను, ఆ చరణాలలోనే
తిరిగి వస్తున్నది, మధుశాల!

116

ఎంత వచ్చింది, ఎంత పోయింది
ఈ మదిరాలయంలో మధువు ఇలా,
ఎన్ని పగిలిపోయాయి ఇప్పటి వరకు
ఇక్కడ పానపాత్రలమాల;
ఎంతమంది సాకీలు ఇక్కడ పని ముగించి
దూరంగా వెళ్లిపోయారు?
ఎందరు మధుపాన ప్రియులు వచ్చారు
అయినా ఉన్నది అక్కడే మధుశాల!

117

ఎందరి పెదవులపై నిలిచి వున్నది,
జ్ఞాపకాల మత్తు ఈ మధువులా?
ఎందరి హస్తాలలో నిలిచి వున్నది,
జ్ఞాపకాల స్పర్శ ఈ మధుపాత్రలలా!
ఎందరి వదనాలలో నిలిచి ఉన్నది
జ్ఞాపకాల పరంపరలో సాకీ బాల!
ఎందరి మధుపాయీలకు గుర్తున్నది
ఒక ఒంటరి మధుశాల!

दर्दर घूम रहा था जव मैं
चिल्लार्ताहाला! हाला!
मुझे न मिलता था मदिरालय,
मुझे न मिलता था प्याला;
मिलन हुआ, पर नहीं मिलर्नसुख
लिखा हुआ था किस्मत में,
मैं अव जमकर वैठ गया हूँ,
घूम रही है मधुशाला। ।118। ।

मैं मदिरालय के अन्दर हूँ,
मेरे हाथों में प्याला,
प्याले में मदिरालय विंवित
करनेवाली है हाला;
इस उधेड़वुन में ही मेरा
सारा जीवन वीत गया
मैं मधुशाला के अन्दर या
मेरे अन्दर मधुशाला। ।119। ।

किसे नहीं पीने से नाता,
किसे नहीं भाता प्याला;
इस जगती के मदिरालय में
तरहतरह की है हाला,
अपनीअपनी इच्छा के
अनुसार सभी पी मदमाते;
एक सभी का मादक साकी,
एक सभी की मधुशाला। ।120। ।

118

ప్రతి వాకిట తిరుగుతూ అరుస్తున్నాను
మధువు, మధువని ఈ వేళ,
నాకు దొరకలేదు మదిరాలయం,
దొరకలేదు పానపాత్ర ఎందుకలా?
దొరికింది, కాని, దొరకలేదు సుఖం
రాసి ఉన్నదేమో నా అదృష్టం అలా!
నేనిక్కడ గడ్డకట్టినట్లు కూర్చున్నాను
అలా తిరుగుతూ ఉంది మధుశాల!

119

నేనున్నాను మదిరాలయంలోపల
పానపాత్ర ఉన్నది నా హస్తాల,
పానపాత్రలో మదిరాలయం
ప్రతిబింబిస్తున్నది మధువులో ఇలా,
ఇటువంటి ఊహాపోహలతోనే
జీవితమంతా గడచిపోయింది వృధాగా;
నేనున్నాను మధుశాల లోపల
నాలోపల నిలిచి ఉన్నది మధుశాల!

120

తాగడం వలన బంధుత్వం రాదు
పానపాత్ర అమ్ములపొది కాదిల,
ఈ జగతి అనే మదిరాలయంలో
దొరికే రకరకాల మధువులా,
ఎవరి ఇష్టాల ననుసరించి వారు
తాగుతారు, ప్రతి ఒక్కరూ మత్తెక్కేలా;
ప్రతి ఒక్కరికీ మత్తెక్కిస్తుంది 'సాకీ'
ప్రతి ఒక్కరిదీ ఈ మధుశాల!

यह हाला, कर शांत सके जो
मेरे अन्तर की ज्वाला,
जिसमें मैं विंवितप्रतिविंवित
प्रतिपल, यह मेरा प्याला,
मधुशाला वह नहीं, जहाँ पर
मदिरा वेची जाती है,
भेंट जहाँ मस्ती की मिलती
मेरी तो वह मधुशाला। ।121। ।

मतवालापन हाला से ले
मैंने तज दी है हाला,
पागलपन लेकर प्याले से
मैंने त्याग दिया प्याला,
साकी से मिल, साकी में मिल
अपनापन मैं भूल गया,
मिल मधुशाला की मधुता में
भूल गया मैं मधुशाला। ।122। ।

मदिरालय के द्वार ठोंकता
किस्मत का छूँछा प्याला,
गहरी, ठंडी साँसें भर्रभर
कहता था हर मतवाला,
कितनी थोड़ीसी यौवन की
हाला, हा, मैं पी पाया!
वंद हो गई कितनी जल्दी
मेरी जीवर्नमधुशाला। ।123। ।

121

ఈ మధువు, శాంతపరుస్తుంది
నాలోని అంతర్జ్వాల,
దీనిలో బింబ ప్రతిబింబాలు
ప్రతిఫలించేను పానపాత్రలో ఇలా,
మధుశాల అదికాదు ఎక్కడ
మధువు విక్రయిస్తున్నారో అది;
మిత్రులతో ఎక్కడ ఆనందం వెల్లివిరుస్తుందో
అక్కడే, అదే, నాకు మధుశాల!

122

మత్తెక్కిన వాడా మధువు తీసుకో
నేను త్యజించాను మధువీవేళ,
పిచ్చివాడా పానపాత్ర తీసుకో
నేను త్యాగం చేసాను పానపాత్రనిలా,
సాకీని కలువు, సాకీని కలువు
నన్ను నేను మరచిపోయాను,
మధుశాల మధురిమలో కలిసి
మరచిపోయాను నేను మధుశాల!

123

మదిరాలయ ద్వారపు తలుపు తట్టిన
అదృష్టపు ఖాళీపాత్రలా,
కఠిన, శీతల శ్వాసలు నింపినింపి
పలికే ప్రతి మధుపాయిలా,
ఉన్న కాస్త యవ్వన మధువును
ఎందరు నాలా తాగేసారిల?
ఎంత త్వరగా ఆగిపోయింది
నా జీవన మధుశాల!

कहाँ गया, वह स्वर्गिक साकी,
कहाँ गई सुरभित हाला,
कहाँ गया स्वप्निल मदिरालय,
कहाँ गया स्वर्णिम प्याला!
पीनेवालों ने मदिरा का,
मूल्य, हाय, तव पहचाना!
फूट चुका जव मधु का प्याला,
टूट चुकी जव मधुशाला।।**124**।।

अपने युग में सवको अनुपम
ज्ञात हुई अपनी हाला,
अपने युग में सवको अद्भुत
ज्ञात हुआ अपना प्याला,
फिर भी वृद्धों से जव पूछा
एक यही उत्तर पाया
अव न रहे वे पीनेवाले,
अव न रही वह मधुशाला।।**125**।।

'मय' को करके शुद्ध दिया
अव नाम गया उसको, 'हाला'
'मीना' को 'मधुपात्र' दिया
'सागर' को नाम दिया 'प्याला',
क्यों न मौलवी चौंकें, विचकें
तिलकत्रिपुंडी पंडित जी
'मर्यमहफिल' अव अपना ली है
मैंने करके 'मधुशाला'।।**126**।।

124

ఎక్కడకు వెళ్లింది స్వర్గీయ సాకీ
ఎక్కడకు పోయింది సురభిత మధువు ఇలా!
ఎక్కడకు వెళ్లింది స్వప్నాల మదిరాలయం,
ఎక్కడకు పోయాయి స్వర్ణపాత్రల మాల!
మదిర తాగే మధుపాయీలూ,
అయ్యో, మూల్యమెంతో కనుగొన్నారా!
మధుపాత్ర ఎప్పుడైతే చిట్లిపోయిందో
ముక్కలైంది అప్పుడే మధుశాల!

125

ఎవరి యుగంలో వాళ్లకు అనుపమ
జ్ఞాతమై లభించే మధువులా,
ఎవరి యుగంలో వాళ్లకు అద్భుత
జ్ఞాతమై లభించే మధుపాత్రలా,
అయినా, కాస్త బుద్ధితో అడిగినప్పుడు
ఈ జవాబు దొరికింది నాకు,
అసలు తాగేవాళ్లూ లేరు
తాగడానికీ లేదు మధుశాల!

126

పానీయాన్ని శుద్ధి చేసి ఇచ్చాను,
నేడది ప్రవహిస్తున్నది మధువులా;
చేపకు మధుపాత్రనిచ్చాను
మధుపాత్ర నేడది సాగరంలా;
మౌల్వీ అదిరిపడలేదు, తిలక
త్రిపుండిత పండితుడూ విచారించలేదు,
మాయా మహఫిల్ వాళ్లు తీసుకున్నారు
నాకు ఇచ్చినారు మధుశాల!

कितने मर्म जता जाती है
बार्रबार आकर हाला,
कितने भेद बता जाता है,
बार्रबार आकर प्याला,
कितने अर्थों को संकेतों
से बतला जाता साकी,
फिर भी पीनेवालों को है
एक पहेली मधुशाला।।127।।

जितनी दिल की गहराई हो
उतना गहरा है प्याला;
जितनी मन की मादकता हो
उतनी मादक है हाला;
जितनी उर की भावुकता हो
उतना सुन्दर साकी है,
जितना ही जो रसिक, उसे है
उतनी रसमय मधुशाला।।128।।

जिन अधरों को छुए,
बना दे मस्त उन्हें मेरी हाला;
जिस कर को छू दे, कर दे
विक्षिप्त उसे मेरा प्याला;
आँख चार हों जिसकी मेरे
साकी से दीवाना हो;
पागल बनकर नाचे वह
जो आए मेरी मधुशाला।।129।।

127

ఎన్ని రహస్యాలు కలిసిపోతాయో
మరల మరల వస్తున్నది మధువిలా!
ఎన్ని భేదాలు చెప్పదలుచుకున్నదో
మరల మరల వస్తున్న మధుపాత్రలా,
ఎన్ని అర్థాలున్న సంకేతాలతో
చెప్పదలుచుకున్నదో సాకీ బాల!
అయినా తాగేవాడికి ఉన్నది
ఒకే ఒక సమస్య, మధుశాల!

128

మనసును ఎంత కష్టపెడ్తుందో
అంత కఠినమైన పానపాత్రలా;
మనసుకు ఎంత మత్తెక్కిస్తుందో
అంత మత్తైన మధువులా;
హృదయంలో ఎంత భావుకత ఉందో
అంత అందమైన 'సాకీ'లా,
మధుపాయిఎంత రసికుడైతే
అంత రసమయమీ మధుశాల!

129

ఏ అధరాలను స్పృశించానో, వాటిలోనే
ఉన్న ప్రశస్తమైన మధువులా,
దేనిలో మధువును తాకి, విక్షిప్తం
చేసానో ఆ చక్కని పానపాత్రలా,
నాలుగు కళ్లుండును గాక, ఎవరైతే
నా 'సాకీ' వలన పిచ్చివాడైనాడిల;
ఉన్మత్తుడై అతడు నాట్యం చేయగా
అక్కడకు వస్తుంది నా మధుశాల!

हर जिह्वा पर देखी जाएगी
मेरी मादक हाला;
हर कर में देखा जाएगा
मेरे साकी का प्याला;
हर घर में चर्चा अब होगी
मेरे मधुविक्रेता की;
हर आंगन में गमक उठेगी
मेरी सुरभित मधुशाला।।130।।

मेरी हाला में सबने
पाई अपनीअपनी हाला,
मेरे प्याले में सबने
पाया अपनाअपना प्याला,
मेरे साकी में सबने
अपना प्यारा साकी देखा;
जिसकी जैसी रूचि थी उसने
वैसी देखी मधुशाला।।131।।

यह मदिरालय के आँसू हैं,
नहींनहीं मादक हाला;
यह मदिरालय की आँखें हैं,
नहींनहीं मधु का प्याला;
किसी समय की सुखदस्मृति है
साकी बनकर नाच रही;
नहींनहीं कवि का हृदयांगण,
यह विरहाकुल मधुशाला।।132।।

130

ప్రతి నాలుకపై కనబడ్తుంది
మత్తెక్కించే మధుజ్వాల,
ప్రతి చేతిలోనూ కనబడ్తుంది
నా 'సాకీ' ఇచ్చిన పాన పాత్ర ఈవేళ,
ప్రతి ఇంటిలోనూ చర్చింపబడ్తుంది
నా మధువిక్రేత కథాలీల!
ప్రతి ముంగిటిలో పరిమళాలు
వెదజల్లును నా సురభిళ మధుశాల!

131

నా మధువులో ప్రతి ఒక్కరూ
పొందిన తమతమ మధువులా,
నా మధుపాత్రలో ప్రతి ఒక్కరూ
పొందిన తమతమ మధుపాత్రలలా,
నా సాకీబాలలో ప్రతి ఒక్కరూ
దర్శించిన తమతమ సాకీ బాలల్లా,
ఎవరికి ఎటువంటి రుచి ఇష్టమైతే
అలా అనిపిస్తుందీ మధుశాల!

132

ఇవి మదిరాలయపు కన్నీళ్లు,
కాదు కాదు మత్తెక్కించే మధుజ్వాల;
ఇవి మదిరాలయపు నేత్రాలు,
కాదు కాదు, ఇది మధుపాత్ర మాల;
ఏ సమయంలో, సుఖదస్మృతి ఉన్నదో
అప్పుడది 'సాకీ'గా చేస్తుంది నృత్యహేల
కాదు కాదిది హృదయపు లోగిలి,
ఇది విరహాకులమైన మధుశాల!

कुचल हसरतें कितनी अपनी,
हाय, बना पाया हाला,
कितने अरमानों को करके
खाक बना पाया प्याला!
पी पीनेवाले चल देंगे,
हाय, न कोई जानेगा,
कितने मन के महल ढहे, तब
खड़ी हुई यह मधुशाला।।**133**।।

विश्व, तुम्हारे विषमय जीवन
में ला पाएगी हाला
यदि थोड़ीसी भी यह मेरी
मदमाती साकीवाला,
शून्य तुम्हारी घड़ियाँ कुछ भी
यदि यह गुंजित कर पाई,
जन्म सफल समझेगी अपना
जग में मेरी मधुशाला।।**134**।।

बर्डेबड़े नाजों से मैंने
पाली है साकीवाला
कलित कल्पना का ही इसने
सदा उठाया है प्याला,
मार्नदुलारों से ही रखना
इस मेरी सुकुमारी को;
विश्व, तुम्हारे हाथों में अब
सौंप रहा हूँ मधुशाला।।**135**।।

133

ఎన్ని కోరికలను దంచిదంచి, అయ్యో,
తయారు చేసిన మధువులా!
ఎన్ని అవమానాలను భరించి, భరించి
బూడిద మారింది పానపాత్రలా,
తాగి, మధుపాయి వెళ్లిపోతాడు,
అయ్యో, ఎవరూ తెలుసుకోరిది;
ఎవరి మనసు మహల్‌లా ఉంటుందో
అక్కడ నిలిచి ఉంటుంది మధుశాల!

134

విశ్వమా, నీ విషమయ జీవనంలోకి
తీసుకుని వచ్చిన మధువులా!
అయినచో, కొద్దిగా కూడా ఇక్కడ
లేదే మత్తెక్కించే నా సాకీబాల!
నీ ఘడియలు ఎన్నైనా శూన్యమే
అవి ఇక్కడ మనోహరంగా ధ్వనించినా,
జన్మ సఫలమైనదని అనుకో
నీ జగతిలో ఉన్నది మధుశాల!

135

తీర్చిదిద్దాను నేను సాకీ బాలను
గొప్పగొప్ప లావణ్యాల;
చక్కని కల్పనగా ఆమె ఎల్లప్పుడూ
లేవనెత్తిన మధుపాత్రలా;
మనసైన మురిపాలతో ఆశీర్వదించండి
నా యీ సుకుమారినిలా,
విశ్వమా, నీ చేతుల్లో ఇపుడు
పెడుతున్నాను ఈ మధుశాల!


Satya Sufi..

Satya Sufi..

మధుశాల పరిశిష్టములు

అనుబంధము

- బచ్చన్

1

స్వయంగా నేను తాగను, కాని
ఇతరులకు తాగిస్తా మధువు నిలా,
స్వయంగా నేను తాకను, కాని
ఇతరులకు ఇస్తాను పానపాత్రనిలా;
అనేకుల నుంచి ఉపదేశాలు, మంచి
భావాలు నేర్చుకున్నానిక్కడ;
స్వయంగా నేను వెళ్లను, ఇతరులు
వెళ్లేట్లు చేస్తాను మధుశాల!

2

నేను కాయస్థ కులోద్భవుడిని, నన్ను
నా పూర్వీకులు పోతపోసారిలా;
నా శరీరపు లోహంలో ఉన్నది
పచహత్తర ప్రతిశత మధువులా;
తరతరాలుగా వస్తున్న అధికారమున్నది
మదిరాలయపు ముంగిలిపై;
నా తాతలు తండ్రుల హస్తాల
అమ్మబడింది మధుశాల!

3

చాలామంది శిరస్సులలో నాలుగు రోజులుండి
దిగిపోతుంది మధువలా,
చాలామంది చేతుల్లో రెండు రోజులుండి
చిట్లిపోతాయి మధుపాత్రలిలా;
మంచి మధువు మూల్యం పెరుగుతుంది
సమయంతో పాటుగా,
దానికన్నా పాతదైనా విలువ పెరిగేను
మత్తెక్కించే ఈ మధుశాల!

4

తండ్రి తన చేతుల్తో పుత్రుడిని లేవనెత్తి
అధ్యయనం చేయిస్తాడు పానపాత్రలా;
ఎక్కడికి వెళ్లి కూర్చున్నా,
గంగా సాగరంలో ముంచి ఇచ్చిన విధంలా;
ఎక్కడి మట్టి నుంచి పుట్టానో అక్కడ
ఆ తృప్తి నాకు మిగుల్తుందిలా;
అర్పణ తర్పణాలు చేయండి నాకు
చదివి, చదివి ఈ మధుశాల!

శ్రద్ధాంజలి, బచ్చన్‌కి

అర్పణ తర్పణ అంతిమ మధుశాలా మౌన మధుశాల

1

కవితల విస్తృతాకాశంలో అతడు
ప్రకాశించినాడు సూర్యుడిలా,
చిరనిద్రలోకి వెళ్లిపోయెను కవి
లిఖించిన వాడీ మధుశాల,
మందిరం, మసీదులను ఏకం చేసి
తొలగించెను జాతి మతాల భేదాన్నిలా,
సత్యపథమును చూపిస్తూన్నది
ప్రపంచానికీ మధుశాల!

2

చక్కగా తాగించావు ప్రపంచానికి
పానపాత్రల నింపి నింపి మధుజ్వాల,
చక్కగా బంధించిన ద్రాక్షలతలతో
నాట్యం చేయలేచినారు మధుపాయీలిలా,
క్షణాలు నిండగా, రంగురంగుల స్వరాలు
స్వప్నాలు వీస్తున్నాయి అందంగా ఇల;
సజల నయనాలతో నేడు వీడ్కోలు
ఇస్తున్నది నీ మధుశాల!

(అభినవ్ శుక్లా)

3

నేడు ఘటాలున్నాయి చిందరవందరగా
ఉన్నది యముడి నల్లటి మధువిలా,
నేడు కూజాలు విరగగొట్టింది
మృగనయని సాకీబాల,
ఒక ప్రపంచం నుంచి లేచినారు
ఇంకొకరి గురించి తెలుసుకోడానికీవేళ!
నేడు అలంకరించబడినది ఆఖరి డోలీ
నేడే ఈ అంతిమ మధుశాల!

(అభినవ్ శుక్లా)

4

మలిగిన దీపమీనాడు మధుశాల,
కవి వెలిగించిన దీపంలా!
ఎవరు చెబుతారు మనకిపుడు దారి
మదిరాలయానికి వెళ్లేదెలా?
తాగినాక అందరూ ఒకటేనని
మనకు మధువు తాగించేదెవరు?
ఇప్పుడు హరివంశుడు వెళ్లినాడు హరిపురము
అన్నిటినీ వదిలి, సాకీబాలా!

5

కరకంపనాల సజల నయనాల
వ్యధితులై ఉన్నారు మధుపాయీలీవేళ,
కవితల సువాసన సుగంధాలతో
తత్తరపడుతున్నది మధుశాల,
మధుశాలకు వెళ్లేవారు ఎల్లప్పుడూ
చేస్తారు నీ నామస్మరణ;
కొన్ని శబ్దాలను మంచి మనసుతో
మత్తెక్కగా అర్పణ చేస్తారిలా!

6

వార్తవిని స్వర్గం అల్లకల్లోలమైంది
కవిత్వమధువుతో కవి వస్తున్నాడిలా,
మదిరాలయపు గానాన్ని వినిపిస్తూ,
తనకు తోడుగా సాకీబాల;
ప్రతి ఒక్కరికీ ఇప్పుడు భవిష్యత్ చింత
ఎటువంటి రోజులు రానున్నాయో అని;
'ఇక్కడే ఉంచేస్తే పోలా' అనుకోగా
సందు, సందులో తెరిచారు మధుశాల!

7

లక్షలు, రెండు లక్షల మంది త్రాగినారు
ఎక్కడా లేరు ఇటువంటివారీ ఇల,
జీవన రసాన్ని సతత ధారలలో
అక్షయ మధువుగా నింపినారు పాత్రల
నాకూ, మనకూ అర్పణ తర్పణాలు చేస్తూ
ఇచ్చినారు మధుశాలలోని మధువునిలా,
నీవు లేకున్నా, నిన్ను ఎల్లప్పుడూ
గుర్తుంచుకుంటుంది మధుశాల!

8

ఆదికాలం నుంచీ తొణికిసలాడింది
స్వర్గలోకంలో అమృతం మధువులా,
సుర, కిన్నెర, గంధర్వ, అప్సరసలు
తనివితీరా ఎందుకు పోసినారిలా?
బచ్చన్ రావడానికి ముందు
కేవలం మత్తు మాత్రమే ఉండేది;
ఎటువంటి వాతావరణమూ లేకుండినది.
అప్పుడు తెరవబడింది మధుశాల!

(అరుణ్ బేఖబర్)

9

అమరుడైనాడు మధుపాయీ
అమరమైనది మధుశాల
అమరత్వాన్ని పొందినది ద్రాక్ష
అమర మధుర మధువునిచ్చిన వేళ.
అమరులైనాయి మధువు, మధుపాత్ర
వాటి అదృష్టమున్నది అలా!
అమరురాలైనది మత్తెక్కించే 'సాకీ',
అమరమైనది మధుశాల!

10

స్వర్గాలయంలో గొడవ ఎక్కువైనది
నాట్యం చేస్తున్నది సురబాల,
చూడు, సుందరగీతం వినిపించడానికై
విచ్చేసినాడు, కవి, మధుచరణాల,
ఇప్పుడు, పైన, మొదలైంది ఉత్సవం
మధుర ముఖారిత శబ్ద విన్యాసాల;
బచ్చన్, ఎందుకు వెళ్లావు ఈ భూమిపై నుంచి,
మౌనంగా ఉన్నది మన మధుశాల!

11

అమరమైనది, విలాసాన్ని చూపిస్తూ
ఆ చిన్ని మధుపాత్ర ఈ వేళ,
అమరమైనది, బాకీ లేకుండా చూపిస్తూ
అధరాలపైనున్న జీవన మధువిలా,
సత్య ప్రేమ యొక్క కొలతలు కూడా
అమరమై నేడు మెరుస్తున్నవిలా;
అమర కవికి ప్రపంచం వందనం చేస్తున్నది
అమరమైనది తమ మధుశాల!

(సత్యనారాయణ సింహ్)

12

వాడిపోయినవి ద్రాక్షలతలు
ఇంకెక్కడున్నది మధువీవేళ?
ఊగే సమయానికే కాస్త కదిపి చూడు
ముక్కలై పోయింది మధుపాత్ర యిలా!
తలుపులు, కిటికీలు మూసి
దర్వాజాలకు తాళం వేయి;
గానం చేసేవాళ్లు వెళ్లిపోయారు
మూసివేయబడింది మధుశాల!

(చంద్రశేఖర్ త్రివేది)

మధుబాల

1

నేను మధుబాలను మధుశాలలో,
నేనే మధుశాలలోని మధుబాల!
నేను మధువిక్రేతకు ఇష్టమైన దానిని
మధుపాత్రలన్నీ నాతో చేస్తాయి సరాగాన్ని
మధుపాత్రల శోభ అంతా నాది
నా ఇంగితము తెలుసు వాటికి
మధు దాహార్తుల కనులమాలను
నేను, మధుశాలలోని మధుబాల!

2

ఈ నీలి అంచుల నీడలో
జగత్‌జ్వాలలు మాడుస్తాయి నిన్ను,
వచ్చి దేహాన్ని చల్లబరుస్తాను నేను
మధువనే లేపనాన్ని రాసి,
రొమ్ముపైని బొబ్బల్ని మాన్చుతాను
నేను, మధుశాలలోని మధుబాల!

3

మధుపాత్రను కేలనిడి చేస్తాను నృత్యం
నా గజ్జెలు ఘల్లు, ఘల్లు మంటుండగా
ప్రపంచపు ఆక్రందనలకు లయనౌతాను
మానవ జీవనాన్ని ముందుకు వెనక్కూ ఊపుతాను
క్షణక్షణం మత్తెక్కిన దానిలా మారుతాను,
నేను, మధుశాలలోని మధుబాల!

4

నేను ఈ లోగిలి ఆకర్షణను
మధువుతో తడిసిన చూపుగల దానను
నా వాణిలో ఉన్నది మధువుల బాణి
మనుషులను మదమత్తులుగా చేస్తుందది
యశస్సును దోచుతుంది మధుశాల
నేను, మధుశాలలోని మధుబాల!

5

ఇక్కడ ఒకప్పుడుండేది మధుశాల
మృణ్మయపాత్ర, మధుపాత్ర
అయినా, అప్పుడు లేదు సాకీబాల
తలుపులకు తాళం వేసుకుని,
ఖాళీగా కూర్చుని ఉండేవాడు మధువిక్రేత
నేను, మధుశాలలోని మధుబాల!

6

అప్పుడు ఈ ఇంట్లో చీకటి ఛాయలు
భయపు నీడలు, భ్రమల నీడలు
శోకపు ఛాయలు, బాధల నీడలు
ఉషాదీపాన్ని తలపై నిడుకుని
నేను వచ్చాను, వెలుగు నిచ్చాను.
నేను, మధుశాలలోని మధుబాల!

7

స్వర్ణంలా మెరుస్తున్నది మధుశాల
మాణిక్యంలా వెలుగుతున్నది మధువీవేళ
మధువు పరిమళాలు వెదజల్లుతున్నవి నలుదిశల
చేతుల్లో పానపాత్రలు పిలుస్తున్నవి
ప్రత్యేకమైన సురను సేవించేవాడా!
నేను మధుశాలలోని మధుబాల!

8

ఇవి మదిరతో మృతి చెందిన కుండలు
ఇవి మృతి ఖరారైన మధుపాత్రలు
ఈ పనికిరాని పాత్రలు భూమిపై పడినాయి
మంత్రసిక్త హస్తాలతో మంత్రించి
వీటిలో నేను పోసాను జీవనం.
నేను, మధుశాలలోని మధుబాల!

9

నన్ను కాదని మధుపాత్రలు తొణికాయి
పాత్రలోని మధువు తాగాలనే కోరికతో,
యజమాని నిద్రలేచి కళ్లు తెరిచి చూసాడు
చొక్కా తొడుక్కుని లేచి కూర్చున్నాడు,
చిరకాలపు నిద్ర నుంచి విముక్తి పొందింది మధుశాల
నేను, మధుశాలలోని మధుబాల!

10

దాహంతో వచ్చావు, నేను గుర్తించాను
చిన్న కిటికీలోంచి తొంగి చూసాను
తాగుబోతుల గుంపు బాకాలూదారు
ఉత్కంఠిత స్వరంతో ఉరుములా అన్నాను
'పిచ్చివాళ్లవుతారు, నింపండి మధుపాత్రను'–
నేను, మధుశాలలోని మధుబాల!

11

మదిరాలయపు ద్వారం తెరవబడింది
నా జయాన్ని కోరుతూ కేకలు మోగాయి
చింత, భయాల చిహ్నాలు మాసిపోయాయి
అన్ని దిక్కులా ఇదే గొడవ, ఇదే కేక
తీసుకురా, రా, తీసుకురా, మదిర!
నేను, మధుశాలలోని మధుబాల!

12

ఇక్కడ ప్రతి ఒక్కరూ సంతృప్తికి దాసులు
ఇక్కడ ప్రతి మాటా ప్రశస్తమైన మాట
తాగితే పెరుగుతుందిక్కడ దప్పిక
నా సౌభాగ్యం సంగతి చూడు,
ఇస్తున్న కొద్దీ పెరుగుతుంది మధువు
నేను, మధుశాలలోని మధుబాల

13

కోరుకో ఎంత మధువైనా ఇస్తాను
కోరుకో ఎన్ని పాత్రలైనా నింపుతాను
కోరుకో ఎంతైనా మత్తెక్కిస్తాను
వినుు, అంతిమంగా, తేడా చెబ్తాను
ఇక్కడ శాంతపడదు జ్వాల!
నేను, మధుశాలలోని మధుబాల!

14

మధువు సేవించడానికెవరొస్తారిక్కడకు?
ఎవరికి మధుపాత్రలతో సంబంధం?
నన్ను మధుమాతగా చూస్తుందీ ప్రపంచం.
వాళ్ల చిరారోగ్యపు నేత్రాలపై
పరుస్తాను నేను స్వప్నాల వల
నేను, మధుశాలలోని మధుబాల!

15

ఇది స్వప్న వినిమిత మధుశాల
ఇది స్వప్న రచిత మధుపాత్ర
స్వప్న తృష్ణ, స్వప్న మధువు
స్వప్నలోకంలో మరచి
తిరుగుతుంటాడు అమాయక మానవుడిల!
నేను, మధుశాలలోని మధుబాల!

Dr. LANKA SIVA RAMA PRASAD

M.B.B.S; M.S (General Surgery);
M.Ch (Cardio Thoracic & Vascular Surgery)
FIVS (Fellow in Vascular Surgery)
Post Graduate Diplomate in Human Rights
Post Graduate Diplomate in Television Production
Web Engineer- Web Designer
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Cell Animation Artist (Heart Animation Acadamy - Hyderabad)
Computer Animation Specialist (Pentafour- Chennai)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

డాక్టర్ లంకా శివరామప్రసాద్ రచనలు

కవిత్వం (తెలుగు) (Poetry) :

1. **ఆల్కెమీ**
2. **వానమబ్బుల కాంతిఖడ్గం**
3. **టీకప్పులో తుఫాను**
4. **తంగేటి జున్ను**
5. **కర్కాటకం** (క్యాన్సరు) (First Poetry Book about Cancer in Telugu)
6. **ఒక సరస్సు-అనేక హంసలు** (First Poetry Book about Psychiatrics in Telugu)
7. **మరణ శాసనం** – దీర్ఘ కావ్యం.

కవిత్వం (ఇంగ్లీషు) (Poetry) :

1. **Shades**
2. **The Twilight Zone**
3. **My Poem is My Birth Certificate**

నవలలు (Novels) :

1. **In Search of Truth (English)**
2. **సత్యాన్వేషణలో (తెలుగు)**
3. **జీనోమ్ (తెలుగు)** (First Biotechnology Novel in Telugu)

కథలు, వ్యాసాలు (Stories, Essays) :

1. **కత్తి అంచుపై...** (First Noir Stories in Telugu)
2. **ఛుప్ కె ఛుప్ కె (రహస్యభాష)** (స్త్రీల వ్యాధులు)
3. **అక్షరార్చన** (వ్యాసాలు)

ఇతరాలు (Others) :

1. దీప నిర్వాణగంధం (About Death)
2. స్వప్నశాస్త్రం (Dreams-1)
3. కలలు-పీడకలలు (Dreams-2)
4. సంఖ్యాశాస్త్రం (Numerology)
5. **How to be Happy**
6. డా. జయదేవ్ కార్టూన్లు
7. **Bouquet of Telugu Songs and Poems**
8. శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం

అనువాదాలు (English to Telugu) Translations :

1. ఇలియాడ్ (Homer) - **Iliad**
2. ఒడెస్సీ (Homer) - **Odyssey**
3. ఎపిక్ సైకిల్ (Homer) - **Epic Cycle**
4. మూడు గ్రీకు ట్రాజెడీలు - **Three Greek Tragedies**
5. ఈనీడ్ (Virgil) - **Aenied**
6. తీర్థయాత్రికుని ప్రగతి (John Bunyan) - **Pilgrims Progress**
7. పారడైజ్ లాస్ట్ & రిగైన్డ్ (John Milton) - **Paradise Lost & Paradise Regained**
8. డివైన్ కామెడీ (Dante) - **Devine Comedy**
9. ఫాస్ట్ (Goethe) - **Faust**
10. నామదేవొ ధసాల్ కవిత్వం (Nam Deo Dhasal) Poetry
11. ప్రపంచ ప్రసిద్ధ కథలు (Worlds Famous Stories)
12. విలియం బ్లేక్ కవిత్వం (William Blake Poetry)
13. రసధుని (Russian Poetry)
14. జలపాతం (అష్టాదశ ఆంగ్ల కవుల కవిత్వం) (18 English Poets)
15. క్రీస్తు అద్భుతగీతాలు (The Wonderful Poems on Christ)
16. క్రీస్తు నడచిన దారి (The Path of Christ)
17. మస్నవి-1 (మౌలానా జలాలుద్దీన్ రూమి) - **Masnavi**
18. పక్షుల సభ (ఫరీదుద్దీన్ అత్తర్) - **Conference of Birds**
19. శిలప్పదికారం (తమిళ సాహిత్యం) - **Silappadikaram**
20. మణిమేఖల (తమిళ సాహిత్యం) - **Manimekhala**
21. తమిళ సరస్వతి అందెల రవళి (తమిళ సాహిత్యం) - **Sangam Poetry**
22. డబ్బు-మని-షి - **Money Poetry**
23. శాంతి యుద్ధం - **War-Peake Poetry**
24. మస్నవి 2-6 (మౌలానా జలాలుద్దీన్ రూమి) - **Masnavi**

అనువాదాలు (తెలుగు మరియు ఇతర భాషల్నుంచి ఇంగ్లీషులోకి) **Translations :**

1. **Modern Bhagavad Geeta** (Poetry) (Vyasa)
2. **Soundarya Lahari** (Poetry) (Sankaracharya)
3. **Bhagavatam** (Poetry) (Potana)
4. **Samparayam** (Poetry) (Suprasanna)
5. **The Tree of Fire** (Poetry) (Anumandla Bhoomaiah)
6. **The Pool of Blood** (Novel) (Ampasayya Naveen)
7. **The Poems of Kuppam** (Poetry) (Seeta Ram)
8. **The Broken Grammar** (Poetry) (T.W. Sudhakar)
9. **We need a language** (Poetry) (T.W. Sudhakar)
10. **This is No Streaking** (Stories) (K.K. Menon)
11. **The Voice of Telangana** (Poetry) (Madiraju Ranga Rao)
12. **Satarupa** (Poetry) (A.K. Khanna)
13. **Fire & Ice** (Poetry) (Rama Chandramouli)
14. **హిందీ నుంచి తెలుగులోకి – మధుశాల (హరివంశరాయ్ బచ్చన్)**

శతకాలు (Poetry) :

1. **కుయ్యోమొర్రో శతకం**
2. **భైరవ శతకం**

త్వరలో (Poetry) :

1. **దైవమార్గం (మహమ్మదీయ మతం)** (Poetry)
2. **సెలయేరు** (Master Poems - English to Telugu)
3. **ఎమిలి డికెన్‌సన్ కవిత్వం** (తెలుగులో)
4. **సౌగంధిక** (కవిత్వం)
5. **ఎండా–వానా** (కవిత్వం)
6. **ప్రేమ కురిసిన వేళలో...** (కవిత్వం)
7. **పిల్లనగ్రోవి పిలుపు** (కవిత్వం)

Satya Sufi.

మధుశాల

ఉమర్ ఖయ్యాం (1048-1131)

దాదాపు వెయ్యికి పైగా రుబాయిలు పర్షియన్ భాషలో రచించినాడు.

'రుబాయి' అంటే నాలుగోవంతు.

నాలుగు పంక్తులు (Four Lines - Quatrains).

ఎడ్వర్డ్ ఫ్రిట్జ్‌గెరాల్డ్ (1802-1883)

Rubaiyat of Omar Khayyam of Naishapur పేరిట

101 పద్యాలతో తన ఇంగ్లీషు అనువాదాన్ని వెలువరించి మరచిపోయిన

ఉమర్ ఖయ్యాం రుబాయిలను వెలుగులోకి తెచ్చినాడు.

కవికోకిల దువ్వూరి రామిరెడ్డి (1895-1947)

'పానశాల' పేరిట 125 పద్యాలను తెలుగులోకి అనువదించినాడు.

పద్మభూషణ్ హరివంశరాయ్ బచ్చన్ (1907-2003)

తనదైన శైలిలో హిందీలోకి 135 పద్యాలను 'మధుశాల'గా

అనువదించి ప్రచురించినాడు.

ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధి పొందిన ఈ రుబాయిలను

వాటి అనువాదాలతో సహా తెలుగు సాహిత్యలోకానికి

'సృజనలోకం' సవినయంగా సమర్పిస్తున్నది.



డాక్టర్ లంకా శివరామప్రసాద్